సాహిత్య (శీర్షిక)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
15-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 285, పేజీలు : 12 వెల : 6.50

బాలిలో బైడెన్, జిన్‌పింగ్‌ల భేటీ 2లో
గుజరాత్ ప్రచారంలో ఒవైసీకి నిరసన సెగ 9లో



'నటశేఖర' కృష్ణకు

## తీవ్ర అస్వస్థత

### ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

**గచ్చిబౌలి, నవంబరు 14 ప్రభాతవార్త:** తెలుగు చిత్రపరిశ్రమ సీనియర్ నటుడు, సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు సూపర్‌స్టార్ కృష్ణను చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసియులో వెంటిలేటర్‌మీదఉంచి చికిత్స అందిస్తున్నారు.
కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కృష్ణ(80) గచ్చిబౌలి ఐటికారిడార్ పరిధిలోని నానక్‌రాంగడలో నివాసం ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత దాదాపు 1 గంట ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ≫2



నేటి నుంచి జి20

## బాలి సదస్సుకు ప్రధాని

### రెండు రోజులపాటు 20 కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, నవంబరు 14:** జి20 దేశాల సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధానిమోడీ ఇండోనేసియా పర్యటనకు బయలుదేరివెళ్లారు. 15,16 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే 17వ జి20 దేశాల సదస్సుకు ఆతిథ్యదేశం ఇండోనేసియా ఆహ్వానం మేరకు మోడీ బాలి సదస్సులో పాల్గొంటున్నారు. ఇదే సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్; యుకె ప్రధానమంత్రి రిషిసునక్‌లతో కూడా ఆయన ద్వైపాక్షిక చర్చలుజరుపుతారని విదేశాంగశాఖ ప్రకటించింది. అంతే కాకుండా ఈ రెండు రోజుల్లోను మొత్తం 20 కార్యక్రమాల్లో మోడీ పాల్గొంటున్నారు. ఇండోనేసియా ప్రస్తుతం అధ్యక్ష స్థానంలో జి20 దేశాల కూటమిసదస్సును నిర్వహిస్తోంది. ఇదేసదస్సులో జి20 అధ్యక్ష స్థానాన్ని భారత్‌కు అప్పగించే ముగింపు కార్యక్రమం కూడా ఉంటుంది. ప్రధానంగా ప్రధాని మూడు కీలక సమావేశాల్లో పాల్గొంటారు.
ఆహారం, ఇంధన భద్రత, ఆరోగ్యం, డిజిటల్‌పరివర్తనం అంశాలపైజరిగే సమావేశాల్లో మోడీ చర్చల్లో పాల్గొంటారు. సమిష్టిగా కొనసాగాలని, సమిష్టిగా శక్తివంతం కావాలన్న నినాదంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక ≫2

# బాలల శ్రేయస్సే లక్ష్యం

### మంచి విద్య, వైద్యం అందిస్తున్నాం
### గ్రామీణ గ్రంథాలయాల ఆధునీకరణ
### ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేట్ సౌకర్యాలు
### చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ, నవంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** బాలలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం, మంచి విద్య, వైద్యం, పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించడం కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు.గ్రామీణ స్థాయిలో గ్రంథాలయ వ్యవస్థలో అత్యంత ఆధునీకమార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.బాలల దినోత్సవం,57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సిఎం జగన్ ట్వీటరు వేదికగాను.సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లోను శుభాకాంక్షలు తెలిపారు.చదువు,విలువలు ఇవే పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి, సమాజ వికాసానికి వారే పట్టుకొమ్మలు, ప్రేమ, స్నేహం, సమభావంతో పిల్లలు ఎదగాలన్నారు.చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలని సీఎం జగన్ ట్విటరు వేదికగా తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.బాలల భవితవ్యం దృష్టిలో ఉంచుకుని అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు.బాలలల్లో ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు,వారిలో రక్తహీనత, ఇతర సమస్యల పరిష్కరించే దిశలో అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. బాలలలో కంటి సమస్యలను పరిష్కరించడానికి కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు. ఏ కార్పొరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్దతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు.దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఏప్రిల్ నాటికి అందించాలన్నారు.8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందిస్తామన్నారు.విద్యార్థులకు ట్యాబులను వెంటనే ప్రొక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు.
ఇవి సత్ఫలితాలు సాధించేదిశలో ఉపా ≫2



## పెన్ కాదు.. గన్ లాంటి రాకెట్

### 18న షార్ నుంచి ప్రయోగం

**శ్రీహరికోట (తడ), నవంబరు 14 ప్రభాతవార్త:** అచ్చం పెన్నులాగా కనిపిస్తున్న గన్ లాంటి రాకెట్ ఇది. భారత అంతరిక్ష పరిశోధనారంగ చరిత్రలో మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్ ఈ నెల 18న ఉదయం 11.30 గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నారు. వాస్తవానికి ఈ నెల 12న ఈ ప్రయోగం జరగాల్సి ఉంది. అనంతరం 15కు వాయిదా వేశారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా 18కి మళ్లీ వాయిదా పడింది. హైదరాబాద్‌లోని స్కై రూట్ ఏరోస్పేస్ సంస్థ ఈ రాకెట్‌ను రూపొందించింది. అంతరిక్షంలో ప్రయాణించేటప్పుడు ఈరాకెట్ పెన్నులాంటి ఆకృతితో దూసుకుపోనుంది. ఇప్పటికే రాకెట్‌కు సంబంధించిన ఊహాచిత్రాలు మాత్రం విడుదలయ్యాయి. ఆ సంస్థ నిర్వాహకులు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సమావేశమయ్యారు. తొలి ప్రైవేటు రాకెట్ ప్రారంభ్ చేపడుతున్న నిర్వాహకులను ఛైర్మన్ అభినందించారు. అంతరిక్ష పితామహుల్లో ఒకరైన విక్రమ్ సారాబాయ్ గౌరవార్థం ఈ రాకెట్‌ను విక్రమ్-ఎస్ అనే పేరు పెట్టారు. మూడు పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లనున్న సింగిల్ స్టేజ్ సబ్ ఆర్బిటల్ లాంచ్ వెహికల్ ఇది. ఈ తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం కోసం అంతరిక్ష శాస్త్రవేత్తలు, దేశ ప్రజలు సైతం ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

వాణిజ్యపన్నుల వసూళ్లపై

# అవగాహన పెంచాలి

**టాక్స్ ఏజెన్సీల అక్రమాలపై అప్రమత్తత అవసరం**

**చెల్లింపుదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అప్‌గ్రేడ్ చేయాలి: సిఎం జగన్**

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** వాణిజ్య పన్నుల వసూళ్ళపై ట్యాక్స్ చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.పన్నుల వసూళ్ళలో వాణిజ్య వర్గాల పట్ల ప్రభుత్వం వారి పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందనే విషయాన్ని వారికి వివరించాలన్నారు.పన్నుల చెల్లింపుదారుల చెల్లింపు ప్రక్రియను మరింత సౌలభ్యం చేయా లన్నారు. చెల్లింపుదారుల అభ్యంతరాలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడం వలన పన్నులపై ఆదాయం పెరుగుతుందన్నారు.కమర్షియల్ ట్యాక్స్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడుతున్నందున వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు..రాష్ట్రానికి ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన సీఎం జగన్ మాట్లాడుతూ శాశ్వత భూహక్కు, భూసర్వే కార్యక్రమం జరుగుతున్న గ్రామాల్లో,వార్డుల్లో సబ్‌రిజిస్ట్రార్ భవనం సేవలు వంటివాటిపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే రకాల డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేపుకోవచ్చునన్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అప్‌గ్రేడ్ చేయాలన్నారు.. గ్రామాల్లో అక్రమ మద్యం,నాటు సారా నియంత్రణపై మహిళా పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నారు.అక్రమ మద్యం తదితరంశాలపై వీరు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. నివేదికలను రూపొందించి అధికారులకు పంపించాలన్నారు.ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలన్నారు.స్థానికంగాను ఈ అంశాలపై వెంటనే ఎక్సైజ్.పోలీసు శాఖలకు సమాచారం అందించడం చేయాలన్నారు.
ముందుగా తమ పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. నాటుసారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. దీని కోసం కార్యచరణ చేపట్టాలన్నారు.రిజిస్ట్రేషన్ ఆదాయాలపై అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి సులభతర,పారదర్శక విధానాలు అందుబాటులో ఉండాలన్నారు. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలిగించాలన్నారు.ఇందులో ప్రొఫెషనల్ ఏజెన్సీల సహకారం తీసుకోవాలన్నారు.ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఏలా ఉన్నాయి?తదితరంశాలు హేతుబద్ధత ఉండేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, ≫2



అమరావతి కేసు

## 28కి వాయిదా

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని వ్యవహారంలో విచారణ ఉన్న కేసును ఈ నెల 28కి భారత అత్యున్నత న్యాయ స్థానం సోమవారం వాయిదావేసింది.రాష్ట్ర విభజన, రాజధాని అమరావతి కేసుల విచారణను విడి విడిగానే చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ రోజు ఈ కేసుపై సుప్రీం కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తోందని భావించారు.అయితే కేసును వచ్చేసోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.ఈ కేసు నేటి విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు.హైకోర్టులో రైతులు కోర్టు దిక్కారణ పిటిషన్లు వేసారని కేకే వేణుగోపాల్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ దశలో జస్టిస్ కెఎం జోసెఫ్,జస్టిస్ రుషికేశ్‌రాయ్‌లతో కూడిన ధర్మాసనం జోక్యం చేసుకుంటూ సుప్రీం కోర్టులో విచారణ పూర్తయ్యే వరకు హైకోర్టులో రైతులు కోర్టు దిక్కరణ పిటిషన్లపై రైతులు ఒత్తిడి తీసుకుని రాకపోవచ్చునని పేర్కొందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను ప్రభుత్వం తరపు న్యాయవాది వైద్యనాథన్ ధర్మాసనానికి వివరించారు.



పేదలకు ఇళ్లు పవన్‌కు

## ఇష్టం లేదా?

### -మంత్రి బొత్స

**విజయవాడ,నవంబర్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఉండటానికి సొంత గూడులేని పేదలకు ఇళ్ళు ఇవ్వడం తప్పా?, ఇది పవన్ కల్యాణ్‌కు ఇష్టంలేదా! పెత్తందారులే బాగుపడలా అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.పేదలకు అన్ని వసతులు జగనన్న కాలనీల్లో ఇళ్లను సిఎం జగన్ నిర్మిస్తుంటే పవన్ కల్యాణ్ ,ఆయన పార్టీ జెఎస్పీ ప్రయత్నిస్తున్నాయన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న కాలనీలపై పవన అస్సలు అవగాహన లేదన్నారు,వాస్తవాలు తెలుసుకోకుండా తనను చూడటానికి వచ్చిన జనం ముందు పవన్ నోటికి వచ్చినట్లు మాట్లాడు తున్నారన్నారు. ఆయన మాటలు ప్రజలు నమ్ముతారన్నారు.ఆయన చేష్టలను. జెఎస్పీ కార్యకర్తల వ్యవహారాన్ని ప్రజలు స్వయంగా తిప్పి కొడుతున్నా, నిస్సిగుగా పవన్ వ్యవహరిస్తున్నారన్నారు,రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. పేదలం ≫2

# ఆ ముగ్గురికి బెయిలు 'నో'

### ● ఫాంహౌస్ కేసులో నిందితులకు ఎసిబి కోర్టు ఝులక్ ● సింహయాజి, నందకుమార్, రామచంద్ర భారతిపై మరింత విచారణ ● 'సుప్రీం'లో పిటిషన్ వచ్చే వారానికి వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనలో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న రామ చంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లకు నాంపల్లి కోర్టు ఝులక్ ఇచ్చింది. ఈ కేసులో ముగ్గురు నిందితులు దాఖలు చేసుకున్న బెయిలు పిటిషన్‌ను ఎసిబి కోర్టు సోమవారం కొట్టివేసింది. నిందితుల బెయిలు పిటిషన్‌పై ఇప్పటికే విచారణ పూర్తవడం తెలిసిందే. దీనిపై సోమవారం మధ్యాహ్నం పోలీసుల తరపున పిపి తన వాదనలు వినిపించారు. ఈ కేసు తీవ్రమైనదని, ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిలు ఇస్తే వారు పారిపోయేందుకు ఆస్కారం వుంటుందని, సాక్షాలను, ఆధా రాలను తారుమారు చేసే అవకాశం వుంటుందని ఆయన కోర్టుకు వివరించారు. ఇదే అంశంపై నిందితులు సుప్రీం కోర్టులోనూ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ఆ యన గుర్తు చేశారు. అయితే పిపి వాదనలపు డిఫెన్స్ లాయర్ అడ్డుకున్నారు. పోలీసులు చెబుతున్నదంతా అవాస్తవమని ఆయన తెలిపారు. ఈ కేసు సర్కారు కల్పిత కుట్రగా ఆయన అభివర్ణించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా ఈ సమయంలో నిందితులకు బెయిలు ఇవ్వడం కుదరదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఇదిలావుండగా పాం హౌస్ ఘటనలో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు తమపై నమోదైన కేసును కొట్టివేయాలని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు రాగా ఈ కేసు విచారణ ఈ నెల 21వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసు విచారణ సుప్రీం కోర్టులో మొదలైన వెంటనే హైదరాబాద్‌లోని ఎసిబి కోర్టులో నిందితుల బెయిలు పిటిషన్ విచారణ జరుగుతుండడంతో ఇక్కడి విచారణను వాయిదా వేయాలని నిందితుల తరపు న్యాయవాది అ భ్యర్థించడంతో ఈ కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

**నందకుమార్‌పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు**


మరోవైపు ఫాం హౌస్ కేసులో ఎ2గా వున్న నందకుమార్‌పై తాజాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఇద్దరు వ్యక్తుల నుంచి నందకుమార్ కోటి రూపాయలు తీసుకుని మోసం చేయడంపై బాధితులిద్దరు వేరు వేరుగా ఫిర్యాదు చేయడంతో ఈ కేసులు నమోదుకాగా ఈ కేసులకు సంబంధించి నందకుమార్‌పై పిటి వారంట్ జారీ చేయాలని బంజారాహిల్స్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఒకవేళ ఫాం హౌస్ కేసులో నందకుమార్‌కు బె యిలు లభిస్తే అతన్ని వెంటనే అరెస్టు చేసేందుకు బంజారాహిల్స్ పోలీసులు రెడీ అయ్యారు. అయితే అతనికి ఎసిబి కోర్టు బెయిలు నిరాకరించడంతో పిటి వారంట్ పి టిషన్‌పై బంజారాహిల్స్ పోలీసులు మంగళవారం కోర్టును ఆశ్రయించనున్నారు.

ప్రియుడే కాలయముడు

చంపేసి.. 35 ముక్కలు చేసి

# విసిరేశాడు

### దేశ రాజధానిలో దారుణం
### అఫ్తాబ్‌ను అరెస్టుచేసిన పోలీసులు



అఫ్తాబ్ అమీన్, శ్రద్ధా (ఫైల్)

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఓ యువకుడు తన ప్రియురాలిని అత్యంత దారుణంగా హత్యచేశాడు. హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని 35 ముక్కలుగా చేశాడు. వాటిని 18 రోజుల పాటు రిఫ్రీజిరేటర్లో పెట్టి నగరంలోని పలు ప్రాంతాల్లో పడేశాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. అఫ్తాబ్ అమీన్ అనే వ్యక్తి శ్రద్ధా అనే అమ్మాయి ప్రేమించుకున్నారు. వీరి ప్రేమకు వారి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఇంట్లో నుంచి పారిపోయి వచ్చారు. ఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకుని సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో మే 18న వారి మధ్య గొడవ జరిగింది. గొడవ సమయంలో శ్రద్ధ గట్టిగా అరిచింది. దీంతో అఫ్తాబ్ శ్రద్ధను హత్య చేశాడు. అఫ్తాబ్ హత్య నుంచి తప్పించుకోవడానికి ఓ ప్లాన్ వేశాడు. శ్రద్ధ మృతదేహాన్ని 35 ముక్కలుగా నరికాడు. వాటిని దాచడానికి పెద్ద ఫ్రీజ్ కూడా కొనుగోలు చేశాడు. 18 రోజుల పాటు 35 ముక్కలను ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పడేశాడు. అఫ్తాబ్ ప్రతి రోజూ రాత్రి 2 గంటలకు అటవీ ప్రాంతంలో శరీర భాగాలను పారవేసినట్లు పోలీసులు గుర్తించారు. శ్రద్ధ తండ్రి కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి తన కూతురు ఉన్న ప్రదేశానికి వెళ్లాడు. అయితే తన కూతురు అద్దెకు తీసుకున్న ఇంటికి తాళం వేసి ఉంది. దీంతో ఆయన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. శ్రద్ధ హత్యకు గురయినట్లుగా గుర్తించారు. శ్రద్ధ ముంబైలోని ఓ కాల్‌సెంటర్‌లో పనిచేస్తుండగా, అఫ్తాబ్ పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. దీంతో ఇద్దరు కలిసి ఢిల్లీకి వెళ్లారని ఆమె తండ్రి ≫2



సోమవారం బాలిలో భేటీ అయిన అమెరికా అధ్యక్షుడు బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

# బాలిలో బైడెన్, జిన్‌పింగ్‌ల భేటీ

**బాలి,నవంబరు 14:** సుదీర్ఘకాలం తర్వాత మొట్టమొదటిసారి రెండు అగ్రదేశాధినేతలు భేటీ అయ్యారు. లాంఛనంగా ఇరువురు పలకరించుకున్నారు. కరచాలనంచేసుకున్నారు. అమెరికాఅధ్యక్షుడు జోబైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దశాబ్దకాలం తర్వాత మొదటిసారి జి20 దేశాల సదస్సు సందర్భంగా భేటీ అయ్యారు. తైవాన్‌సమస్యనుంచి వాణిజ్యబంధం వరకూ రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నసంగతి తెలిసిందే. బైడెన్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి జిన్‌పింగ్‌తోసమావేశం అయ్యారు. అలాగే మూడోసారి అధ్యక్షుడుగా జిన్‌పింగ్ పగ్గాలుచేపట్టినతర్వాతజరుగుతున్న మొదటి భేటీ అనే చెప్పాలి. బాలిలోని ఒక లగ్జరీ హోటల్‌లో వీరిద్దరిభేటీ జరిగింది. మిమ్మల్ని కలుసుకోవడం గొప్పగా భావిస్తున్నానని బైడెన్ జిన్‌పింగ్‌కు తెలుపుతూ కరచాలనంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న అభిప్రాయభేదాలు పరిష్క రించుకోగలమన్న ధీమా ఉందని వివాదాలుగా మారకుండానే వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఇరుదేశాధినేతలు ఒక అభిప్రాయానికివచ్చారు. రెండుదేశాల సంబంధాలకంటే ముందుప్రపంచస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని, వాటిపై రెండుదేశాలతోపాటు జి20 దేశాలతో కలిసి సమిష్టిగా ముందుకువెళ్లాల్సి ఉందని చెప్పారు. చైనా అమెరికా సంబంధాల్లో కొత్త అధ్యాయంప్రారంభం కావాలని జిన్‌పింగ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. రెండుదేశాలమధ్య ఉన్న ద్వైపాక్షిక బంధం నవ్యదిశగానే వెళ్లాల్సి ఉందన్నారు.

# బాలల శ్రేయస్సే లక్ష్యం

ఉపాధ్యాయులను సేవలను అందిపుచ్చుకోవాలన్నారు.మన ప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు.వారి సేవలను సరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమైన విద్యను సాధించగల మన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాలల మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు.ఎస్‌ఈఆర్‌టీ నిబంధనలకు అనుగుణంగా ప్రధానోపాధ్యాయులు తరచు సమావేశాలు నిర్వహించకుండా నెలకు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయ నిష్పత్తిఉండా లన్నారు.పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయుల బోధన ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన విద్యా విధానం అమలులోకి రావాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత నిర్వహణ బాగుండాలన్నారు. అలా లేకుంటే మళ్లీ పరిస్థితి మొదటికి వస్తోందన్నారు. పాఠశాలల నిర్వహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యాకమిటీలు శ్రద్ధ చూపించాలన్నారు.పాఠశాలల నిర్వహణ కీలక బాధ్యత కావాలన్నారు.పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్‌ఓపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు.పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీబీఎస్‌ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు.ముందుగా 1000 స్కూళ్ల్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కూడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యాంశాలకూర్పు ప్రభుత్వం విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.వైఎస్సార్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక),ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్‌ద్వారా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు. .జీపీ-1,పీపీ-2,ప్రిపరేటరీ,1వ తరగతి,2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్లు, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో,దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు.ఆ విధంగా ఫౌండేషన్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామన్నారు. నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు మేలు కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులతో ప్రస్తావించడంతోపాటుగా ఎప్పటికప్పుడు అధికారులనుంచి ఫీడ్ బ్యాక్‌ను నివేదికరూపంలో తీసుకుంటు న్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామీణ గ్రంథా లయా లన్నింటి ఆధునీకరిస్తున్నామన్నారు. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడంతో పాటు ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రపంచంలోని సమస్తవిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.



బాలలదినోత్సవం, జవహర్‌లాల్ జయంతి సందర్భంగా ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

# బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూ

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,నవంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శ్లాఘించారు. చిన్నారులే దేశ భవిష్యత్తుకు కీలకమని ఆయన విశ్వసించారన్నారు.వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేసారన్నారు.పండిట్ నెహ్రూ 133వ జయంతి సందర్భంగా రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులోని నెహ్రూ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పూలమాల వేసి నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ఆశించినట్లుగానే ఆయన జయంతిని బాలల దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు.ఆయనకు గులాబీలు,పిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు.పిల్లలు తోటలోని మొగ్గలాంటి వారని,వారిని జాగ్రత్తగా, ప్రేమగా పెంచి పోషించాలని చెబుతూ ఉండేవారన్నారు.దేశ విద్యారంగాన్ని రూపొందించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర ఎంచదగినదన్నారు.దేశ,విద్యారంగాన్ని రూపొందించడంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించడంలో జవహర్‌లాల్ పాత్ర ఎంచదగినదన్నారు.ఆధునిక భారతదేశ దేవాలయాలుగా పండిట్ నెహ్రూ భారీ నీటి పారుదల ప్రాజెక్టులు,వైజ్ఞానిక పరిశోధనా సంస్థలు, స్టీల్ ప్లాంట్లు, విద్యుదుత్పత్తి కేంద్రాలు, ఉన్నత విద్యాసంస్థలు, స్టీల్ ప్లాంట్లు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను అభివర్ణించే వారని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.నేటి సమాజాన్ని అత్యంత విలువలతో ఉండటంతో పాటుగా,పర్యావరణ పరిరక్షించాల్సిన బాధ్యత బాలలు,రేపటి తరం పౌరులపై ఉందన్నారు. విద్యార్థులు నెహ్రూ జయంతి సందర్భంగా మొక్కలు నాటాలన్నారు.

# అవగాహన పెంచాలి

అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొఫెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలన్నారు.భూములు,ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్టర్ల రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలన్నారు.దీంతో పాటు గ్రామ వాలంటీర్లు సచివాలయాల సిబ్బంది సంబంధిత సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఫిర్యాదు నెంబరు అందుబాటులో ఉంచాలన్నారు.గనులు,ఖనిజాల నుంచి గతేడాది సెప్టెంబరు వరకు రూ.1,174 కోట్లు ఆదాయం లభించిందన్నారు.,ఈ ఏడాది రూ.1400కోట్లు ఆదాయం లభించిందన్నారు.గతేడాది పోలిస్తే 19శాతం ఆదాయం పెరిగిందన్నారు.ఈ శాఖపై ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 43శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందిన వారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలన్నారు.దీని వలన ఆదాయాలు పెరుగుతాయన్నారు. మైనింగ్‌శాఖలో నాన్ ఆపరేషన్ మైన్స్‌పై అధికారులు మరింత దృష్టి పెట్టాలన్నారు.ఆదాయ వృద్ధిలో నూటికి నూరుశాతం లక్ష్యాలను సాధించాలన్నారు.ప్రస్తుతం ఈ విషయంలో పురోగతి బాగుందన్నారు.ఇంకా కొంచెం మెరుగ్గా కృషి చేస్తే అనుకున్నది సాధిస్తామన్నారు.ఆపరేషన్‌లో లేని వాటిపై దృష్టి పెట్టి,లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మైనింగ్ ఆపరేషన్ చేయక పోవడానికి కారణం ఏమిటి?. వారికున్న ఇబ్బందులు ఏమిటి? వాటికి చేయూతగా ఎలా నిలవాలి తదితరంశాలపై మార్గదర్శక ప్రణాళికను తీసుకోవాలన్నారు.రవాణా శాఖలో ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కేవలం పన్నులు పెంచడమే ఆదాయం అనుకోకుండా శాఖాపరంగా ఆలోచన చేయాలన్నారు.పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే, వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు మన రాష్ట్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబరు22 వరకు జీఎస్టీ ఆదాయ లక్ష్యం రూ.27,445 కోట్లు అని,ఇందులో 94.47శాతాన్ని చేరుకున్నట్లు అధికారులు తెలిపారు.దీనిని అనుసరించి ఇప్పటి వరకు రూ.25,928 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.ఇదే కాలంలో దేశ జీఎస్టీ వసూళ్లు సగటున 27.8శాతం ఉందని తెలిపారు.మన రాష్ట్రం 28.79శాతం జీఎస్టీ వసూళ్లు చేసిందని తెలిపారు.లీకేజీలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్,ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు.హెచ్‌ఓడీ కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు.దీనికి సంబంధించిన సిబ్బందిని కుడా నియమించామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్తు,అటవీ పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సిఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణ,సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్,నగర,పురపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక సీఎస్ వై.శ్రీలక్ష్మి.రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, ఎక్సైజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, కమీషనర్ వివేక్ యాదవ్, రాష్ట్ర ట్యాక్స్ చీఫ్ కమీషనర్ గిరిజా శంకర్,సీఐడీ ఏడీజీ పివి సునీల్‌కుమార్, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది పాల్గొన్నారు.

## కృష్ణకు తీవ్ర అస్వస్థత

కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే స్థానికంగా ఉన్న కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. అర్థరాత్రి 1.30 ప్రాంతంలో కృష్ణను ఆసుపత్రిలో చేర్చగా, అప్పటికే గుండెపోటుతో కృష్ణ అపస్మారక స్థితికి వెళ్లారు. ఆసుపత్రి వైద్యులు ఐసియుకు తరలించి 20నిమిషాల సిపీఆర్ చికిత్స చేయడంతో కార్డియాక్ అరెస్టు నుంచి బయటకు వచ్చారు. అనంతరం ఐసియులో వెంటిలేటర్ మీద ఉంచి చికిత్సఅందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉండడంతో వెంటిలేటర్ మీదనే ఉంచి చికిత్స కొనసాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

15-11-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
సప్తమి రా.01.-54; పుష్యమి మ.01-42
వర్జ్యం తె.03-48 ల 05-33
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మూహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూత నిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. వాహన యోగం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** ప్రారంభించిన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి. స్థిరాస్తి కలిసొస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో చేస్తారు.

**మకరం:** పాపకార్య చింతన మంచిది కాదని గ్రహిస్తారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మీనం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు.కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రేపు రాష్ట్ర సమాచార కమీషనర్ల ప్రమాణ స్వీకారం

**సచివాలయం, నవంబరు 14, ప్రభాతవార్త:** నవంబర్16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ నూతన కమీషనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. 16వ తేదీ బుధవార మధ్యాహ్నం 3 గంటలకు అమరావతి సచివాలయం మొదటి బ్లాకు సీఎం సమావేశ మందిరంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సమాచార కమీషనర్‌గా నియమితులైన మహబూబ్ భాషా, రాష్ట్ర సమాచార కమీషనర్‌గా నియమితులైన శామ్యూల్ జొనాతన్‌లచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ప్రమాణ స్వీకారం చేయించనున్నారని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్‌కు ముఖ్య సమాచార కమీషనర్‌గా మహబూబ్ భాషా, సమాచార కమీషనర్‌గా శామ్యూల్ జొనాతన్‌లను నియమిస్తూ గత నెల 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంఎస్ 128, 129 ద్వారా ఆదేశాలు జారీ చేసిందన్నారు.

# ఇష్టం లేదా?

దరికి ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత ప్రతిపాదికన పేదలకు ఇళ్ళు కట్టిస్తున్నామన్నారు.పేదల ఇళ్లకోసం 71వేల ఎకరాల భూమి సేకరించామన్నారు. రూ.11వేల కోట్లతో 20వేల ఎకరాల ప్రైవేటు భూమి కొనుగోలు చేసామన్నారు. భూమితో పాటు మౌలిక వసతులకు రూ.15వేల కోట్లు వ్యయం చేసామన్నారు. జనసేన రాజకీయపార్టీ కాదన్నారు.ఓ విదానం లేదన్నారు. అది సెలబ్రిటీపార్టీ అన్నారు.వాస్తవాలు తెలుసుకోకుండా పవన్ మాట్లాడుతున్నారన్నారు. నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్ముతారా ? అన్నారు. ఇళ్లులేని వాని నిరుపేదలకు ఇంటి వసతి కల్పించాలని సిఎం జగన్ అనుకుంటున్నారన్నారు. ఆరంభంలోనే న్యాయస్థానాల ద్వారా పవన్,ఆయన దత్తత తండ్రి న్యాయస్థానాల ద్వారా ప్రయత్నించారన్నారు.
పేదలకు సొంత ఇళ్లు ఉండకూడదని వారు దత్త పుత్రుడు, ఆయన దత్త తండ్రి ప్రయత్నిస్తున్నారన్నారు.పవన్‌కు ఆయన జెఎస్పీకి ప్రజలు ఎక్కడిక్కడ బుద్ధి చెబుతున్నా,ఇంకా ఎదో చేయాలని ఆశపడుతున్నారన్నారు.

# బాలి సదస్సుకు ప్రధాని

వృద్ధి, ఇంధనం, పర్యావరణం, వ్యవసాయం, ఆరోగ్యం, డిజిటల్‌పరివర్తనం వంటి కీలక అంశాలపైనే ఈ సదస్సు జరుగుతుందని విదేశాంగకార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకారణంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ సదస్సుకు హాజరుకాకుండా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌ను ప్రతినిధిగా పంపించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ రంగాల్లో నెలకొంటున్న పరిణామాలపై ఈ జి20 దేశాల్లోచర్చజరుపుతారని తెలిసింది. ప్రస్తుతం ఎదుర్కొంటున్న వాతావరణసవాళ్లు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలసాధన, కరోనా మహమ్మారి వంటి అంశాలు ఈ వేదికపై విస్తృత చర్చకు అజెండాగా ఉన్నాయి. మహమ్మారి అనంతరం ఆర్థిక రికవరీ, రుణలభ్యత దక్షిణాదిదేశాలకు ఎదురవుతున్న ఆర్థిక సమస్యలు, యూరోప్‌లోకొనసాగుతున్న వివాదం, ఆహారభద్రత సవాళ్లు, ఇంధన సంక్షోభం, ప్రపంచదేశాల్లో ద్రవ్యోల్బణ పెరుగుదల వంటి అంశాలపైనే సమగ్రచర్చలుపరిష్కారాలకు జి20 వేదిక అవుతున్నది. చివరిరోజు నేతలందరూ బాలిలో ప్రపంచ ప్రఖ్యాతిచెందిన తమన్ హూటన్ రాయా మడ అడవిని సందర్శిస్తారు. కోస్తాప్రాంత జీవవైవిధ్యంలో మడ అడవుల పాత్ర ఎంతో ఉంటుంది. భారత్‌లో ఉన్న మడ అడవులు పర్యావరణానికి రక్షణకవచంగా ఉంటున్నాయని ప్రపంచంలోనే అత్యున్నతస్థాయి జీవ వైవిధ్యపరిరక్షణకు మడ అడవులు కీలకం అవుతున్నట్లు ఈ అంశాలు కూడా జి20 వేదికపై ప్రస్తావనకు వస్తుందని క్వాత్రా తెలిపారు. అంతేకాకుండా భారత్ ఇటీవలే ఇండోనేసియా, యుఎఇలు సంయుక్తంగా ప్రారంభించిన గ్లోబల్ మాంగ్రోవ్ అలయన్స్‌లో చేరేందుకు కూడా నిర్ణయించినట్లు తెలిపారు. మొత్తం 19 దేశాల కూటమితో ఉన్న జి20లో అర్జంటీనా, ఆస్ట్రేలియా,బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, దక్షిణకొరియా, మెక్సికో, రష్యా, సౌది అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ప్రపంచ జిడిపిలో 80శాతం ఈ దేశాలవాటాగాఉంది. అలాగే అంతర్జాతీయవాణిజ్యంలో 75శాతం, ప్రపంచజనాభాలో మూడింట రెండొంతుల జి20 దేశాల్లోనే ఉంది. ఈసదస్సుతోనే ఇండోనేసియా అధ్యక్షస్థానం ముగుస్తుంది. తర్వాత డిసెంబరు ఒకటవతేదీనుంచి భారత్ అధ్యక్షస్థానంలోకి వస్తుంది.

# విసిరేశాడు

తెలిపారు. ఫేస్‌బుక్ ద్వారా తన కూతురు అడ్రస్ తెలుసుకున్నానని, కానీ వచ్చేసరికి ఆమె లేదని చెప్పారు. శ్రద్ధ హిమాచల్ ప్రదేశ్‌ని సందర్శించేందుకు వెళ్లినట్లు ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసిన ఫొటో ద్వారా అడ్రస్ తెలుసుకున్నట్లు వివరించాడు. నవంబర్ 8వ తేదీన ఎలాంటి ఛతర్‌పూర్‌లోని కుమార్తె అద్దెకు ఉంటున్న ఫ్లాట్‌కు వెళ్లినట్లు తెలిపారు. అక్కడ తన కూతురు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు చెప్పాడు. కాగా అఫ్తాబ్‌ప్రియురాలి శవాన్ని మటన్‌లా ప్యాక్‌చేసి ఫ్రిజ్‌లోపెట్టి 18 రోజుల్లో ఢిల్లీలోని వేర్వేరుచోట్ల వాటిని విసిరేసి చేతులు దులుపుకున్నాడు. అయితే ముక్కలుగా నరికిన ప్రియురాలిమృతదేహం శరీరాన్ని పాలిథిన్‌కవర్‌లో ప్యాక్‌చేసుకుని తెల్లవారుఝామునే రెండు గంటలసమయంలో వాటిని తీసుకెళ్లి పారేసి వచ్చేవాడని పోలీసుల విచారణలో తేలింది. వీరిద్దరూ ఐదునెలలకుముందే ఢిల్లీకి వచ్చి గుట్టుగా ఉంటున్నారు. శ్రద్ధ తన ప్రియుడు అఫ్తాబ్‌ను పెళ్లిచేసుకుందామని కోరింది. అందుకు ఆతడు నిరాకరించినట్లు తేల్చారు. అదే క్రమంలో ఇద్దరూ గొడవపడుతుండటంతోవిసిగిపోయిన అఫ్తాబ్ ఆమెను గొంతుకోసి చంపినట్లు విచారణలో అంగీకరించాడని పోలీసులు వెల్లడించారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.04కోట్లు
మరణాలు-66.15 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 547
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు- 26
మృతులు -0

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:14/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 551425
2nd Prize Rs.7000/- 91760
3rd Prize Rs.3500/-
11651 21740 49189 49541 50099
53199 55988 72303 95044 95222
4th Prize Rs.200/-
1158 1459 1639 1860 5462 7132 8216
8747 8907 9190
5th Prize Rs.100/-
1219 1965 4667 5098 5263 5360 6010
6223 7945 8962
6th Prize Rs.50/-
0004 1427 3289 4330 6562 7821 9264
0016 1523 3437 4335 6583 7877 9341
0114 1757 3601 4473 6618 8258 9387
0295 1840 3626 4559 6795 8429 9533
0327 1901 3756 4655 6892 8443 9560
0345 2000 3800 4665 7022 8552 9588
0364 2407 3924 4845 7096 8575 9617
0371 2462 3930 5293 7186 8622 9644
0579 2545 3968 5296 7270 8642 9780
0609 2553 4027 5376 7327 8708 9921
0826 2630 4053 5438 7340 8758
0938 2753 4091 5488 7376 8876
1014 2911 4094 5695 7604 9026
1137 2974 4185 5698 7701 9027
1305 3133 4242 5957 7719 9242

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 417983
2nd Prize Rs.7000/- 38987
3rd Prize Rs.3500/-
01748 04449 12603 23102 65061
80073 86468 88386 92569 94721
4th Prize Rs.200/-
0605 1003 2629 2762 2864 3742 4743
6413 7685 9976
5th Prize Rs.100/-
0338 3155 6124 6285 7618 8261 8858
9368 9758 9946
6th Prize Rs.50/-
0042 1385 3815 5563 6560 8624 9597
0074 1434 3882 5709 6662 8719 9603
0171 1712 4157 5711 6783 8807 9629
0220 1777 4241 5876 7309 8821 9633
0242 2371 4408 5966 7405 8861 9644
0436 2640 4555 6034 7406 9046 9686
0629 2688 4733 6068 7515 9074 9826
0691 3245 4868 6185 7572 9172 9845
0846 3340 4946 6233 8000 9189 9932
1095 3440 5030 6350 8287 9220 9938
1103 3535 5033 6424 8439 9258
1291 3571 5052 6458 8445 9365
1326 3604 5167 6472 8474 9528
1336 3608 5529 6499 8584 9564
1353 3701 5541 6500 8597 9584

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:14/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 564816
2nd Prize Rs.7000/- 68414
3rd Prize Rs.3500/-
07333 13000 30357 60053 62379
66208 67704 68559 77636 86619
4th Prize Rs.200/-
0795 1486 1899 1985 4848 6277 6359
7531 8222 9312
5th Prize Rs.100/-
0849 1282 2580 2831 3473 3987 8018
8427 8602 8858
6th Prize Rs.50/-
0039 1133 2184 4286 5748 7172 9106
0046 1191 2221 4379 6002 7279 9344
0110 1289 2274 4464 6016 7416 9398
0141 1313 2313 4480 6035 7603 9574
0150 1460 2453 4751 6053 7776 9612
0169 1608 2555 4787 6290 7822 9725
0238 1647 2862 4831 6393 8164 9755
0345 1703 2882 5060 6450 8263 9828
0431 1708 2990 5080 6626 8297 9883
0546 1891 3024 5392 6783 8335 9884
0583 1926 3026 5579 6794 8424
0668 1960 3033 5620 6854 8627
0801 2043 3085 5690 6921 8862
0866 2161 3230 5692 7014 8894
0900 2182 4114 5725 7022 9105

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 983862
2nd Prize Rs.7000/- 06295
3rd Prize Rs.3500/-
07295 20073 21396 26470 27227
31161 57619 62786 74476 88832
4th Prize Rs.200/-
1246 1289 4307 4513 4698 4719 5789
7143 8523 9975
5th Prize Rs.100/-
0170 0432 2468 3456 3577 5313 6504
6684 7456 9483
6th Prize Rs.50/-
0016 1600 3011 4189 5682 7359 9227
0119 1661 3019 4468 5695 7516 9329
0154 1677 3043 4574 5713 7611 9341
0172 1742 3320 4638 5758 7641 9347
0566 1969 3521 4707 6006 8094 9485
0654 2167 3614 4831 6051 8379 9521
1003 2242 3683 4838 6212 8403 9561
1023 2287 3818 5060 6310 8501 9652
1270 2341 3922 5064 6393 8525 9729
1348 2444 3955 5134 6453 8696 9863
1387 2455 4007 5310 6556 8779
1423 2466 4010 5331 6612 8929
1456 2500 4014 5397 6740 8969
1555 2595 4038 5565 7022 9009
1596 2950 4106 5639 7296 9159

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:14/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 124349
2nd Prize Rs.7000/- 12816
3rd Prize Rs.3500/-
07323 11399 15127 21087 30527
33773 36935 51596 54673 98730
4th Prize Rs.200/-
0154 4179 5121 5762 6150 6486 7008
7609 9404 9832
5th Prize Rs.100/-
0699 2569 2643 3456 4056 5393 6392
7853 8800 8927
6th Prize Rs.50/-
0009 0997 2947 4413 6064 7596 9469
0112 1000 3037 4544 6247 7664 9704
0148 1229 3044 4557 6278 7805 9752
0496 1321 3238 4601 6284 8078 9768
0544 1382 3438 4647 6285 8287 9778
0637 1781 3570 4658 6396 8446 9784
0675 1927 3748 4825 6814 8651 9788
0731 2046 3813 4930 7044 8937 9942
0751 2127 4121 5108 7164 8989 9977
0764 2216 4164 5280 7169 9035 9983
0765 2268 4211 5322 7246 9107
0841 2297 4292 5361 7282 9236
0938 2343 4329 5797 7326 9256
0943 2543 4337 5871 7408 9285
0995 2914 4394 5872 7465 9372

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 865137
2nd Prize Rs.7000/- 72778
3rd Prize Rs.3500/-
03407 08607 12822 20653 31220
36857 49218 52572 73913 78399
4th Prize Rs.200/-
0045 0298 0970 3433 3755 4971 5894
7255 7476 9655
5th Prize Rs.100/-
2185 2276 3758 4558 4995 6827 7249
8391 8932 9638
6th Prize Rs.50/-
0185 1839 2795 4631 6284 7558 8802
0215 1856 2811 4693 6317 7607 8804
0383 1877 2894 5115 6440 7727 8813
0537 1929 3182 5295 6603 7729 8976
0595 1935 3195 5299 6800 7805 9345
0599 2172 3670 5334 6978 7907 9662
0669 2192 3679 5348 7095 8025 9701
0863 2213 3779 5356 7096 8125 9702
0932 2220 3788 5532 7097 8145 9945
0935 2306 3822 5561 7116 8413 9972
0976 2313 4197 5641 7162 8433
1148 2445 4205 5741 7312 8521
1216 2532 4361 5844 7369 8726
1623 2762 4393 5879 7471 8750
1709 2775 4570 6129 7556 8775

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:14/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 451680
2nd Prize Rs.7000/- 08759
3rd Prize Rs.3500/-
02353 24638 24700 25394 31113
38487 42900 45756 46666 83214
4th Prize Rs.200/-
0136 0341 1542 3448 3764 4108 6391
6961 7628 9727
5th Prize Rs.100/-
0401 0524 0552 2009 2202 5130 6244
7040 7953 8804
6th Prize Rs.50/-
0065 1354 3093 4476 6454 8036 9512
0167 1728 3207 4539 6540 8112 9522
0176 1777 3316 4670 6567 8139 9552
0292 1993 3456 4827 6673 8257 9602
0379 2018 3500 4875 6782 8274 9654
0558 2159 3920 4963 6994 8330 9687
0592 2170 3928 5135 7079 8361 9713
0603 2277 4045 5220 7089 8461 9733
0764 2278 4145 5505 7317 8825 9778
0826 2449 4163 5845 7458 9054 9801
1010 2450 4267 5987 7813 9075
1024 2604 4278 6004 7914 9168
1082 2700 4331 6154 7915 9233
1119 2799 4373 6280 8013 9397
1278 2865 4435 6305 8025 9461

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 237557
2nd Prize Rs.7000/- 51224
3rd Prize Rs.3500/-
00145 14417 30304 30902 40448
64358 77053 78814 81393 90048
4th Prize Rs.200/-
4713 4879 4890 5505 5966 6243 8722
8805 9204 9976
5th Prize Rs.100/-
1237 1597 1924 2154 3062 3394 5364
6952 7819 8532
6th Prize Rs.50/-
0189 1744 3086 5142 6619 7515 9020
0472 1926 3241 5173 6633 7597 9123
0612 2155 3537 5299 6651 7716 9128
0833 2173 3766 5346 6754 7760 9205
0903 2219 3922 5441 6816 7786 9433
0962 2257 3938 5753 6940 7832 9523
1052 2311 3943 5833 6943 7883 9572
1055 2351 4165 5834 6958 7899 9609
1273 2437 4169 6048 7111 7939 9754
1320 2459 4233 6233 7177 8090 9956
1340 2510 4628 6359 7307 8150
1530 2618 4654 6413 7357 8598
1585 2795 4872 6554 7414 8906
1698 2915 5108 6597 7416 8963
1736 3076 5129 6618 7474 8969

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:14/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 454715
2nd Prize Rs.7000/- 37454
3rd Prize Rs.3500/-
28700 38932 39045 41458 46377
51856 75811 89728 98912 99828
4th Prize Rs.200/-
0934 1359 3106 3389 3635 3715 6404
8921 9790 9857
5th Prize Rs.100/-
0483 1727 2153 2674 3201 4246 5530
7224 9285 9480
6th Prize Rs.50/-
0235 1206 3353 4193 5660 7832 8929
0246 1339 3368 4240 5666 7887 9147
0402 1497 3419 4252 5931 7950 9174
0480 1580 3456 4295 5978 7956 9227
0525 1616 3483 4384 6167 7966 9618
0546 1697 3578 4550 6197 8020 9640
0593 2001 3582 4615 6408 8129 9645
0625 2023 3738 4743 6956 8134 9702
0738 2069 3744 4783 7025 8160 9944
0757 2079 3839 4847 7151 8549 9945
0773 2287 3885 4946 7207 8646
0809 2302 4011 5046 7218 8695
1017 2367 4118 5146 7287 8742
1119 3092 4128 5308 7428 8788
1151 3195 4180 5421 7755 8867

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 947103
2nd Prize Rs.7000/- 62386
3rd Prize Rs.3500/-
12632 21264 24565 35820 60265
65370 72802 87057 96668 99833
4th Prize Rs.200/-
0776 3098 4417 4445 4899 5697 6096
7465 8901 9940
5th Prize Rs.100/-
0083 0772 3738 4096 5075 6139 8300
8450 9306 9380
6th Prize Rs.50/-
0002 1227 2822 3997 5759 7511 8999
0176 1303 2825 4002 5873 7620 9283
0243 1387 2883 4152 6004 7669 9438
0277 1459 2916 4298 6355 7684 9495
0288 1721 2940 4519 6385 7686 9553
0569 1854 2943 4574 6394 7712 9596
0637 1885 3001 4964 6429 7735 9755
0653 1928 3200 5104 6463 7966 9819
0699 2004 3320 5114 6612 7998 9824
0770 2404 3406 5262 6634 8049 9933
0936 2429 3420 5342 6723 8203
1026 2495 3432 5369 6823 8269
1027 2691 3498 5372 6922 8509
1030 2710 3589 5394 7366 8744
1203 2717 3625 5715 7446 8927

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:14/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 948517
2nd Prize Rs.7000/- 59719
3rd Prize Rs.3500/-
15793 26307 37264 37936 48118
59249 61407 72604 83477 94836
4th Prize Rs.200/-
0046 0850 1223 1383 3743 6331 7687
8196 8254 9041
5th Prize Rs.100/-
0698 2046 2334 2368 2897 4387 5481
6528 7103 9860
6th Prize Rs.50/-
0043 1473 3085 4073 5933 8035 9144
0204 1589 3087 4388 5984 8045 9349
0406 1720 3158 4521 6060 8216 9405
0707 1801 3176 4530 6169 8289 9456
0779 1816 3181 4557 6551 8389 9506
0865 2160 3419 4602 6719 8610 9613
0900 2475 3424 4718 6789 8641 9624
0902 2560 3478 5031 6876 8700 9838
0954 2588 3517 5123 6905 8724 9907
0992 2607 3656 5162 7247 8816 9937
1065 2649 3712 5381 7267 8873
1072 2670 3752 5610 7363 8900
1197 2737 3803 5767 7642 8994
1290 2793 3849 5847 7645 9004
1346 2870 4050 5875 7875 9116

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 214805
2nd Prize Rs.7000/- 58981
3rd Prize Rs.3500/-
14101 25804 36756 47228 58380
69574 71835 82225 93186 93346
4th Prize Rs.200/-
0335 1100 2048 2154 4268 5116 6163
6241 6538 8737
5th Prize Rs.100/-
1647 2379 2518 3780 4368 5964 7270
7895 8650 8725
6th Prize Rs.50/-
0046 1680 3650 4571 5830 7630 9350
0203 1802 3777 4797 6296 7684 9435
0489 2222 3888 4849 6308 7965 9438
0544 2350 3916 4855 6315 8072 9446
0605 2644 3946 4867 6689 8144 9584
0683 2679 4015 4932 6798 8156 9646
0737 2750 4160 4942 6843 8216 9752
0772 2751 4200 5008 6870 8252 9795
0859 2807 4277 5039 6889 8338 9820
1032 3036 4280 5043 6969 8344 9860
1073 3180 4418 5136 7010 8700
1320 3312 4426 5231 7108 8710
1590 3379 4514 5531 7211 9037
1601 3523 4518 5628 7365 9210
1668 3584 4557 5816 7555 9285

# అలిపిరి తనిఖీ కేంద్రం దాటి
# తిరుమలకు చేరిన అన్యమత లోగో వాహనం

- పాంచజన్యం వద్ద కనుగొన్న స్థానికులు
- స్టిక్కర్ తొలగింపుతో సమసిన వివాదం




**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి సప్తగిరితనిఖీకేంద్రంలో సిబ్బంది వ్యవహారం అయిన వారికి ఆకుల్లో కానవారికి కంచాల్లో అనే చందంగా నిశిత తనిఖీలు ఉద్యోగులు, సిబ్బంది, మీడియాకే అన్నట్లు తయారైంది. యాత్రికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఏదేని నిషేధిత వస్తువులు ఉన్నా, అన్యమతాలకు సంబంధించి ప్రతిమలు, వాహనాలపై స్టిక్కర్లు ఉన్నావాటిని అలిపిరిలోనే తొలగించి ఆ తరువాత కొండకు అనుమతించాలి. అయితే ఇక్కడ సందట్లో సడేమియా అన్నట్లు అలిపిరి తనిఖీ కేంద్రంలో తరచూ తనిఖీ వైఫల్యాలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం ఉదయం తమిళనాడుకు చెందిన భక్తబృందం ఓ వాహనంలో అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగా తిరుమల పాంచజన్యం విశ్రాంతి భవనం వద్దకు చేరుకుంది. భక్తులు గది పొంది అనంతరం స్వామివారి దర్శనానికి వెళ్ళిపోయారు. ఇక్కడ పార్కుచేసిన తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న కారు ముందువైపు అద్దంపై అన్యమతానికి సంబంధించిన దేవుని నినాద స్టిక్కర్ ఉండటంతో స్థానికులు గమనించారు. వెంటనే ఈ విషయం సోషల్‌మీడియా ద్వారా క్షణాల్లో హల్‌చల్ చేసింది. సమాచారం అందుకున్న విజిఓ బాలిరెడ్డి వెంటనే తమ సిబ్బందిని అక్కడకు పంపి వాహనం అద్దంపై ఉన్న అన్యమత స్టిక్కర్‌ను తొలగింపజేశారు. దీంతో వివాదంసమసింది. తరచూ ఇలాంటి పొరబాట్లు చోటుచేసుకుంటూనే ఉన్నా అలిపిరిలో తనిఖీ సిబ్బంది మాత్రం కఠినంగా వ్యవహరించడంలేదనే విమర్శలు లేకపోలేదు. స్థానిక ఉద్యోగులు, సిబ్బంది చివరకు మీడియా సిబ్బందిని కూడా భద్రత సిబ్బంది నిశిత తనిఖీలు చేసి కొండపైకి అనుమతిస్తారు.మరీ ఇలాంటి తప్పిదాలు కనిపించకుండా పంపడం ఎంతవరకు నిక్కచ్చి విధులు నిర్వహిస్తున్నారో అర్థమవుతుంది.

# చిన్న పుస్తకం మొత్తం సమాజాన్ని మేలుకొలుపుతుంది

- రాష్ట్ర విద్యా, పౌరగ్రంథాలయాల మంత్రి బొత్ససత్యనారాయణ




**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** వర్తమాన సమాజంలో చోటు చేసుకుంటున్న అనేక మార్పులకు ప్రత్యామ్నాయ అన్వేషణా మార్గం పుస్తకపఠనమని ఏపీ విద్యా,పౌరగ్రంథాలయాల శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు.వ్యవస్థలో వికృతంగా మారుతున్న మద్యం,మాదక ద్రవ్యాల అలవాటు నుంచి విద్యార్థులను దారి మళ్ళించాలంటే వారి పుస్తక పఠనాభిరుచి పెంచాలన్నారు.ఆ లక్ష్యంతోనే సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రతి గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ గ్రంథాలయాల్లో డిజటలైజేషన్‌తో పాటు,ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందన్నారు.ప్రతి గ్రంథాలయంలోను ఆధునీక అధ్యయనాంశాలు అందుబాటులో ఉంటాయన్నారు.దేశంలోనే తొలి డిజిటలైజడ్ లైబ్రరీని ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ చొరవతో ఏర్పాటు చేసామన్నారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండపాటి శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన సభలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వలన రాష్ట్రంలో డి గ్రీల్లో అడ్మిషన్లు పెరిగాయన్నారు.డిగ్రీ కళాశాలల్లో 1.48లక్షల మంది చేరారన్నారు.బిఇడి కళాశాలల్లో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తామన్నారు.శేషగిరిరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సంస్కరణాభిలాషి అన్నారు.విద్యతో పాటు గ్రంథాలయ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు మాట్లాడుతూ జాతీయోద్యమంలో గ్రంథాలయోద్యమం కీలకభూమికను నిర్వహించిందనా న్నరు.శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో విద్యార్థులకు అత్యవశ్యకమన్నారు.అదే సందర్భంలో బోధనా విధానంలో నాలుగు కీలకంశాలు చోటు చేసుకోవాలన్నారు. నో అటెండెన్స్, ఓపెన్ ఎగ్జామ్స్,సమకాలీనంశాల వారిగా సమాంతరంగా పరీక్షలు నిర్వహించాలన్నారు.ఎంఎల్‌సీ కల్పలతా, పాఠశాల విద్యశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెద్దినాయుడుపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
### డివైడర్‌ను ఢీకొన్న కారు
### ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పలాస సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ మండే రమేష్ (44), అతని కుమారుడు మృతి. భార్య ప్రసన్న లక్ష్మి, కుమార్తెకు తీవ్రగాయాలతో పలాస ప్రభుత్వం ఆసుపత్రికి తరలింపు. తండ్రి కొడుకుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన పోలీసులు. విద్యార్థి దశ నుంచి నాకు మంచి మిత్రుడు, వైద్య వృత్తిలో సహచరుడు, మితభాషి, నిరాడంబరుడు, పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ మడియా రమేష్ కుటుంబ సమేతంగా విశాఖపట్నం నుంచి పలాస ప్రయాణమవుతుండగా రోడ్డు ప్రమాదంలో డాక్టర్ రమేష్ మరియు ఆయన కుమారుడు అకాల మరణం చెందారు. ఆయన భార్య మరియు కుమార్తె గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. ఇది అత్యంత బాధాకరమైన సంఘటన. గాయాలపాలైన ఇద్దరూ సురక్షితంగా కోలుకోవాలని భగవంతుడిని డాక్టర్ సీదిరి అప్పలరాజు వేడుకుంటూ మిత్రుడు మడియా రమేష్ మరియు ఆయనకుమారుడి ఆత్మకు సంతాపం ప్రకటిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జోరువానలోనూ కొండపై తగ్గని భక్తులు

**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం.. వరుసగా రెండవశని,ఆదివారాలు సెలవులు ముగిసినా సోమ వారం మధ్యాహ్నానికి తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. మధ్యాహ్నానికి వైకుంఠమ్ 2లో 25కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షించి, దర్శనానికి 20గంటలు సమయం కేటాయించారు. ఓ వైపు జోరువాన మరో వైపు చల్లి ,పొగమంచుతో ఉన్నా భక్తులు స్వామివారి దర్శనానికి కంపార్టు మెంట్లలో వేచివున్నారు. సాయంత్రానికి సర్వదర్శనంలో 50 వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్నను దర్శనం చేసుకున్నారు.

## రేపు వర్చువల్ ఆర్జితసేవ టిక్కెట్లు విడుదల



**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి రానున్న డిసెంబర్ నెలకు గాను వర్చువల్ ఆర్జితసేవ టిక్కెట్లను టిటిడి బుధవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఇప్పటికే ఆర్జితసేవల టిక్కెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. వర్చువల్ విధానంలో గృహస్థులు వారివారి ఇళ్ళనుంచే సేవల్లో పాల్గొని వారికి ఇష్టమైన రోజు తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకునే వీలు కల్పించింది. ఈ మేరకు రానున్న డిసెంబర్ నెల కోటా వర్చువల్ ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకారసేవ టిక్కెట్లను 16న ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. భక్తులు "ఁతిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్ చేసుకోవాలి.

## కార్తీక సోమవారం..
# శివయ్య సన్నిధిలో భక్త జనం



**శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.కార్తిక మాసం మూడవ సోమవారం కావటంతో మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఆలయం శివరాత్రిని మరపించింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్త తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. ఎంతో నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఓ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు. **ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముః నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఃలో ఉన్న నీటిలోనే స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ వికెసాగర్‌బాబు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఇఓ ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి. **ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది.ఇక మహిళా భక్తులు దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు.అయితే దర్శనాలకు సంబంధించి దళారుల ఇష్టారాజ్యంగా మారింది.

## వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో
# అన్నప్రసాదాలు అరకొరే!
## భక్తులకు సాంబారు అన్నమే శరణ్యం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా అంటూ తిరుమలకొండకు చేరుకొంటున్న సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అధికప్రాధాన్యతనిస్తూ పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. తదనుగుణంగా క్రిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బంది వాటి అమలులో కొంత నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు భక్తుల నుంచి వినిపిస్తోంది. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశవిదేశాల నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు.



సామాన్యభక్తులు సాధారణ సర్వ దర్శనంలో ఇష్టదైవాన్ని దర్శించుకునేందుకు భారీగానే కొండపైకి చేరుకుంటున్నారు. ఇంకా టైమ్‌స్లాట్ సర్వ దర్శనం టోకెన్లు పొందిన భక్తులు రోజువారీగా సరాసరి 20వేల మందివరకు , 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులు 30వేలమంది వరకు వస్తున్నారు. సాధారణరోజుల్లో అన్ని రకాల దర్శనాల భక్తులు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 క్యూలైన్ల ద్వారా ఆలయంలోనికి చేరుకుంటారు. ఈ సమయంలో భక్తులను రద్దీని బట్టి అర్ధగంట నుంచి రెండు గంటల సమయం పైగా కూడా టిటిడి అధికారులు కంపార్టుమెంట్లలో కూర్చోబెడుతున్నారు. ఎటువంటి దర్శన టిక్కెట్లు లేని భక్తులను వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నాలుగైదుగంటలు నిరీక్షింపజేస్తున్నారు.ఈ సమయంలో భక్తులకు సకల సౌకర్యాలు టిటిడి కల్పిస్తుంది. ఉదయం వేళ అల్పాహారంగా ఉప్మా, పొంగల్,చట్నీ పంపిణీ చేసేవారు. మధ్యాహ్నం 12గంటల నుంచి నిరంతరాయంగా రాత్రి వరకు సాంబారు అన్నం, పెరుగుఅన్నం, మధ్యమధ్యలో వేడి పాలు అందించేవారు. అయితే ఇప్పుడు ఇవేమీ లేకుండా ఉదయం అల్పాహారంగా ఉప్మామాత్రమే అందిస్తున్నారని, ఆ తరువాత ఎప్పుడో పాలు, మధ్యాహ్నం తరువాత సాంబారుఅన్నం వరకే పంపిణీ చేస్తున్నారనేది భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. ఇలా వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లో 32కంపార్టుమెంట్లు ఉన్నాయి. ఒక్కసారి అన్ని కంపార్టుమెంట్లునిండితే సుమారు 12వేలమంది వరకు భక్తులు ఉంటారు. ఇక వెలుపల క్యూలైన్లతోబాటు భక్తులు రద్దీ ఉండే ప్రాంతాల్లో అన్నప్రసాద కౌంటర్లును ఏర్పాటుచేశారు. ఇక్కడ కూడా భక్తులకు కూడా ఒక్క సాంబారు అన్నంమాత్రమే పంపిణీ చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో భక్తులకు అల్పాహారంగా అందించే పదార్థాలు, అన్నప్రసాదాల్లో కొన్నిటిని భక్తులకు అందించడంలేదనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి .రోజురోజుకూ పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీగా తగ్గట్లు టిటిడి అధికారులు కంపార్టుమెంట్లలో,వెలుపల క్యూలైన్లలో అన్నప్రసాదాల్లో పెరుగు అన్నం,చట్నీ అందించాలని కోరుతున్నారు. అన్నప్రసాదాల తయారీ పూర్తిగా దాతల సహకారంతోనే జరుగుతుంది. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలు కూడా 1500కోట్లపైనే నిధులు ఉన్నాయి.

# పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తాం



- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, నవంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో:** తాము అధికారంలోకి వచ్చాక పేదల అభిరుచులకు అనుగుణంగా పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చి పేదల సొంతింటి కలను సాకారం చేస్తామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన జూమ్ ద్వారా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదవాడి పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తిగా పడకేసింది. ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ఇళ్లు లేని ప్రతి పేదవాడికి నవరత్నాలు అనే పథకం కింద 5 సంవత్సరాల్లో పాతిక లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని ఊదరగొట్టారన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రారంభించి పూర్తి చేసిన ఇళ్లు 60వేలు కూడా లేవన్నారు. మిగిలిన ఏడాదిన్నర కాలంలో ఎన్నికల హడావిడిలో అధికార యంత్రాంగం ప్రజలు పక్కా గృహాల పథకానికి అంతగా శ్రద్ధ పెట్టే అవకాశం లేదన్నారు. మిగిలిన ఈ పది నెలల కాలంలో పూర్తి చేయడం ఎలా సాధ్యమో తెలపాలన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కాకమ్మ కబుర్లు చెబుతూ.. ప్రజల్ని మభ్య పెడుతూ, మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటోందే తప్ప ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం చెప్పినదానికి, చేసిన దానికి ఎక్కడా పొంతన లేదన్నారు. పక్కా గృహ నిర్మాణానికి 28,30,000 ఇళ్లు లేని పేదలుంటే 80 వేల ఇళ్లు కూడా పూర్తి చేయలేదన్నారు. 2019-20 బడ్జెట్‌లో 3,600 కేటాయించి ఖర్చు చేసింది రూ.760 కోట్లు మాత్రమే. 2020-21లో 3,690 కోట్లు కేటాయించి 1,141కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పేదల పక్కా ఇళ్ల నిర్మాణానికి జగన్ ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదన్నారు. టీడీపీ హయాంలో బ్రహ్మాండంగా ఉన్న గృహ నిర్మాణ పథకం నేడు కుదేలైందన్నారు. జగనన్న కాలనీలు జనావాసాలకు అనుగుణంగా పూర్తి చేసుకోవడం అసాధ్యం అన్నారు. పక్కా గృహాలకిచ్చే లక్షా 80వేలల్లో లక్షా 50వేలు కేంద్రం, 30వేలు ఉపాధిహామీ పథకం డబ్బులు ఇస్తోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పేదల ఇళ్లకు వస్తున్న సాయం గుండుసున్నా అన్నారు. కాకమ్మ కబుర్లు చెబుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఆలోచన వైసీపీ ప్రభుత్వానికి కించెత్తు కూడా లేదన్నారు. 25 లక్షల ఇళ్ల హామీ ఇచ్చారు.. హామీ హామీగానే మిగిలిందన్నారు. పేదల సొంత ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో పెద్ద ప్రకటనలు చేశారు. వేల ఎకరాల ప్రైవేట్ భూములు సేకరణ పేరుతో ఒక ఎకరా 3 లక్షలు మొదలుకొని 6 లక్షల వరకు ధర పలికే భూములను 20 నుంచి 60 లక్షల ధర ప్రభుత్వానికి చూపించి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు స్వాహా చేశారు. ఈ విషయంలో వైసీపీ నాయకులు దళారులుగా మారారన్నారు. పేదల పేరు చెప్పి వేల కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని స్వాహా చేశారన్నారు. ఎక్కడో జనావాసాలకు దూరంగా 5 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఇంటి స్థలాలు ఉన్నాయి. జగన్ సెంటు స్థలం ఇచ్చారు. సెంటు స్థలంలో అభిరుచులకు అనుగుణంగాఇళ్లనిర్మించుకోమని జగన్ ప్రభుత్వంలో చెబుతోంది. ఆ వెసులుబాటు ఎక్కడుంటుందో చెప్పాలన్నారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో దాదాపు 11 లక్షల ఇళ్లనిర్మాణాలను పూర్తి చేశామనాన్రు. టిడ్కో ద్వారా మరో 2లక్షల 12వేల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయగలిగామన్నారు. అన్ని లక్షల ఇళ్ల నిర్మాణం చేయగలగిన ప్రభుత్వం ఆ కాలంలో బహుశ ఎక్కడ లేదన్నారు. దేశంలోనిపలు రాష్ట్రాల అధికారులు నాయకులు వచ్చి గృహ నిర్మాణ పథకం అమలు తీరును చూసి ప్రశ్నించారన్నారు. తెలుగు దేశం హయాంలో కేంద్రం ఇచ్చే లక్ష 50వేలు ఆర్థిక సాయానికి అదనంగా లక్ష రూపాయలు చేర్చి సొంత స్థలాలలో ఇళ్లు నిర్మించుకుంటామంటే 2.50లక్షల సహాయం అందించామన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి జగనన్న కాలనీలవైపు తొంగి చూసినా దాఖలాలు లేవన్నారు. జగనన్న కాలనీలు భవిష్యత్తులో నిరర్థక ఆస్తులుగా మిగులుతాయే తప్పా ఎక్కడా అవి ఉపయోగపడవన్నారు. అందులో జీవనం సాగించలేమన్నారు. ఊరికి దూరంగా ఉండే ఈ కాలనీల్లో నేటికీ మౌలిక వసతులు లేవన్నారు. నీటి సదుపాయం లేదన్నారు.



## అంతర్వేది పూజలో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు కొందరు పంచారామాల్లో అమలు జరుగుతున్న పూజా విధానాలు, అర్చనలు, అభిషేకాల విధానాలను పరిశీలిస్తున్నారు. సోమవారం ఆయన అంతర్వేదిలో వెలసి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు జరిపించుకున్నారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతిరోజూ వేలాది మంది దర్శనాలకు వస్తున్నారు.అయితే భక్తులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పంచారామాల్లో అమలు జరుగుతున్న పూజా విధానాలతో పాటు పంచభూత లింగాలు వెలసిన తమిళనాడులో క్షేత్రాల్లో పరిస్థితిని సమీక్షించనున్నట్లు వివరించారు.సోమవారం అంతర్వేదిలో పాలకమండలి సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం ఇఓ సత్యనారాయణ చక్కటి ఏర్పాట్లు చేసారు.తరువాత వేదపండితులతో ప్రత్యేకా శీర్వచనాలు అందించారు. ఆయనతోపాటు నందా మెడికల్స్ యజమాని నరసింహారాజు, న్యాయవాది లక్ష్మీపతి, పిఎం, చంద్ర, జోషిశర్మ, బాలాగౌడ్, సునీల్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము కాజేసిన నాయకుడు చంద్రబాబు

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం** గజదొంగ చం ద్రబాబు తన హయాంలో 20 డిస్టిలరీల్లో 14 డిస్టిలరీలకు 1400 కోట్లు పుచ్చుకుని చంద్రం కానుకగా 2016-18లో గవర్నర్స్ చాయిస్, పవర్ స్టార్ 999, లెజెండ్ లాంటి 115 చీప్ లిక్కర్ బ్రాండ్లకి పర్మిషన్లు ఇచ్చాడని, 40 వేల బెల్టు షాపులు నడిపించిన రాక్షస చరిత్ర అతనిదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో జేబులు కొట్టే స్థాయి నుంచి వెన్నుపోట్ల వరకూ ఎదిగి 5లక్షల కోట్లు వెనకేసుకుని హెరిటేజ్‌తో సంపాదించానని కవరింగ్ ఇచ్చుకుంటున్నాడని అన్నారు. సొంత మామని వెన్నుపోటు పొడిచి చంపేసిన హంతకుడు, 5లక్షల కోట్లు ప్రజల సొమ్ము కాజేసినోడు, ఇప్పుడు ఆదాన్ డిస్టలరీస్ మా అరబిందో కుటుంబానిదని ఆరోపిస్తున్నాడని మండిపడ్డారు. అదే నిజమైతే ఫ్రీగా రాసిచ్చేస్తాం ఏ పత్రం మీదైనా సంతకం పెట్టించుకో అంటూ చం ద్రబాబుకు సవాల్ విసిరారు. బాలల ఆరోగ్యం-జగన్ ప్రభుత్వ లక్ష్యం.. నేటి బాలలే రేపటి నవభారత నిర్మాతలని బాలల దినోత్సవం సందర్భంగా ఆయన బాలలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న తరం పిల్లలకు మంచి ఆరోగ్యం, శుభ్రత అందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈమేరకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాఠశాలల ఆధునీకీకరణ చేపట్టి పిల్లల నమోదు గణనీయంగా పెంచిందని, నిరుపేదలకు సైతం ఉన్నత చదువులు అందుబాటులోకి తెచ్చేందుకు అనేక పథకాలు రూపొందించిందని అన్నారు. పిల్లల ఆరోగ్యం ప్రత్యేక దృష్టి సారించి పోషకాహార లోపం లేని సమాజం సృష్టించేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు.

# పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో

## ప్రఖ్యాత కవిపండితులు చింతలపాటి పూర్ణచంద్రరావు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మ కన్నా ఎవ్వరు గొప్ప కాలేరని ప్రఖ్యాత కవిపండితులు చింతలపాటి పూర్ణచంద్రరావు స్పష్టం చేసారు.భాగవతంలో అమ్మా తము ్మడు మన్ను తిన్నాడని బాలరాముడు తల్లి యశోధకు చెప్పిన ఘటనను పద్యరూపంలో వివరిస్తూ ఓ మహత్తర జీవన సందేశాన్ని ఆయన తెలిపారు.యశోద తన బిడ్డ కృష్ణున్ని మందలిస్తూ అతని నోరు తెరవగానే ఏడేడులోకాలను చూసి పరవశించిందన్నారు.అన్ని లోకాలను నోటపట్టిన కృష్ణుడు తనను ఎత్తుకుని,లాలించి,పెంచి పెద్ద చేసిన తల్లి కన్నా ఎంత మాత్రం గొప్పవాడు కాగలడో చెప్పాలన్నారు.తల్లిదండ్రులను గౌరవించడం మంటే సర్వేశ్వరుని అనుగ్రహం నేరుగా పొందడమేనన్నారు.ఎన్టీఆర్ జిల్లాలో అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో రాజకీయ నేతలను, విద్యావంతులను, వైద్యులను, మేథావులను తీర్చిదిద్దిన శతాధికవత్సరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978నాటి పూర్వవిద్యార్థుల సమ్మేళనం"ఁ అరే,ఒరేయ్ అల్లాయి. బల్లాయి " కార్యక్రమంగా జరిగింది.ఈ కార్యక్రమంలో దేశ,విదేశాలు,పలు రాష్ట్రాల నుంచి హాజరైన పూర్వ విద్యార్థులు తమకు చదువులు చెప్పిన ఉపాధ్యాయులకు గురు పూజోత్సవం నిర్వహించారు.వారి దీవెనలను తీసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగునాట కవిపండితునిగా ప్రసిద్ధులైన పూర్ణచంద్రరావు ఉద్వేగం గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను కొట్టినా, తిట్టినా గురుశిష్యుల బంధం అనురాగమయంగానే వర్ధిల్లుతుందన్నారు. ప్రబంధ కావ్యాల్లో అంతర్లీన సందేశం ఎంతో ఉందన్నారు.వినయం,సహనం మనిషికి ముఖ్యమన్నారు.ఎదగడం కన్నా ఒదగడంలో సంస్కారం ఉందన్నారు. కృష్ణ తులాభారంలో పట్టపురాణ అహంకారం లేనందువల్లే భర్తను తులా భారంతో తూయగలిగిందన్నారు.అహంకారంతో ధనంతో కొనుగోలు చేయాలని ప్రయత్నించి సత్యభామ భంగపాటుకు గురైందన్నారు. ఇంగ్లీషు భాషా జ్ఞానం వర్తమాన రోజుల్లో అవసరమైన మాతృభాషను మరువ కూడదన్నారు.



వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ ఫొకాల్డ్

# అగ్రనేతల భేటీకి జి20 వేదిక!

అంతర్జాతీయంగా రెండు దేశాలు ఒకటికి ఒకటి ప్రపంచదేశాలపై ఆధిపత్యం కొనసాగించేపోరుతో ఉంటాయి. రెండుదేశాలు తరచూ ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకోవడం, ఆపై ఎవరికివారు తమ మిత్రదేశాలను మచ్చికచేసుకుని తమ బలప్రదర్శన చేయడం రివాజుగా వస్తోంది. ప్రపంచంలో రెండు అగ్రరాజ్యాలు చైనా, అమెరికాలపరంగా నిత్యం ఏదో ఒక వివాదాస్పద వార్త వింటూనే వస్తున్నాం. సామ్రాజ్య విస్తరణ కాంక్ష ఒకవైపు, ప్రపంచ వాణిజ్య, నదీజలాలపై గుత్తాధిపత్యం సాధనకోసం చైనా నిరంతరం తన పట్టును బిగిస్తూనే ఉంది. అలాగే తీరం వెంబడి ఉన్న చిన్నదేశాలను పెట్టుబడులు, కండబలంతో అదిరించో బెదిరించో తన దారికి తెచ్చుకోవడం చైనాకు రివాజుగా వస్తున్నసంగతి తెలిసిందే. ఇక ఈ రెండుదేశాల సంబంధాలు భిన్నకోణాల్లో ఉంటే ఇపుడు ఈ అగ్రదేశాధినేతలు ఇరువురి భేటీ ప్రపంచదేశాలకు ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇండోనేసియా నగరం బాలిలో జరిగే జి20 దేశాల సమావేశం సందర్భంగా ఇరువురి భేటీ జరిగింది. తైవాన్‌పై సైనికచర్య, దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా ఆధిపత్య ధోరణులు, హాంకాంగ్‌పై అణిచివేత పద్ధతులు, నిర్బంధ వాణిజ్య విధానాలు, స్వయంప్రతిపత్తి ఉన్న తైవాన్‌పై సైనికచర్య, చైనాలోని ఉయ్‌ఘర్ ముస్లింలపై బీజింగ్ పాలకులు అమలు చేస్తున్న ఉక్కుపాదం వంటివి ఇపుడు అమెరికా జిన్‌పింగ్ వద్దప్రస్తావిస్తుందని ఇప్పటికే అంచనాలు వెల్లడి అయ్యాయి. అలాగే ప్రపంచం మొత్తం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ఖండిస్తున్నప్పటికీ పాకిస్థాన్, చైనా, ఇరాన్ వంటి కొన్ని దేశాలు మాత్రమే నిర్లిప్తంగా ఉన్నాయి. తైవాన్‌పై సైనికచర్యను ముందు నుంచీ అమెరికా వ్యతిరేకిస్తోంది. తైవాన్‌కు అండదండలిస్తామని ముందుగానే ప్రకటించడంతోపాటు అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీ పెలోసీ ఆ దేశంలో పర్యటించి మరీ చైనాకు సవాల్ విసిరారు. అలాగే చైనా సైనిక కసరత్తులు, సమీపంలోని సముద్రజలాల్లోకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం వంటివాటిద్వారా తైవాన్‌పై తమకే హక్కులని పేర్కొంటూ వస్తోంది. ట్రంప్ హయాం నుంచి ఇరుదేశాలు ఒకరిపై ఒకరు వాణిజ్య సుంకాలు విధించుకున్నారు. చైనా దిగుమతులను కట్టడిచేసిన అమెరికా చైనా కంపెనీలకు చిప్‌ల సరఫరాను కూడా పరిమితం చేసింది. దీనితో చైనా ఇపుడు ఇతర దేశాలపై ఆధారపడక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో బైడెన్ జిన్‌పింగ్‌ల భేటీ ఇపుడు ప్రధాన చర్చనీయాంశం అయింది. ఇప్పటివరకూ నేరుగా ఇరుదేశాధినేతలు ముఖాముఖి భేటీ అయిన దాఖలాలు లేవు. కేవలం ఐదారు విడియో కాల్స్ లేదా ఫోన్‌కాల్స్‌తో సంప్రదింపులు మాత్రమే జరిగాయి. ఇరుదేశాల విదేశాంగమంత్రులు మాత్రమే పరస్పరం తమతమ అభిప్రాయాలు, తమ వైరుధ్యాలను పంచుకోవడం జరిగింది. కొవిడ్ మహమ్మారి ఆవిర్భావం చైనానుంచే జరగడంతో చైనాపై ప్రపంచదేశాలను ఏకం చేసేందుకు ఆనాడు ట్రంప్ చేసిన ప్రయోగం మెజార్టీ దేశాల్లో సానుకూలత కనిపించింది. అయితే చైనా తరచూ నిర్వహిస్తున్న ఆక్రమణలు, తన అండదండలున్న దేశాల్లో ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదుల నిషేధిత జాబితాలపరంగా కూడా మోకాలడ్డుతుండటం అగ్రరాజ్యాలకు ససేమిరా నచ్చడంలేదు. మధ్యంతర ఎన్నికల్లో తన పట్టును పెంచుకున్న బైడెన్, మూడోసారి అధ్యక్షుడిగా పగ్గాలు చేతబట్టిన జిన్‌పింగ్‌ల భేటీగడచిన 11 ఏళ్లలో ఈ హోదాలో ఇదే మొదటిసారి. ఇరుదేశాలమధ్య సామరస్యపూర్వక వాతావరణం ఏర్పడుతుందా? చర్చల ద్వారా ఇరుదేశాల్లో నెలకొన్న వైరుధ్యాలకు ముగింపు లభిస్తుందా అన్నది కూడా సందేహమే. ఇండోనేసియాలోని బాలినగరంలో జి20 దేశాధినేతల శిఖరాగ్రసదస్సు జరుగుతున్న నేపథ్యంలో ఇపుడు ప్రత్యేకించి బైడెన్ జిన్‌పింగ్‌ల భేటీయేప్రపంచదేశాలకు ఉత్కంఠ రేపుతోంది. ఆర్థికంగాను, వాణిజ్యపరంగాను, మానవ హక్కుల పరంగాను, రక్షణరంగం, భద్రతా పరంగా ఇరుదేశాలమధ్య ఎంతో అగాథం నెలకొంది. ఇరుదేశాల సంబంధాలు ట్రంప్ హయాంనుంచి మరింతగా దెబ్బతిన్నాయి. చైనా అనుసరిస్తున్న వైఖరి ఎంతమాత్రం సమర్థనీయం కాదంటూ అమెరికా ప్రతినిధులు పదేపదే తమ నిరసనల రూపంలోను, అభిప్రాయాలపరంగాను స్పష్టం చేస్తూ వచ్చారు. అన్నింటికంటే తైవాన్ ఇపుడు రెండు దేశాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. తైవాన్ తమ భూభాగమేనని, ఎప్పటికైనా తమ పరిధిలోకి తీసుకుంటామని, అవసరమైతే సైనిక చర్య తప్పదని చైనా హెచ్చరించింది కూడా. అక్కడితో ఆగకుండా తైవాన్ గగన స్థలంలోకి యుద్ధవిమానాలను లెక్కకుమించి పంపించి విన్యాసాలు చేసింది. తైవాన్‌ను మరింతగా భయపెట్టేందుకు వీలుగా పరిసరాల్లోని సముద్రజలాల్లోకి క్షిపణి ప్రయోగాలు చేయడం కూడా అమెరికాకు అసలు నచ్చలేదు. అలాగే పొరుగుననే ఉన్న ఉత్తరకొరియా కూడా అణుక్షిపణుల ప్రయోగాలు పరీక్షలపై చైనా నోరుమెదపకపోవడం కూడా శ్వేతసౌధం పాలకులకే కాదు ఇతర అగ్రరాజ్యాలకు కూడా సుతరాము నచ్చడంలేదు. ఉత్తరకొరియా అనుసరిస్తున్న ఏకపక్ష పోకడలపైనా విస్తృత చర్చలు జరిపేందుకు ఇపుడు జి20 సదస్సు కూడా వేదిక అవుతోంది. ఈ పరిణామాలన్నీ చైనా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇస్తున్న తోడ్పాటువల్లనే జరుగుతున్నాయన్న భావన అమెరికా పెద్దలకు లేకపోలేదు. వీటన్నింటికిచెక్‌పెట్టేందుకే అన్నట్లు జి20 సదస్సు సందర్భంగా ఇరువురుఅగ్రనేతలు భేటీ అయ్యారు. తొలిసారి జరిగిన ఈ భేటీలో విస్తృత స్థాయి చర్చలుజరక్కపోయినా విడతలవారీగా అయినా కొనసాగితే ఈ రెండుదేశాలమధ్య నెలకొనే సుహృద్భావ సంబంధాలు ప్రపంచ దేశాలకు మేలుచేస్తాయని ఖచ్చితంగా చెప్పగలం. ఆ దిశగా ఇతర దేశాలు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిరుపేదల కష్టాలనుచూసి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

మంచి మాట సులువైన కర్తవ్యం వంటిది. చెడు పలుకకుండా ఉండడానికి మూల్యం లేని మౌనం చాలు.



టిలోట్సన్

## ప్రజావాక్కు



### ప్రకృతిని నాశనం చేస్తున్నారు

మైనింగ్ పేరుతో దేశం, రాష్ట్రంలో గుట్టలప్రాంతాలను యధేచ్ఛగా తవ్వడం పర్యావరణానికి ఎంతో చేటు చేస్తుంది. ప్రకృతి సంపద హరించుకుపోతుంది. తద్వారా వినాశనానికి దారి తీసే అవకాశం ఉంది. పచ్చని ప్రకృతిని కొల్లగొట్టి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. భవిష్యత్తులో గుట్టలు కనిపించకుండాపోయే ప్రమాదం ఉంది. మైనింగ్, రియల్ ఎస్టేట్ పేరుతో వందల ఎకరాలను తవ్వుతూ వెంచర్లు, ప్లాట్లు నిర్మించి భూతల్లిని గుల్ల పొడుస్తున్నారు. వేల సంవత్సరాల నాటి సహజ సంపదను కానరాకుండాచేస్తున్నారు. వన్యప్రాణుల జీవన విధానానికి ఆటంకం కలిగిస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### చిట్‌ఫండ్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీనెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాతకూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసే వారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పశు సంపదను కాపాడండి

రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో పశువులకు లంపివైరస్ వ్యాధి విజృంభిస్తోంది. వైరస్‌సోకి పశువులు నడవలేని స్థితికి చేరుకుంటున్నాయి. శరీరంపై మొదట చిన్న బొబ్బలు ఏర్పడి, తర్వాత రంధ్రాలు ఏర్పడి పుండ్లుగా మారుగుతున్నాయి. పశు వైద్యాధికారులు టీకాలు వేసినా అదుపులోకి రావడం లేదు. చాలా చోట్ల పశువులు ముఖ్యంగా దూడలు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి ఈ వ్యాధిపై రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక టీకాలు వేసి పశు సంపదను కాపాడాలి.

-తూలురు, రమణారావు, విజయనగరం జిల్లా

### రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ?

ప్రధాని రాష్ట్రపర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా కేంద్రంతో సంబంధాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అయితే విభజన హామీల అమలు విషయం పక్కన బెడితే, రాష్ట్రప్రజలందరూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. పాలకవైకాపా కూడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇప్పటికే ప్రకటించినా కేంద్రం ప్రైవేటీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోతుంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటీకరణ చేయబోమని చెప్పిన ప్రధాని అందుకు విరుద్ధంగా విశాఖఉక్కును ప్రైవేటీకరించాలని నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ ప్రమాణాలను పాటించడమే. కేంద్ర పాలకుల తీరు, దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్న విషయంమరోసారి స్పష్టమైంది. అయినా ముఖ్యమంత్రి విశాఖ ఉక్కు విషయం ప్రస్తావించకపోవడం వారి బలహీనతకు అద్దం పడుతున్నది. కేంద్రం వైఖరితో రాష్ట్ర పాలకులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేసిన మేలు చెప్పండి?

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని ముఖ్యమంత్రి అంటుంటే ఉత్తరాంధ్ర ప్రయోజనాలే ముఖ్యం అని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారు. ఇంతకాలం అధికారంలో ఉన్నారు. అసలు ప్రజలకు కానీ మీ మీ ప్రాంతాల్లో కానీ మీరు చేసిన మేలు ఏమిటో చెప్పగలరా? గతంలో ఉత్తరాంధ్రకు వోక్స్‌వాగన్ పరిశ్రమవస్తే, మీ నిర్వాకంతో వేరే రాష్ట్రానికి తరలిపోయింది. మరో వెనుకబడిన ప్రాంతం రాయలసీమలో ఉక్కు కర్మాగారం అతీగతీ లేదు. ప్రతిష్టాత్మక కియా కార్ల పరిశ్రమకు అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు వచ్చేవి. అధికార దురహంకారంతో వాటిని రాష్ట్రానికి రాకుండా చేశారు. మీ దుందుడుకు, అసంబద్ధ అవినీతిఆలోచనలతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపుకన్నెత్తి చూసే పరిస్థితి లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల ఆధునీకరణకు నాడు నేడు తీసుకొచ్చింది. అలాగే నాడునేడు కార్యక్రమాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, లైబ్రరీలు, గ్రామవార్డు కార్యాలయాలు, పోస్టాఫీసులు, రైల్వేస్టేషన్‌లు, కాలేజీలు, బస్‌స్టాండ్‌లు, కోర్టులు, ఇతర పాడుబడిన చారిత్రక కట్టడాలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేసి ఆధునీకరించాలి.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'మాదక' మరణాలను అరికట్టలేమా?

**ఇది అంతర్జాతీయ సంస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. దీనివలన యువత చెడు అలవాట్లకు దూరంగాఉండి, తమ తోటివారితో సఖ్యతగా మెలుగుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార మంత్రిత్వశాఖల సమన్వయంతో గ్రామీణ స్థాయిలో వివిధ కళారూపాల ద్వారా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చాలి. అప్పుడే సమాజం. చైతన్యవంతమై, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటారు. చికిత్స కంటే నివారణ మేలు. దీన్ని అందరూ పాటించాలి. అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. బానిస బతుకు నుండి విముక్తి పొంది ఉజ్వల భవిష్యత్తుకై పయనిస్తారు.**

మాదకద్రవ్యాలు చాలా ప్రమాదకరం. ప్రపంచంలో 15 ఏళ్ల నుండి 70 ఏళ్ల వయస్సుగల వారిలో 30 కోట్ల మంది గత నాలుగేళ్ల నుంచి ఒక్కసారైనా ఏదోఒక మాదకద్రవ్యాన్ని ఉపయోగించిన వారేనన్నది ఐక్యరాజ్యసమితి అంచనాలో వ్యక్తమైన అంశం. ఇప్పుడు యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్. డ్రగ్స్ చెరలో యువత విపరీతంగా డ్రగ్స్ తీసుకొని బానిసై తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారు. డ్రగ్స్ అంటే శరీరాన్ని మత్తులో ముంచే పదార్థాలను మాద్రక ద్రవ్యాలు అంటారు. వాడుక భాషలో డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. ఆరోగ్యానికి చేటు తెచ్చే ఈ పదార్థాలను రోజూ సేవించడం వలన అది అలవాటుగా మారుతుంది. నల్లమందు, కొకైన్, హెరాయిన్, డెమోరాల్, డార్వోన్, మార్ఫిన్, మేథాడోన్, వికోడిన్, ఆక్సీకోన్టిన్, చరస్, హ్యాష్ ఆయిల్, ఎల్.ఎస్.డి వంటి వాటితో పాటు డ్రగ్స్ అనేక రూపాల్లో ఉంటాయి. మనదేశంలోని చట్టం ప్రకారం గంజాయి కూడా మాదకద్రవ్యంగానే పరిగణించబడుతుంది. మత్తుని తీసుకొనే ప్రారంభ దశలో దానికి బానిస అయ్యే ఉద్దేశం ఎవరికీ ఉండదు. కౌమార దశలో ఉన్న పిల్లలు, యువత ప్రతి దానినీ ధిక్కార ధోరణితోనే చూస్తారు. ఎదుగుతున్న వయసులో వారి మనస్తత్వం అలాగే ఉంటుంది. ఈ క్రమం వాళ్ల డ్రగ్స్ తీసుకోవడం గొప్ప సాహసంగా భావిస్తారు. ముఖ్యంగా స్నేహితుల ద్వారా ఈ విష వలయంలోకి లాగబడతారు. ఆయాచితంగా వచ్చిపడే డబ్బు, వారంతపు వేడుకలు, వ్యాపారంలో నష్టాలు, భార్యభర్తల మధ్య గొడవల వలన వచ్చే చికాకులు మొదలైన వాటితో పెద్దవారు ఈ కూపంలోకి దిగుతారు. ధూమపానం, మద్యపానం వంటివి కూడా డ్రగ్స్ ఉచ్చులోకి లాగుతాయి. ఏదో సరదాగానో, తాత్కాలికంగానో ప్రారంభం అయిన ఈ దురలవాటు దీర్ఘకాలిక జాడ్యంగా మారుతుంది. ఒకసారి ఈ ఊబిలోకి దిగిన వాళ్లు బయటపడటం కష్టసాధ్యమే. వ్యసనంగా మత్తుపదార్థాలను విరివిగా తీసుకోవడం వలన మెదడులో ఉత్పత్తిఅయ్యే రసాయనిక ప్రభావాల వలన, అదే మత్తును మళ్లీ మళ్లీ కోరుకొంటారు. వీరి మెదడు ఆ మత్తుకి కండిషనింగ్ అయి బానిసగా మారిపోతుంది. ప్రపంచ జనాభాలో సుమారు పదిశాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలై ఉన్నారు. ప్రతియేటా రూ.200 నుంచి రూ.300 కోట్ల మాదకద్రవ్యాల వ్యాపారం జరుగుతున్నదని ఐరాస పేర్కొంది. మాదకద్రవ్యాల వ్యాపారం వల్ల సంపాదిస్తున్న డబ్బు ఆసియా, ఆఫ్రికా దేశాలలో తిరుగుబాట్లకు, ఉగ్రవాద కార్యకలాపాలకు ఉపయోగించబడుతున్నదని, అంతర్జాతీయ మాదకద్రవ్యాలనియంత్రణ సంస్థ వెల్లడించింది. అఫ్ఘానిస్థాన్‌లో 'పాపి' (నల్లమందు) బాగా పండిస్తారు. దీనివల్ల వచ్చే డబ్బుతో తాలిబాన్ మొదలైన ఉగ్రవాదులు బలపడుతున్నారు. పాక్ గూఢచార సంస్థ పాకిస్థాన్ సైన్యం, మాఫియా ఏకమై మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్నాయి. మనదేశంలో సుమారు 15కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలైనారు. కొకైన్ వ్యాపారం భారత్‌లోనూ బాగా సాగుతున్నది. కొకైన్ ఒక్క గ్రాము సుమారు ఇరవైవేల రూపాయల ధర ఉంటుందని సమాచారం. మనదేశంలో యేడాదికి 200 కిలోల కొకైన్ వినియోగిస్తున్నారని తెలుస్తున్నది. గతేడాది డ్రగ్స్ వినియోగం పెరిగినట్టు, నగరాలలో, పట్టణాలలో ముఠాలుగా ఏర్పడి కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తూ అనేక మంది పట్టుబడిన ఉదాంతాలున్నాయి. ఈ డ్రగ్స్ రాకెట్‌లో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మత్తులో ముంచెత్తే డ్రగ్స్



టీనేజ్ కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. వీటి బారిన పడిన వారు ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగానే గడుపుతూ మృత్యువుకు చేరువవుతారు. డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతుంటారని, సన్నిహితులకు దూరంగా గడుపుతారని, కోపం, సీరియస్‌గా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని వైద్యులు చెబుతున్నారు. డ్రగ్స్‌లో కూడా అనేక రకాలుంటాయి. ముక్కుద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజక్షన్ రూపంలో తీసుకునేవి, పొగ పీల్చేవి. గతంలో మన రాష్ట్రంలో గంజాయిని పండించిన వారు ఆర్థికంగా ఎదిగారు. ఏజెన్సీ ప్రాంతాలు, గుట్టల ప్రదేశాలలో గంజాయిని అంతర పంటగా వేసేవారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో గంజాయి పంట రాష్ట్రంనుండి తుడిచి పెట్టుకుపోయింది. అనేకమంది సిగరెట్లలో గంజాయిని పెట్టుకుని దమ్ముకొట్టేవారు. ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెబుతున్నా డ్రగ్స్ దందాలో యువత భాగస్వాములవుతున్నారని నిఘావర్గాలు హెచ్చరిస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలలో చాపకింద నీరులా డ్రగ్స్ వ్యాపారం విస్తరిస్తున్నది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి. కాలేజీలలో, పాఠశాలల్లో వారిప్రవర్తన ఎలా ఉంటుందో ఆరా తీయాలి. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా సిగరెట్లు, బీడీలు తాగేవారి సంఖ్య అధికంగా ఉన్నది. వీటి అమ్మకాల మాటున డ్రగ్స్, మత్తు పదార్థాల విక్రయాలు పెరుగుతున్నాయి. 1985లో మన భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రిపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్ని చేసింది. దీనిప్రకారం మాదకద్రవ్యాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు కనీసం పదేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోను 1986 మార్చి 17న ఏర్పాటు చేశారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ వెల్లడించిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్ కారణంగా 1.05 లక్షల మంది మరణిస్తే 2015 నాటికి ఈ సంఖ్య 1.68 లక్షలకు చేరుకుంది. ఇప్పుడు రెండు లక్షలకుపైగా దాటింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 28.4 కోట్ల మంది నిషిద్ధ మాదకద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారని 2020లోనే తెలిపారు. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ విడుదలచేసిన గణాంకాలు చెబుతున్నాయి. మెడికల్ ట్రీట్మెంట్ తీసుకోవడానికి వచ్చేవారిలో కేవలం 10 శాతం మాత్రమే మనసా, వాచా, కర్మణా ఈ వ్యసనం నుండి బయటపడాలని దృఢమైన నిశ్చయంతో ఉంటారు. వీరికి శాస్త్రీయంగా వైద్యం అందిస్తే ఆ రొంపి నుండి బయటపడి కొత్త నాణెమువలే మెరుస్తూ నూతన జీవితానికి తెరతీస్తారు. ట్రీట్మెంట్‌కు వచ్చే మిగిలిన తొంభై శాతం మంది మాత్రం మానసికంగా చికిత్సకు సంసిద్ధులు కారు. వారికి తల్లిదండ్రులు బలవంతంగా ట్రీట్మెంట్ ఇప్పిస్తారు. ఈ సందర్భాల్లో ఎటువంటి ట్రీట్మెంట్ అయినా సత్ఫలితాలను ఇవ్వలేదు. ఎంతటి అధునాతనమైన కారు ఉన్నప్పటికీ ఆ కారు పరుగులీడటానికి రహదారి కావల్సిందేగా. అలాగే వ్యసనం నుండి విముక్తికి ట్రీట్మెంట్ సజావుగా సాగాలంటే రోగి మానసిక సన్నద్ధత అతి ప్రధానమైన అంశం. డిఅడిక్షను ట్రీట్మెంట్ కోసం శాస్త్రీయమైన వైద్యాన్నే ఆశ్రయించాలి. నాటు విధానాలకు వెళితే చేతులారా మరింత చేటు చేసుకొన్నట్లయివుతుంది. ఇది అంతర్జాతీయ సంస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. దీనివలన యువత చెడు అలవాట్లకు దూరంగాఉండి, తమ తోటివారితో సఖ్యతగా మెలుగుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార మంత్రిత్వశాఖల సమన్వయంతో గ్రామీణస్థాయిలో వివిధకళారూపాల ద్వారామాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చాలి. అప్పుడే సమాజం. చైతన్యవంతమై, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటారు. చికిత్సకంటే నివారణ మేలు. దీన్ని అందరూ పాటించాలి. అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. బానిస బతుకు నుండి విముక్తి పొంది ఉజ్వల భవిష్యత్తుకై పయనిస్తారు. ●

మోటె చిరంజీవి

# పేదరిక నిర్మూలనే ప్రపంచానికి పెద్ద సవాల్

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు, వాతావరణ మార్పుల వలన 2030నాటికి ప్రపంచవ్యాప్తంగా 100మిలియన్ల జనాభా కడు పేదరికంలోకి జారుకుంటుందని, సుమారు 200 మంది నిరాశ్రయులయ్యే అవకాశం ఉందని 'ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.యన్.డి.పి) పేర్కొంది. అక్టోబర్ 17 ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో పేదరికం, ఆకలి, పోషకాహారలోపం మరింత విజృంభిస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని యు.ఎన్.డి.పి మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2022రిపోర్ట్, ఆక్స్‌ఫర్డ్ పావర్టీ డెవలప్మెంట్ ఇనిషియేటివ్ సమర్థించారు. అంతేకాకుండా ఈ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా 111 దేశాలలో 1.2బిలియన్ల మంది బహుముఖ పేదరికంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ప్రపంచంలో పేదవారు ఎక్కువగా సబ్ సహారా ప్రాంతంలో, ఆఫ్రికా ప్రాంతంలో సుమారు 579 మిలియన్లు, సౌత్ ఆసియాలో 385 మిలియన్ల మంది ఉన్నారు. 84 శాతం పేదలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. రోజుకు 1.9 అనగా 2అమెరికా డాలర్లు లోపు సంపాదన ఆధారంగా ఈ పేదరికాన్ని అంచనా వేశారు. ప్రపంచంలో కొవిడ్ వలన, యుద్ధాలు, దాడులు, ఘర్షణల వలన ఈ పేదరికం మరింత విజృంభిస్తుంది. పలు దేశాల్లో ప్రభుత్వాలు పేదరికం నిర్మూలన కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. దీంతో కొంతమేర పేదరికం తగ్గించగలిగారు. ఇక మనదేశంలో గత 15సంవత్సరాల కాలంలో సుమారు 415మిలియన్ల జనా భాను పేదరికం నుంచి బయటపడేటట్లు చేశారు. అయితే కొవిడ్ కాలంలో లాక్‌డౌన్ కర్ఫ్యూలతో మొత్తం పరిస్థితి మారిపోయింది. నేటికీ ఇంకా 229మిలియన్ల జనాభా పేదరికంలోమగ్గుతున్నారు. వీరిలో సుమారు 205 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. 2021 నీతి ఆయోగ్ రిపోర్టు ప్రకారం 25.01 శాతం మంది బహుముఖ పేదరికంతో బాధపడుతున్నారు అని తెలిపింది. 1.4 బిలియన్ల జనాభాలో 32.7శాతం గ్రామీణ ప్రాంతాల్లో 8.81శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి చేయడానికి భారత్ ఇకనైనా పలుచర్యలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్‌కాలంలో సుమారు 163 మిలియన్ల జనాభా పేదరికంలోకి జారుకు న్నారు. వీరిలో సగంమంది సౌత్ ఆసియా ప్రజలే. డిప్రివేషన్, న్యూట్రీషన్ వంట చెరకు, శానిటేషన్, నివాసంవంటి ఐదు అంశాలు ఆధారంగా ఈ పేదరికాన్ని నిర్వచించారు. ఈ పేదలకు కనీసం ఉపాధి, ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత, సేవలు, మౌలిక సదుపాయాలు అందుట లేదు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ ఆర్థికసామాజిక పరిణామాలు, వాతావరణం మార్పులు ముఖ్యంగా మహిళల పరిస్థితి మరింత దిగజారడం దురదృష్టకరం. 2022స్టేట్ ఆఫ్‌ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ రిపోర్టు ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 828 మిలియన్ల జనాభా తీవ్రమైన ఆకలి కోరల్లో చిక్కుకున్నారు. మల్టీ ఏజెన్సీ రిపోర్ట్ 2021 ప్రకారం 2.37మిలియన్ల జనాభాకు సరైన ఆహారం అందుటలేదు. 2017లోనే ఐక్యరాజ్యసమితి 2018- 2027నాటికి ప్రపంచంలో పేదరికం తరిమివేయాలని తీర్మానంచేశారు. అదేవిధంగా 2016-2025 మధ్యకాలంలో పోషకా హారలోపం నివారించాలి అని నిర్ణయించారు. కానీ కరోనావైరస్, ప్రస్తుత రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా, అమెరికా మధ్య కోల్డ్‌వార్, పలుచోట్ల దాడులు, ఘర్షణలు ఈ పేదరికాన్ని మరింతగా పెంచుట ఆందోళన కలిగిస్తోంది. ఇకనైనా ప్రపంచదేశాలు తమతమ దేశాల్లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి. చిన్న, కుటీర పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావాలి. ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలి. స్వయం సమృద్ధి సాధించుటకు మార్గాలు అన్వేషించాలి. విద్య, ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు విడుదల చేస్తూ, ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలి. నిరుద్యోగం నిర్మూలనకు ఉపాధి హామీ పథకాలు, పరిశ్రమలు స్థాపించడా నికి ముందుకు రావాలి. అనుత్పాదక వ్యయాలు తగ్గించాలి. వాస్తవాలు ఆధారంగా పారదర్శకంగా పాలన అందించాలి. రాజకీయ సుస్థిరతకు ప్రాధాన్యత కల్పించాలి. ●


ఐ.ప్రసాదరావు

# గ్రంథాలయాలు జ్ఞానామృత దేవాలయాలు



రమాప్రసాద్ ఆదిభట్ల

గ్రంథాలు అలంకరణ కోసమో, అలంకారం కోసమో పుట్టవు. అలంకరింపబడిన మనీషిగా, మనిషి తయారయ్యేందుకు గ్రంథాలు ఎంతో ఉపయోగపడతాయి. అక్షర రూపం పొందిన సిరా చుక్క. వేలకోట్ల మెదళ్లను కదిలిస్తుందని పెద్దలంటారు. అక్షరం మన భావనా తరంగాలకు ప్రాణం పోసే శక్తివంతమైన ఆయుధం. మన ఆలోచనలను ఇతరులు సునాయాసంగా చదవగలిగే సంపూర్ణ దృశ్యరూపానికి ప్రతిరూపం. మనిషి తన ఆలోచనలను ఓ క్రమపద్ధతిన నిక్షిప్తం చేస్తే ఆ ఆకారం పేరు గ్రంథం. మన ఆలోచనలను ఇతరులు చదవగలిగే సాధనం గ్రంథం. గ్రంథం మన ఆలోచనలను మన తర్వాతి కాలంలోనూ ప్రతిఫలింప చేస్తుంది. మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తుంది. గ్రంథానికి వయసనేది ఉండదు. మానవుని వయసు వందేళ్లయితే గ్రంథం వయసు అనంతం. 'పుస్తకం హస్త భూషణం' అన్నారు పెద్దలు. సరస్వతీ స్వరూపం పుస్తకం. జ్ఞానానికి ప్రతిరూపం పుస్తకం. విజ్ఞానదీపం, జ్ఞానభాండాగారం పుస్తకం. వెలుగుల మార్గం వెలుతురు పయనం పుస్తకం. వెలుతురు పిట్టపుస్తకం. వెలుగుల గుట్ట పుస్తకం. పుస్తకం జ్ఞానమార్గాలను మనిషిని నడిపించే దివ్య ఔషధం. నవ్యదివ్య కౌముదీ సమున్నతం పుస్తకం. జాతికి వెలుగులు పంచే మరకతం. వెలుగును జిలుగును పంచే రవి కిరణం పుస్తకం. జగతిని నడిపించే వెలుగుల ఆభరణం పుస్తకం. పుస్తకం జ్ఞానాన్ని అందిస్తుంది. మంచి నడకను నడతను అందిస్తుంది. అందుకే నా జీవితం తెరిచిన పుస్తకం అంటారు. పుస్తకం చింతలు పోయే మార్గం చూపెడుతుంది. చింతనను ప్రోదిచేస్తుంది. చింతనా మార్గంలో జీవితాలను పండేలా చేస్తుంది. మన సనాతన సంస్కృతి, సాంప్రదాయం, ధర్మం, సమున్నతా సౌందర్యం, ఆర్షధర్మం, విలువలు గ్రంథాలలో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి. వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, మన జ్ఞానసంపదా, విజ్ఞాన సర్వస్వమూ అంతా గ్రంథాల రూపంలో మనకి లభ్యమవుతోంది. మొదట్లో గ్రంథాలు ముఖ్యంగా తాటాకు గ్రంథాల రూపంలో నిక్షిప్తం చేయబడ్డాయి. తాళపత్ర, తామ్రపత్ర, బూర్జపత్ర, చర్మపత్ర, ఇత్యాది రూపాల్లో పురాతన గ్రంథాలన్నీ ఆవిష్కృతమై ఉన్నాయి. ఇవి శిథిలావస్థకు వస్తే తిరిగి పునఃలిఖితాలు అవలసి ఉంటుంది. పుస్తకాలు మనుషులను జ్ఞానమూర్తులను చేస్తాయి. వెలుగుల పథంలో నడిపిస్తాయి. జీవితాలకు మార్గనిర్దేశనం చేస్తాయి. నిన్న నీ, నేటినీ రేపునీ అనుసంధానం చేస్తాయి. భారతీయసంస్కృతిని చాటిచెప్పే శక్తివంతమైనమాధ్యమం గ్రంథం. వేదాలు, అరణ్యాలు, బ్రాహ్మణకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఉపపురాణాలు, ప్రస్థానపత్రాలు, ఇతిహాసాలు, ప్రబంధాలు, కావ్యాలు, మతగ్రంథాలు, సాహిత్యగ్రంథాలు, ఇతర



విద్యావైజ్ఞానిక గ్రంథాలు, భారతీయ సంస్కృతిని చాటేఉద్గ్రంథాలు, మనో వికాసగ్రంథాలు, ముద్రణా యంత్రాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత గ్రంథాలుగా విస్తృతంగా మనకు అందుబాటులోకి వచ్చాయి. భారతదేశానికి ఏదేశమూ సాటిరాదనే సత్యం ప్రపంచం మొత్తానికి తెలిసింది. 'చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కో' అని అన్నారు కందుకూరి వీరేశలింగంపంతులు. ఇంతటి విశిష్టతగల పుస్తకం గురించి మహాత్మాగాంధీ గారు ఇలా అన్నారు. ఒక కోటి రూపాయలు మీకు దొరికితే మీరు ఏం చేస్తారని మహాత్మాగాంధీ గారిని అడిగితే ఒక గ్రంథాలయాన్ని కట్టిస్తాను అన్నారు. పుస్తకం గొప్పదనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు. ఆ పుస్తకం మనలో కలిగించే ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది అంటారు మరో సందర్భంలో మహాత్మాగాంధీ. ఎవరూ లేని ఒక దీవిలో మిమ్మల్ని ఒంటరిగా వదిలేస్తే మీరేమి చేస్తారని నెహ్రూ గారిని అడిగితే, పుస్తకాలతో ఆనందంగా గడిపి, రెట్టింపు సంతోషంతో తిరిగి వస్తాను అన్నారు. ఇక్కడొక పుస్తకాల పురుగు శాశ్వత నిద్రలోఉన్నాడని నా సమాధిపైన మరిచిపోకుండా రాయండి అని కోరుకున్నారు ఫ్రెడ్రంట్ రసెల్ మహాశయుడు. మానవుడు సృష్టించిన వాటిలో గొప్పది ఏది అని అడిగినప్పుడు కొంచెం కూడా ఆలోచించకుండా 'పుస్తకం' అని చెప్పారు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. తుపాకీ కంటే పెద్ద ఆయుధం పుస్తకం అని అన్నారు లెనిన్. ఒక పిల్లవాడికి మీరు ఇవ్వాల్సిన గొప్ప బహుమతి ఏది అని అడిగితే పుస్తకం అని అన్నారు విన్స్టెన్ చర్చిల్. చాలా గొప్ప యుద్ధ ఆయుధాలు ఏవని అడిగినప్పుడు 'పుస్తకాలు' అని బదులిచ్చేరు మార్టిన్ లూథర్ కింగ్. ఉరివేసే క్షణం ముందు వరకు పుస్తక పఠనం చేసేరు భగత్‌సింగ్. పుస్తకం మనిషిని మేధావిని చేసే మనోనేత్రం. అద్భుతాలు సృష్టించే మహాద్వీపం పుస్తకం. పుస్తకం మనిషిని మహోన్నత శిఖరాలకు చేర్చేసాధనం. ప్రముఖులు ఎందరికో వెలుగులు ఇచ్చినవి, వారి జీవితాలను వెలుగులమయం చేసినవీ గ్రంథాలే. భౌతికాన్ని ఆధ్యాత్మికంలో అన్వయం చేస్తూ అనుసంధానం చేసేవి, అన్వయం చేస్తూ అవసరమైన శక్తిని అందించేవి పుస్తకాలే. పుస్తకపఠనం గొప్పవ్యాపకం. మంచివ్యసనం. జ్ఞానసముపార్జనకు ఓ మార్గం. పుస్తక పఠనాసక్తి పెంచడం కోసం ప్రతియేటా నిర్వహించే పుస్తక మహోత్సవాల పాత్రఎంతోగొప్పది. గ్రంథాలయ పితామహుడుగా పేరు గాంచిన అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించి గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో సేవ చేసేరు. 1911లో రామమోహన గ్రంథాలయాన్ని అయ్యంకి వెంకట రమణయ్య విజయవాడలో స్థాపించేరు. 1914లో మొదటి గ్రంథాలయ సభలు విజయవాడలో జరిగాయి. ఈ సభలకు చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించేరు. గ్రంథాలయాల ఉద్యమానికి త్రిమూర్తులనబడే అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరు నాగభూషణం గార్లు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన కృషిఎనలేనిది. వెలగా వెంకటప్పయ్య చేసిన కృషి కూడా మరువలేనిది. అదే సమయంలో ప్రత్యేక నిధులిచ్చి, గ్రంథాలయసంస్థలను నెలకొల్పి గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్న కృషి కూడా అభినందనీయమే. గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే సంప్రదాయం భారత్‌లో 1968లో ప్రారంభమైంది. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు. సరస్వతీ దేవి పవిత్ర చరణార విందాలు. జాతిని జాగృతపరిచే చైతన్యనందనాలు. దేశానికి దశను దిశను నిర్దేశించే మహిమోన్నత సాధనాలు. ●

# ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను పున:సమీక్షించాలి: ఆర్.కృష్ణయ్య




విజయవాడ, నవంబరు 14, ప్రభాతవార్త : ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయంటూ సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులిచ్చిన తీర్పుపై 11 మందితో ఉన్న రాజ్యాంగ ధర్మాసనం మాత్రమే విచారణ చేయవలసి ఉందని వెంటనే పునఃసమీక్షించి తీర్పు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘ జాతీయ అద్యక్షులుఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నగరానికి వచ్చిన ఆయనను విమానాశ్రయంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనరు బోను దుర్గా నరేష్ స్వాగతించారు. ఆ క్రమంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అగ్రకులాల్లోని పేదలకు ఆర్థికపరమైన స్కీములు పెట్టి అభివృద్ధి చేయాలి తప్ప విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదని, ఆర్థిక అభివృద్ధి పథకం అంతకంటే కాదని స్పష్టం చేశారు. ప్రజా స్వామ్యంలో ప్రతి కులానికి తమతమ జనాబా ప్రకారం విద్య, ఉద్యోగ, అధికార పదవుల్లో వాటా ఇవ్వాలని కోరారు. 15% జనాబా ఉండి 80% పదవులు పొందుతున్న, దేశ సంపదలో 90% కలిగియున్న ఓసిలకు రిజర్వేషన్లు అవసరమా అని ప్రశ్నించారు. విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని, ఈడబ్ల్యుఎస్‌పై ఇచ్చిన తీర్పును బెంచ్ విచారణ చేయాలని, దానికోసం తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పలువురు బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయండి

## 'వికాస'కు వీసి రాజశేఖర్ సూచన

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,నవంబరు14, ప్రభాతవార్త: వర్సిటీ బోధనేతర ఉద్యోగ సంఘం (వికాస) నూతన కార్యవర్గం సోమవారం వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వీసి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఉద్యోగులకు తమవంతు సహకారం అందిస్తానన్నారు. వికాస నూతన అధ్యక్షుడు టి. అనీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎన్.ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు బి.నర్సారెడ్డి, రెడ్డి ప్రకాశరావు, కోశాధికారి ఆనంద్‌కుమార్, కార్యవర్గ సభ్యులు టంకశాల వెంకటేశ్వర్లు, వనమా రవిబాబు, ఎ.గోపాలకృష్ణ, షేక్ బషీర్ అహ్మద్, ఆర్.చిట్టిబాబు, జి.శ్రీను, ఎం.వెంకటరమణ, భాస్కరరెడ తదితరులు పాల్గొన్నారు.

# 'స్పందన' ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

**గుంటూరు, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను సత్వరమే హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిఅధికారులకు సూచించారు..సోమవారం కలెక్టరేట్‌లోనిఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ లలిత భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 153 మంది అర్జీదారులు స్పందనలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ,సమస్యల ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్‌కుమార్, డిపిఒ కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ప్రతిపక్షాలకు రాష్ట్ర అభివృద్ధి కన్పించటం లేదా?: ప్రభుత్వ విప్ పీఆర్కే



మాచర్ల, నవంబరు 14 ప్రబాతవార్తః రాష్ట్రంలో కోట్లాధి రూపాయలతో అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలకు కనబడడం లేదా అని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక బురదజల్లుతున్నారని విమర్శించారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పీఆర్కే విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 30.25 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసిందని, అందులో 21.25 లక్షల గృహాలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ఇళ్ల పట్టాల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 28,554.64 ఎకరాల భూమిని పేదలకు అందించిందన్నారు. రూ. 17,140 కోట్లను ప్రభుత్వం పేదల కోసం ఖర్చు చేసిందని వివరించారు. గత ప్రభుత్వం ఏనాడైనా పేదలకు సెంటు భూమిని ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు పొందిన దాదాపు 31 మంది పేదలకు అన్యాయం చేసేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. వందల కోట్ల రూపాయలతో ఇళ్ల నిర్మాణాలు జరుగుతుంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. 600కు పైగా హామీలిచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఏం చేశారంటూ విమర్శించారు. చంద్రబాబు కోసం పవన్ కల్యాణ్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే పీఆర్కే ఆరోపించారు. చంద్రబాబును ఎందుకు పవన్ కల్యాణ్ సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు అనీ న్ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సోషల్ ఆడిట్‌కైనా, దేనికైనా వైసీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం వలన జరిగే మేలును ఇంటింటికి తిరిగి వివరించి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా చేస్తున్న కుట్రలను తిప్పికొడతామని అన్నారు.

# అమరావతి వార్త



సోమవారం రెవెన్యూ కళ్యాణ మండపలంలో బాలల దినోత్సవ వేడుకలు, అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్స వాల్లో ఇటీవల యోగాలో పతకాలు సాధించిన విశ్వనాధరెడ్డి, మాథ్స్ ఒలింపియాడ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన లక్ష్మిని అభినందించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# లక్ష్యంతో విద్యనభ్యసించి ఉన్నత స్థితికి ఎదగాలి

## - బాలల దినోత్సవ సభలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవీఎస్‌బిజీ పార్థసారధి

గుంటూరు, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: బాలలు లక్ష్యం ఏర్పరచుకుని చక్కగా చదువుకుని ఇష్టమైన రంగంలో ఉన్నత స్థితికి ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి అన్నారు. సోమవారం రెవెన్యూ కళ్యాణ మండపలంలో బాలల దినోత్సవ వేడుకలు, అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్స వాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి, జిల్లా కలెక్టర్







ఎం. వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళిగిరిధర్ పాల్గొన్నారు... ఈసందర్భంగా జరిగిన సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి మాట్లాడుతూ, బాలలు ఎపుడూ సంతోషంగా ఉండాలని , చదువుని నిర్లక్ష్యం చేయరాదన్నారు.. సెల్‌ఫోన్‌కు బానిస కారాదన్నారు. పెద్దలు, తల్లిదండ్రుల మాట వినాలన్నారు. చిన్న వయసులోనే వివాహాలు చేసుకోరాదన్నారు.. సంరక్షణ అవసరమైన బాలల పట్ల బాలల సంక్షేమ సమితివారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ,గురువులు, తల్లిదండ్రులు నిర్దేశించిన మార్గదర్శకంలో పిలలు క్రమశిక్షణతో కష్టపడి చదివితే వారోత్స వాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించటం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.జడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టీనా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ ప్రసంగించారు ఈసందర్భంగా యోగాలో హక్కులపై రూపొందించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమీల రాణి, గుడ్‌షఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ డియాన్, బచపన్ బచావో ఆందోళన్



జీవితాంతం ఆనందంగా ఉంటారన్నారు.. విద్య ఒక్కటే అభివృది చెందటానికి మార్గమని, పిల్లలు శ్రద్ధగా చదువు వాలన్నారు. రాజ్యాంగం బాలల పరిరక్షణ కోసం అములు చేస్తున్న చట్టాలపై ప్రచారం కోసం ప్రతి ఏటా బాలల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల పతకాలు సాధించిన విశ్వనాధరెడ్డి, మాథ్స్ ఒలింపియాడ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన లక్ష్మిలను ఘనంగా అభినందించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం బాలల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతిరావు, క్రాఫ్ పీడీ పి.ఫ్రాన్సిస్ తంబి, బాలల పరిరక్షణ అధికారిణి దుర్గా, ఎంఇఒ ఖుద్దూస్, బాలల హక్కుల పరిరక్షణ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# వివిఐటిలో ముగిసిన బాలోత్సవ్-2022

పెదకాకానిరూరల్,నవబంర్14,ప్రభాతవార్త: వివిఐటికళాశాలలో బాలోత్సవ్2022 పేరుకు తగ్గట్టుగా పండగా వాతావరణంలగా జరిగిందని ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు.విద్యార్థులందరూ కార్యక్రమంలో పాల్గొని ప్రదర్శనలను అందించటం.అనందం కలిగించిదని తెలిపారు.అంధ్రప్రదేశ్ నుండి ఎంత మంది విద్యార్థులు ఈ బాలఉత్స వంలో పాల్గొన్నారు దానికి సమానస్థాయిలో తెలంగాణ నుండి కూడా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.బాలోత్సవ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగాఎపి ఎన్నార్టీ



విద్యార్థులనుద్దేశించి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రెసిడెంట్ మేడపాటి వెంకట్,బొప్ప వెంకటాద్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ చదువులు ర్యాంకులు అంటూ పోటీపడే విద్యార్థులకు ఓ అటవిడుపు వారిలో ఒత్తిడిని తగ్గించేలా ఈసాంస్కృతిక ఉత్సవాలు సాగాయని అన్నారు. ప్రపంచ తెలుగుబాలల పండుగ పేరుకు తగ్గట్టుగా అన్లైన్ విదానాన్ని ఎంచుకొని ప్రపంచంలో తెలుగుబాలలందరినీ ఏకంచేసి బాలోత్సవంలో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారని. బాలోత్సవ్ నందు విజేతలగా నిలిచిన విద్యారులకు మేడపాటి వెంకట్ బహుమతులను అందజేశారు.

# పుస్తకపఠనాన్ని అలవర్చుకోవాలి

## గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం సభలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు, నవంబరు 14, ప్రభాతవార్తః విద్యార్థి స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. నగరంలోని అరండల్‌పేట జిల్లా గ్రంథాలయసంస్థలో 55వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలు సోమవారం ప్రారంభమైనాయి. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచే ్చశారు. తొలుత జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని సూచించారు. పుస్తక పఠనం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని వివరించారు. పుస్తకంలో ఒక అంశానికి సంబంధించి లోతైన విశ్లేషణ దొరుకుతుందని చెప్పారు. పిల్లలు పుస్తక పఠనం చేసేవిధంగా తల్లిదండ్రులు అలవాటు చేయాలన్నారు. విశిష్ఠ అతిధి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా మనో వికాసాన్ని పొంది తమలోని సృజనాత్మకతను వెలికితీయవచ్చునని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాని ్న విద్యార్థులు, నిరుద్యోగులు, పాఠకుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిచేసినట్లు చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పుస్తకం మంచి స్నేహితుని వలే జీవితంలో ఉన్నత శిఖరాలను చేర్చుతుందని వివరించారు. కార్యక్రమంలో సెయింట్ ఇగ్నేషియస్ స్కూల్ ప్రిన్సిపల్ జి.మరియరాణి, మిర్చియార్డు డైరెక్టర్ జయకుమారి, గ్రంథాలయ ఉప గ్రంథపాలకులు కె.ఝాన్సీ లక్ష్మి, సీనియర్ సహాయకులు ఎం.సీతారామయ్య, నాగిరెడ్డి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల దేశ సేవలను విద్యార్థులు మరువరాదు'



గుంటూరు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త : తక్కెళ్ళపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.హెచ్ఎ జిఎం శ్రీనివాసరెడ్డి,సిబ్బంది మరియు పిసీ సభ్యులు, డిబిఎస్పై,ఎస్ఎఆర్డిఎస్ సభ్యురాలు నళిని,రాజకుమార్, ఆర్. రాజకుమారి మరియు సిబార్ డాక్టర్ల సమక్షంలో వివిధ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులకు అవగాహన మరియు ప్రేరణ ప్రసంగాలు నిర్వహించారు.

**'గీతాంజలి'లో...**రామిరెడ్డినగర్ ఏటి అగ్రహారం లో గీతాంజలి హైస్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకల ఘనంగా నిర్వహించామని స్కూల్ డైరెక్టర్ షేక్ హుసే ్నన్ తెలిపారు.ముందుగా పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా



# బాలల దినోత్సవంలో చిన్నారుల సందడి

పాఠశాల ఆవరణలో వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షేక్ షంషాద్ భాను,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**'దేశాభ్యున్నతిలో నెహ్రూపాత్ర ఎనలేనిది'**



ఎన్‌జిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో నవంబర్ 14బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి,తదితర ఉపాధ్యాయులందరూ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రముఖ సైకాలజిస్ట్ కృష్ణభరత్, బాల మేధావులైన గణితంలో శతావధాని చిరంజీవి చిర్రా అనఘా లక్ష్మి,యోగాలో వరల్డ్ ఛాంపియన్ చిర్రా విశ్వనాథ్‌రెడ్డి మరియు వారి తల్లిదండ్రులను సత్కరించారు.

# బాలల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే శ్రీదేవి



తుళ్లూరు, నవంబర్14, ప్రభాతవార్తః బాలల హక్కులు, వారి సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా తుళ్లూరు మండల పరిధిలోని మందడం ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేశారు. చిన్నారులకు పలు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ బాలల చట్టాలు సమర్థవంతంగా అమలయ్యేలా చేశామని, సీఎం జగన్ నాయకత్వంలో నడుస్తున్న ఈ రాష్ట్రంలో బాలల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించిన కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అనంతరం గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా గ్రామంలోని గ్రంధాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంధాలయాలకు ప్రాధాన్యత ఎక్కువ అన్నారు. మన చరిత్ర, సంప్రదాయాలను భావితరాలకు గ్రంధాలయాలు అందిస్తాయన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీసాయి వాసవి విద్యాసంస్థలు

**కొల్లూరు, నవంబరు 14, ప్రభాతవార్త:** క్రమ శిక్షణతో కూడిన విద్యను కొల్లూరు శ్రీ సాయి విద్యాసంస్థలు అందించటం అభినందనీయమని రా ష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక శ్రీ సాయి వాసవి విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ విద్యే కాకుండా



సాంస్కృతిక కార్యక్రమాలు , క్రీడలపై ఆసక్తి చూపటం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థ అనేక మంది విద్యార్థులకు ఉన్నత చదువులు చెప్పటం హర్షణీయమన్నారు. ఈ పాఠశాల విద్యాబోధనకు ఎక్కువ సమయం కేటాయించి మంచి ఫలితాలు సాధించటానికి కృషి చేసిన డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావును మంత్రి అభినందించారు. దాతల సహకారంతో 10 తరగతిలో 585 మార్కులు వచ్చిన వి రేవతికి రూ.25వేల నగదును, సౌమ్యకి రూ.15వేలు నగదును మంత్రి నాగార్జున అందజేశారు. అలాగే కొల్లూరులోని వివిక ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌నందు, శ్రీ చైతన్య విద్యావిహార్‌నందుకూడా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ ఎ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సత్యనారాయణరావు, ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, మాజీ వ్యాయామ ఉపాధ్యాయుడు గుమ్మడి రామ్మోహనరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యేమినేనివారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

**చెరుకుపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆరుంబాక పంచాయితీ యేమినేనివారిపాలెంలో ఇంటింటికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ప్రభుత్వం అందిస్తున్న పధకాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పధకాలు అందే విధంగా వాలంటీర్లు అధికారులు మరింతగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి మత్తి దివాకరరత్న ప్రసాద్, జడ్‌పిటిసి మర్రివాడ పావని, గ్రామపంచాయితీ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు నాయకులు వెంకటేశ్వరరెడ్డి, బండారురామారావు, రవికిరణ్, ఫైనం రంగారెడ్డి, డి వెంకటేశ్వరరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలు

**రేవల్లె, నవంబరు14, ప్రభాతవార్త:** గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని మున్సిపల్ కమీషనర్ విజయసారధి అన్నారు. సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, గ్రంథాలయాలలోని పుస్తకాలు చదవటం వల్ల



అనేక విషయాలు తెలుస్తాయని తద్వారా జ్ఞానం పెంపొందించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి , తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**కొల్లూరు, నవంబరు 14, ప్రభాతవార్త:** కొల్లూరు శాఖా గ్రంథాలయంనందు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి వై రాంబాబు తెలిపారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు పాల్గొని వారోత్సవాలను ప్రారంభించారు. వైస్ ఎంపిపి మురాల రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జడ్‌పిటిసి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. వైస్ ఎంపిపి మాట్లాడుతూ ప్రతిరోజూ విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి దినపత్రికలు, పోటీ పుస్తకాలు చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. గ్రంథాలయాలను



ఉపయోగించుకుని ఐఎఎస్, ఐపిఎస్‌లుగా ఉన్నతమైన ఉద్యోగాలు ఉన్నతమైన పదవులు అధిరోహించాలన్నారు. గ్రంథాలయ అధికారి రాంబాబు మాట్లాడుతూ ఈ వారం రోజులు నిర్వహించే పోటీ పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని వారోత్సవాలను జయప్రదం చేయాలని, గ్రంథాలయాల ఉపయోగాలు వివరించారు. వైసిపి నాయకులు కమ్మెల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండదండలు అందిస్తాం

## - మహిళా కోఆర్డినేటర్ పార్వతీనాయుడు

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** కార్యకర్తలకు అండదండలు అందించేందుకు జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆ పార్టీ మహిళా కోఆర్డినేటర్ బోని పార్వతీనాయుడు అన్నారు. జనసేన వీర మహిళ కొమ్మూరి కీర్తనకు ఆరోగ్యం సరిగాలేకపోవడంతో పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన పార్టీకి సేవలందించే కార్యకర్తలను పార్టీ వదులుకోదన్నారు. రానున్న కాలంలో



పార్టీని బలోపేతం చేసి జనసేనాని పవన్ కళ్యాన్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కీర్తన త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పార్వతీనాయుడు వెంట నాయకులు అప్పారావు, సుబ్రహ్మణ్యం, యేసయ్య, శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధతో చదివితేనే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రద్ధతో చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీషు మీడియం స్కూలులో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా




పాల్గొని ప్రసంగించారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. చదువు యొక్క ప్రాధాన్యతను వివరించారు. కష్టపడి, ఇష్టపడి చవాలని మంచి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, పాఠశాల డైరెక్టర్ పిడి థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# సంస్కృతీ సంప్రదాయాలను బ్రతికిస్తున్న ఘనత పరంపరదే

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను బ్రతికిస్తున్న ఘనత పరంపర సంస్థకే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో పరంపర సంస్థ ఆధ్వర్యంలో గుడి సంబరాలు





కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక చింతనను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతదేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుంచి సంగీతం, సాహిత్యం, నాట్యం ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకొన్నాయన్నారు. ఆధ్యాత్మిక పరంగాను, సామాజికపరంగాను ప్రయోజనాన్ని చేకూర్చి భగవంతుని సన్నిధికి చేర్చే శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగపడుతున్నాయన్నారు. పరిశ్రమలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీత మాట్లాడుతూ భారతీయ ప్రాచీన లలితా కళావైభవానికి తిరిగి పూర్వవైభం తెచ్చేందుకు పరంపర సంస్థ కృషి చేయడం, అందులో ప్రభుత్వం తరపున తాము భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. లలిత కళల ద్వారా విజ్ఞానాన్ని వినోదాన్ని, వికాసాని, ఆధ్యాత్మిక చింతనను పొందవచ్చున్నారు. భారతీయ ప్రాచీన లలిత కళలకు పూర్వవైభవం కల్పించేందుకు మన గుడి సంబరాలు పేరిట కళాకారులు చేస్తున్న నాట్యరీతులు ఆహుతులను విశేషంగా ఆకట్టుకోవడంతోపాటు ఆలోచనను రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ బొంతు మహేశ్వరరెడ్డి, ఇరిగేషన్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి నారాయణరావు, అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మామ), వైకాపా నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, సర్పంచి భవనం వంశీరెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలి

## -షాదీఖానా కబ్జా కానివ్వం -మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** వివిధ పార్టీలకు చెందిన ముస్లీం నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం భావ్యం కాదని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ సూచించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. అబ్దుల్ కలాం షాదీఖానా విషయంలో తనపై దుష్ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు. షాదీఖానాను అంజుమన్ కమిటీకి అప్పగిస్తే పేద ముస్లీంల అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీవారు లిఖిత పూర్వకంగా అర్జీ ఇచ్చినట్లు చెప్పారు. అప్పటి వరకు కూడా షాదీఖానా ఎవరు నిర్వహిస్తున్న సంగతి కూడా తనకు తెలియదన్నారు. అంజుమన్ కమిటి అంజేసిన అర్జీపై షాదీఖానా వివరాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. షాదీఖానాను నడుపుతున్న షేక్ షర్మిల,ఇనయితుల్లాను షాదీఖానా మీకు అప్పగించినట్లు ఏవైనా ఆధారాలుంటే చూపించాలని కోరడం జరిగిందన్నారు. అందుకు వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గత నెల 17వ తేదీన



షాదీఖానాను మునిసిపాలిటీ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుండి మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. స్వాధీనం చేసుకొన్నాక ఇప్పటి వరకు 14 వివాహాలు జరిగినట్లు చెప్పారు. సంబంధితుల వద్ద నుంచి మునిసిపాలిటీకి రూ.3వేలు, శానిటేషన్‌కు రూ.3వేలు చొప్పు చలానాలు కట్టించుకోవడం జరిగిందన్నారు. తాము స్వాధీనం చేసుకోకముందు షాదీఖానా నిర్వహిస్తున్నవారు ఒక్కో వివాహానికి రూ.8వేల నుంచి 9వేలు వివిధ ఖర్చుల కింద వసూలు చేసినట్లు తమ విచారణలో తేలిందన్నారు. షాదీఖానాను స్వాధీనం చేసుకొన్నాక కొంత మంది ముస్లీం పెద్దలు వచ్చి తమతో మాట్లాడి షాదీఖానా ముస్లీం కమిటీకి అందజేయాలని కోరారని, అయితే వారిని లిఖిత పూర్వకంగా అర్జీ ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు. అయితే ఇంత వరకు ఎవరూ కూడా అర్జీని అందజేయలేదన్నారు. షాదీఖానా విషయంలో మునిసిపాటిటీకి సబంధం లేదని, ఎమ్మార్వోకు సంబంధం అని చెప్తూ ముస్లీం నాయకులు తహశీల్దార్‌కు అర్జీలు ఇచ్చారన్నారు. ఎమ్మార్వో దగ్గర వున్న తాళం తాను లాక్కొన్నట్లు కూడా కొంతమంది ఆరోపించారన్నారు. ముస్లీం నాయకులు ఆరోపణలు చేసినట్లు తనకు ఎక్కడా ఎవరూ డబ్బులు ఇవ్వలేదని, తాను ఎమ్మార్వో చేతులోనుంచి తాళం లాక్కోలేదని కమిషనర్ స్పష్టం చేశారు. ముస్లీం నాయకులు ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. షాదీఖానా విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు నిర్ణయం మేరకు నడుచుకోవడం జరుగుతుందన్నారు.

# కమిషనర్ కబ్జా నుంచి షాదీఖానాను విడిపించాలి

## - ముస్లీం నాయకులు స్పందనకు వినతి

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** మునిసిపల్ కమిషనర్ కబ్జాలోని ఎపిజె అబ్దుల్ కలాం షాదీఖానా మరియు ఉర్దూ ఘర్‌ను తక్షణమే విడిపించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణం, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన పేద ముస్లీం మైనార్టీలు వివాహ శుభకార్యాలు జరుపుకొనేందుకు, చిన్నపాటి సమావేశాలు ఏర్పాటు చేసుకొనేందుకు ఏర్పాటు చేసిన షాదీఖానాను కమిషనర్



కబ్జాచేశారని పేర్కొన్నారు. ముస్లీం మైనార్టీ సంఘాలు, రాజకీయ ప్రమేయం లేకుండా ఐక్యంగా సంబంధిత ప్రభుత్వ శాఖల ముస్లీం మైనార్టీ కార్పోరేషన్ అప్పటి ఎంపి డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు, పంచాయితీరాజ్‌శాఖల ప్రమేయంతో నిధులు సేకరించి నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. నామమాత్రపు ఫీజు వసూలు చేసుకొంటూ మైనార్టీలను నడుపుకొంటున్నామన్నారు. ప్రస్తుత మునిసిపల్ కమిషనర్ షాదీఖానా తాళాలు తహశీల్దార్ వద్ద నుంచి లాకొ ్కని ఆమె వద్ద ఉంచుకొని బలవంతంగా ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ షాదీఖానాలో కార్యక్రమం చేయాలంటే రూ.6వేలు చెల్లించాలని లేకపోతే సంవత్సరానికి రూ.1.50లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నట్లు అర్జీలో పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని షాదీఖాను తమ కమిటికి అప్పగించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసినవారిలోఆంధ్ర ముస్లీంలీగ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రహమాన్ మురాది మౌలానా, ముస్లీం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు షేక్ మెమన్‌బాషా, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఫైజుల్లాఖాన్, షేక్ వాహిదుల్లా, మొల్లా కరీమ్, జనసేన పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా, షేక్ కాలేషావలి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై అవగాహన అవసరం

## - తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్



**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలుపై సంబంధిత సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన విఆర్వోలు, విఏఏలు, వాలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో సిబ్బంది ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. మండలంలో బ్రాహ్మణకోడూరు, సీతారామపురం, పెదపాలెం, కొండముది,దొప్పలపూడి, మునిపల్లె, పచ్చలతాడిపర్రు, చింతలపూడి, ఆరెమండ, పొన్నూరు అర్బన్‌లోని రైతు భరోసా కేంద్రాలలో డిసెంబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ధాన్యం విక్రయించే రైతులకు సంబంధించిన పంట నమోదు, ఈకెవైసి చేయించుకొని ఉండాలన్నారు. ఎగ్రేడు రకం ధాన్యం 75కిలోలు రూ.1545, క్వింటా బస్తా రూ.2060, సాధారణ రకం 75కిలోల బస్తా రూ. 1530 చొప్పున కొనుగోలు చేస్తారన్నారు. 17శాతం లోపల తేమ ఉండాలన్నారు. తాలు ఒకశాతం, రంగుమారిన, పురుగుల పట్టిన, ముడతపడడం ఆరుశాతం లోపల ఉండాలన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తే ఫలితాలను సాధించడం సులభమవుతుందన్నారు. సమావేశంలో సిఎస్‌డిటి భువనేశ్వరి, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అనుపమ తదితరులు సూచనలు చేశారు.

# ఆధునిక భారతదేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బిజెపి

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో అగ్రనాయకునిగా పోరాటాన్ని నడిపి, బ్రిటీష్ విధానాలను వ్యతిరేకించి అత్యధిక కాలం జైలు జీవితాన్ని గడిపి స్వాతంత్ర్యానంతరం దీక్షా దక్షతలతో దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకొన్న ఘనత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకే చెల్లుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాస



రావు అన్నారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ నేడు పాలన చేస్తున్న బిజెపి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కంకణం కట్టుకొందన్నారు. బిజెపి కొన్నేళ్ళుగా నెహ్రూ ప్రాభవాన్ని తగ్గించాలని కోట్లు వెదజల్లి అసత్యాలను ప్రచారం చేస్తున్నారన్నారు. నెహ్రూ లేనిదే భారతావని లేదని, బిజెపి ఎన్ని కుట్రలు చేసినా సత్యాన్ని ఈ దేశ ప్రజల నుంచి వేరుచేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండలనేని కోటయ్య, షేక్ గౌస్, ఫణి, భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే బిఎస్పీ అజెండా

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కారం, రేషన్ మాఫియాను అరికట్టించి, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇచ్చే విధంగా బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి తెలిపారు. పాత పొన్నూరు కమ్యూనిటీ హాలులో జరిగిన సమావేశంలో ఆయన



మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. పార్టీ విధి విధానాలను పల్లె పల్లెకు తిరిగి ప్రజలకు తెలియజేయాలన్నారు. రాజ్యాధికారం రావాలంటే తప్పకుండా మన ఓటు మనం వేసుకొనే విధంగా ఆలోచన చేయాలన్నారు. పేదలందరికీ రేషన్ అందించే విధంగా అధికారులు చొరవ తీసుకొనేందుకు వారిపై ఒత్తిడి పెంచాలన్నారు. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా అక్రమంగా ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి, తెలుపు రేషన్‌కార్డు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ తదితరాలను పొందుతున్నారన్నారు. ఇలాంటి అన్ని అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎపి, తెలంగాణా రాష్ట్రాల కన్వీనర్ ఎల్.వందనము, జిల్లా అధ్యక్షుడు బొంత నాగేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాటి కిషోర్,పొన్నూరు, బాపట్ల అధ్యక్షులు చుక్క కిషోర్‌కుమార్, కాగిత కోటేశ్వరరావు,జె. నిరీక్షణరావు, పి.జాన్సన్ తదితురులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యా సంస్థలకే ర్యాంకింగ్

## - శస్త్ర యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ టీఆర్ నీలకంటన్


**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో ఉన్నత విద్యను అందిస్తూ, పరిశోధనలను ప్రోత్సహించే విద్యాసంస్థలకే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లభిస్తుందని తమిళనాడులోని కలసలింగం, శస్త్ర యూనివర్సిటీల మాజీ ప్రొఫెసర్ టీఆర్ నీలకంటన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని



వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏ వే టు ప్రొసీడ్ అండ్ సెల్ఫ్ ఎవాల్యూషన్ ఆఫ్‌ద ఇనిస్టిట్యూషన్ అనే అంశంపై వన్-డే జాతీయస్థాయి వర్క్‌షాపును నిర్వహించారు. ప్రొఫెసర్ టీఆర్ నీలకంటన్ మాట్లాడుతూ ఐదు విభాగాల్లో(1.టీచింగ్, లెర్నింగ్ అండ్ రీసోర్సెస్, 2.రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, 3.గ్రాడ్యుయేషన్ అవుట్‌కమ్స్ 4.అవుట్‌రీచ్ అండ్ ఇన్‌క్లుసివిటీ, 5.పర్సప్షన్) ఉత్తమంగా నిలిచే విద్యా సంస్థలకే మెరుగైన ర్యాంకింగ్ లభిస్తుందన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ రావాలంటే ప్రొఫెసర్లు విద్యార్థులకు ఏ విధిమైన క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలి? విద్యార్థులు, అధ్యాపకులను పరిశోధనల వైపుకు ఎలా ప్రోత్సహించాలి? అందుకు వారిని ఎలా గైడ్ చేయాలి? ఎటువంటి సౌకర్యాలను కల్పించాలనే విషయాలను ప్రొఫెసర్లు వివరించారు. ఏ విద్యాసంస్థ అయితే క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించి, ఎక్కువ పరిశోధనలను ప్రోత్సహిస్తుందో వారికి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లభించే అవకాశాలు మెండుగా ఉంటాయని వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయావిభాగాల డీన్లు, అధిపతులు, ఐక్యూఎసీ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితేనే ఉత్తమ మార్కులు

**పొన్నూరు, నవంబర్ 14,ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివితే ఉత్తమ మార్కులు సాధించవచ్చని ఎన్ఎస్‌టి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు సూచించారు. స్థానిక సాయినగర్‌లోని స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్క రించుకొని పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన 15మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు



ఇష్టంతో చదివితే మంచి పరిజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కష్టతరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెడితే సులువుగా అర్థమవుతాయన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను, ఆలోచనలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల చేష్టలపై దృష్టి సారించాలన్నారు. మండల పరిధిలో అత్యధిక ఉత్తీర్ణతాశాతం తమ పాఠశాల సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి, పురోభివృద్ధికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'అవగాహన' లో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** ఆధునిక భారత నిర్మాత,దార ్శనికుడైన జవహర్‌లాల్ నెహ్రు లౌకికవాదిగా,మానవతావాదిగా ప్రజాస్వామ్యవాదిగా దేశచరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ 17ఏళ్ళపాటు దేశప్రధానిగా ఉండి దేశ సమగ్రాభివృద్ధికి,లౌకికతత్వంతో సోషలిస్టు భావజాలంతో దేశం ముందుకువెళ ్ళటానికి విశేషంగా కృషిచేశారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పంచవర ్ష ప్రణాళికలను అనేకమంది ఆర్థికవేత్తల సహకారంతో రూపకల్పన చేసి ప్రణాళికబద్ధ అభివృద్ధికి కృషిచేసిన నెహ్రు రాజకీయాల కతీతంగా అన్నీ పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండేవాడన్నారు. అధ్యాపకులు వెంకటరావు, అంజిరెడ్డి,బాలసుబ్రహ్మణ్మం,తదితరులు ప్రసంగించారు.

# శాఖా గ్రంథాలయంలో బాలల దినోత్సవం

**పెదనందిపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త :**

జాతీయ గ్రంధాలయ 55వ వారోత్సవాల సందర్భంగా పెదనందిపాడు శాఖా గ్రంధాలయంలో సోమవారం గ్రంధాలయ వార్షికోత్సవాలను గ్రామ సర్పంచ్ దాసరి పద్మారావు,ఎంపిపి హెప్సీబా లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎంపిపి హెప్సిబా మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తికి,విద్యావ్యాప్తిని ప్రజల్లో ఐక్యతను పెంపొందించడానికి గ్రంధాలయాలు ప్రముఖపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.గ్రామ సర్పంచ్ పద్మారావు మాట్లడతూ నేటి యువత సెల్ ఫోన్లు,ఇంటర్నెట్ కు బానిసలు కాకుండా గ్రంధాయాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పాల్గొన్నారు. గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గేరా మోహన్‌రావు,విశ్రాంత ఉద్యోగులు గారపాటి రమేష్,సాయిబాబు,గేరా గణేష్,మంజుల, వెంకటేశ్వర్లు,వంశీ, రమేష్, రవీంద్ర, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్య జాగ్రత్తలతోనే సమిష్టి రక్షణ'

**గుంటూరు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త :**

చిన్నపాటి ఆరోగ్య జాగ్రత్తలు పాటించటం ద్వారా సమిష్టిగా శరీరానికి రక్షణ లభిస ్తుందని ప్రజలకు ఆరోగ్యసేవా కార్యక్రమాల ద్వారా మరింతగా అవగాహన పర్చుడానికి కార్యాచరణ రూపొందించినట్లు ప్రిస్టిన్ కేర్ సహ వ్యవస ్థపకులు హర్ సిమర్ బిర్‌సింగ్ తెలిపారు.ప్రిస్టిన్‌కేర్ ఆరోగ్య సేవా సంస్థ అందిస్తున్న సేవలను మరింతగా విస్తరించటానికి ప్రణాళికలను రూపొందించామని అన్నారు.సంస్థ శస్త్ర చికిత్స కేంద్రాలు దక్షిణ భారతదేశంలోని ప్రముఖ నగరాలకు విస ్తరించి ఉన్నాయని అన్నారు.విజయవాడలో ప్రముఖ రీతిలో పనిచేస్తుందని పేర్కొన్నారు.దంత వైద్య విభాగానికి సంస్థ సేవలను విస్తరించే ఆలోచనలో ఉన్నట్లు సహ వ్యవస్థాపకులు హర్ సీమర్ బిర్‌సింగ్ పేర్కొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**వినుకొండ, నవంబర్14, ప్రభాతవార్త:**
**స్థానిక గీతాంజలి స్కూల్ లో....** స్థానిక గీతాంజలి స్కూల్ నందు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ వై. శేషగిరిరావు హాజరయ్యారు. చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పి ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఏటా బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నెహ్రూ చిన్న పిల్లలను ఎంతగానో ఇష్టపడేవారన్నారు. బాలలు, విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి భవిష్యత్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



**గీతమ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో....** స్థానిక గీతమ్స్ హై స్కూల్, గీతమ్స్ బ్లూమ్స్ స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జీవిత విశేషాలు గురించి ఆయన దేశానికి చేసిన సేవలు గురించి గొప్పతనం గురించి విద్యార్థుల తెలియజేసి క్రమశిక్షణతో మెలగాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**వైకాపా కార్యాలయంలో .....** నేటి బాలలే రేపటి పౌరులు అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వైకాపా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ భారతీయులకు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. బాలల బంగారు భవిష్యత్‌కు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. విద్యారంగ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక నూతన విధానాలు అమలు చేస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



**పాతనాగిరెడ్డిపాలెం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ...** మండలంలోని పాతనాగిరెడ్డిపాలెం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మునిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన సతీమణి శివలక్ష్మి జేఎంఆర్ ట్రస్ట్ తరుపున పాల్గొన్నారు. విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్టులు, షాట్లు అందజేయడం జరిగింది. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. బాలల దినోత్సవ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రవిబాబు, సిహెచ్ రామకృష్ణ, ఏ. చెంచారావు, కె. రేణుక, పర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# వయ్యకల్లులో గడప-గడపకు మన ప్రభుత్వం

**శావల్యాపురం, నవంబర్14, ప్రభాతవార్త:** మండలంలోని వయ్యకల్లు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామస్తులు, నాయకులు ఘన స్వాగతం పలకగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తమ పాలనలో వినుకొండలో అభివృద్ధి జరగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి వైకాపా ప్రభుత ్వం వందల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రతి పక్ష పార్టీలు చేస్తున ్న విష ప్రచారం నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా కార్తీక మూడో సోమవారం

**నూజెండ్ల, నవంబర్14, ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని పవిత్రమైన మనస్సుతో ఆ పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. పలువురు గ్రామ, మండల స్థాయి ప్రముఖులు, రాజకీయ, వ్యాపారస్తులు, విద్యా వేత్తలు పాల్గొని స్వామినిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# తెదేపా సీనియర్ నేత పోట్ల నాగేశ్వరరావు సేవలు మరువలేనివి
## మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

**ఈపూరు, నవంబర్14, ప్రభాతవార్త:** కొండ్రముట్లపాలెం గ్రామం తెదేపా సీనియర్ నాయకులు స్వర్గీయ పోట్ల నాగేశ్వరరావు మొదటి వర్ధంతి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరైన విగ్రహావిష్కరణ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొండ్రముట్లపాలెం గ్రామం నుంచి బోడెపూడివారిపాలెం వరకు భారీ బైక్ ర్యాలీతో చేరుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. జీ.వీ మాట్లాడుతూ తెదేపా సీనియర్ నాయకులుగా పోట్ల నాగేశ్వరరావు ఎనలేని గుర్తింపు పొంది పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాటం వెంకట కోటేశ్వరరావు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, గన్నమనేని వెంకయ్య, లీగల్‌సెల్ సభ్యులు లాయర్ రామకోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది పోట్లూరి సైదరావు, రైతు కమిటీ అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరావు, సీనియర్ నాయకులు గోరంట్ల హనుమంతరావు, బొల్లాపల్లి మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, యువ నాయకులు నర్రా కిషోర్, మండల ఎస్సీ సెల్ నాయకులు శాంసన్, బిసి సెల్ నాయకులు శ్రీహరి, నాయకులు వేణు, బాలశౌరి, రామయ్య, వీరాంజనేయులు, అంజయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకయ్య, రమేష్, కోటేశ్వరరావు, సతారావు, అంజయ్య, వీరదాసు, అప్పయ్య, రామచంద్రరావు, అంజమరాజు, శ్రీకాంత్, కోటయ్య పాల్గొన్నారు.



# 21న వినుకొండ కొండపై కార్తీక వన సమారాధన మహోత్సవం

**వినుకొండ, నవంబర్14, ప్రభాతవార్త:**
పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని ఈ నెల 21న వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో కార్తీక వన సమారాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. కొండపైకి చేరుకొనేందుకు మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంట అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలతో ఆర్టిసి బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



వన సమారాధాన మహోత్సవంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, మహారుద్రాభిషేకం, మహాచండీయాగం, రుద్రహోమం, పార్వతీ కళ్యాణ మహోత్సవం, కోటి దీపోత్సవం తదితర పుణ్యాదికార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ట్రయిల్‌రన్‌లో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఆర్టిసి బస్స ు ద్వారా కొండపైకి చేరుకొని ఏర్పాట్ల వివరాలు ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గ్రంథాలయ ఆధునీకరణకు రూ.21 లక్షలు

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని సర్దార్ కాసు వెంగళరెడ్డి మెమోరియల్ గ్రంథాలయ ఆధునీకరణకు రూ.21 లక్షలను కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలను విద్యార్థులు పాఠ్యాంశాలను నేర్చుకోవడానికి, జీవనశైలిలో స్థితిగతులను మెరుగుపరచుకునేందుకు వినియోగించుకోవాలన్నారు. ఏ విషయమైనా పూర్తిగా అధ్యయనం చేయడానికి పుస్తకాలే మూలాధారమని తెలిపారు. టెక్నాలజీ మారి డిస్టిలేషన్ రూపంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. గ్రంథాలయ ప్రాధాన్యత తగ్గడం బాధాకరమన్నారు. గ్రంథాలయాలను కూడా డిస్టిలేన్ చేయడం ద్వారా తక్కువ సమయంలోనే ఎక్కువ సమాచారం తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శివశంకర్‌లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# శ్రీవిద్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** శ్రీవిద్య హాస్పటల్ ఆధ్వర్యంలో రోటరీక్లబ్ సాకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగరాజు శ్రీవిద్య మాట్లాడుతూ ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర ్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. సత్తెనపల్లి పట్టణంలో నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. బిపి, షుగర్, పాదాలపై పుండ్లకు వైద్య సేవలు అందించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా షుగర్ వ్యాధి అందరికీ వస్తుందన్నారు. క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు తీసుకోవాలని, భవిష్యత్తులో గుండె, మెదడు, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. 200 మందిని పరీక్షించి మందులు అందించినట్లు డాక్టర్ సింగరాజు విద్య తెలిపారు.



# టిడ్కో గృహాలను అందజేయాలి

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. పట్టణానికి సమీపంలో 1504 గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. గృహాలకు లబ్దిదారులకు అందించకపోవడం వలన వారు ఇబ్బంది పడుతున్నారన్నారు. 80 శాతం పూర్తి చేసుకున్న గృహాలను అధికారపార్టీ నాయకులు ఆక్రమించారని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. గత టిడిపి ప్రభుత్వం పేదల కోసం టిడ్కో గృహాలను నిర్మించిందన్నారు. అనర్హులకు ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం కొందరి పేర్లను తొలగించారని విమర్శించారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.



# పవన్‌కళ్యాణ్ వి దిగజారుడు ఆలోచనలు

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** పవన్‌కళ్యాణ్ వి దిగజారుడు ఆలోచనలు అని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. పట్టణంలోని 5వ వార్డు క్రిష్టియన్‌పాలెంలో ఆయన పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఎందుకు పవన్ ప్రశ్నించలేదన్నారు. 600లకు పైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ఏ ఒక్కటి అమలు చేయకపోతే ఎందుకు నిలదీయలేదన్నారు. జగనన్న ఇళ్ళ నిర్మాణాల ద్వారా ఒక్కో కుటుంబానికి లక్షల రూపాయల ఆస్థిని సిఎం జగన్ సమకూర్చారని తెలిపారు. రాష్ట్రంలో 31 లక్షల కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. 17 వేల జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఐదేళ్ళ టిడిపి పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఎందుకు మాట్లాడలేదన్నారు. ఈ కార ్యక్రమంలో పార్టీ నాయకులు కందుల ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్, మల్లెల అశోక్, కాల్వ రవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో బాలల దితోత్సవ వేడుకలు

**దాచేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:** స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. నెహ్రుజయంతి బాలల దితోత్సవం కూడా సోమవారం రావడంతో పట్టణంలోని మెయిన్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్దులు ఉపాధ్యాయులు బాలల దినోత్సవ వేడుకలు గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రుగారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్దులచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యాక్రమంలో గ్రంథాయాధికారిణి కె.పార్వతి, ఉపాధ్యాయని ఉపాధ్యయులు విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.



# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థినికి గోల్డ్‌మెడల్

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** రా ష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థిని కె.భాగ్యశ్రీ గోల్డ్‌మెడల్ సాధించారు. భాగ్యశ్రీని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, పి.డి.ఈదర ఆదిబాబులు అభినందించారు. ఈ సందర్భంగా నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాపట్లలో ఈ నెల 12,13 తేదీలలో మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భాగ్యశ్రీ పాల్గొందన్నారు. 2022-23 పోటీలలో గుంటూరు జిల్లా జట్టుకి ప్రథమస్థానం లభించిందన్నారు. జిల్లా జట్టులో మంచి ప్రతిభతో భాగ్యశ్రీ గోల్డ్‌మెడల్ సాధించిందని తెలియజేశారు.



# ఎస్పీ స్పందనలో పిడుగురాళ్ళ వివాహితుని ఫిర్యాదు

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** పిడుగురాళ్ళ పట్టణంలోని శ్రీనివాసా కాలనీకి చెందిన కె.మధుబాబు సోమవారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తాను వివాహం ఆడిన వెంకాయమ ్మ అలియాస్ మేరీపై ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో ఏడాదిన్నర క్రితం పిన్నెల్లి గ్రామానికి చెందిన మేరీతో తనకు వివాహం జరిగినట్లు తెలిపారు. అయితే తన భార్యతో పాటు తాను హైదరాబాద్‌లో ఉంటున్నట్లు తెలిపారు. కాగా తన భార్య ఫోన్‌కు సాగర్ అనే యువకుడు పదేపదే ఫోన్ చేస్తూ ఉండేవాడని తెలిపారు. వారిద్దరికీ గతంలోనే పరిచయం ఉందని తెలిపారు. వివాహ నిమిత్తం పిన్నెల్లి గ్రామానికి వెళ్లిన సమయంలో తన భార్యతో సన్నిహితంగా ఉన్న సాగర్‌తో వివాదం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నరసరావుపేట శివారు ప్రాంతంలో తనపై తన భార్య మేరీ, సాగర్, వారి స్నేహితులు దాడి చేశారని, తనకు రక్షణ కల్పించాలని బాధితుడు కె.మధుబాబు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికి తన ఫిర్యాదులో వివరాలు తెలియజేశారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**వెల్దుర్తి, నవంబరు 14 ప్రభాతవార్తః** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని గ్రంథాలయ అధికారిని శాంతిబాయి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తి శాఖా గ్రంథాలయలో 55వ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు విశిష్టతను వివరించారు. గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ త్రివేది, హెచ్ఎం సుబ్రహ్మణ్యరావు, మధుబాబు పాల్గొన్నారు.




# మడేలయ్య స్వామిని దర్శించుకున్న వెంకట్రామిరెడ్డి

**మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్తః** పట్టణంలోని వినాయకుని గుట్ట కాలనీలో గల మడేలయ్య స్వామిని సోమవారం వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయన్ను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

# కేటీఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**మాచర్ల, నవంబరు 14 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ రమణబాబు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమణబాబు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆటల్లో, చదువుల్లో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు, శ్రీధర్ గుప్తా, డైరెక్టర్ హరీష్‌చంద్ర, గౌరీ, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మధ్యవర్తుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

**కారంపూడి, నవంబరు 14 ప్రభాతవార్తః** సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే వైసీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, మధ్యవర్తుల మాటలు విని మోసపోవద్దని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో చర్చించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఒప్పిచర్లలో కొందరు వ్యక్తులు సంక్షేమ పథకాలకు డబ్బులు అడుగుతున్నారన్నారు. ఈబీసీ నేస్తం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని, ఆయా సచివాలయాల్లో ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. అమాయకులను ఆసరాగా చేసుకొని మాయమాటలు చెప్పి కొందరు దళారులు మామూళ్లు ఇవ్వాలని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని లబ్దిదారులుగా గుర్తిస్తామన్నారు. డబ్బులు ఎవరైనా అడిగితే తమ దృష్టికిగానీ, మండల అధికారుల దృష్టికి గానీ తీసుకురావాలన్నారు.



# విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలి

**కారంపూడి, నవంబరు 14 ప్రభాతవార్తః** ప్రతి విద్యార్థి సమాజంలో సృజనాత్మకతను అలవర్చుకొని లక్ష్యాలను అధిగమించాలని బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల వలపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించిన గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ వనపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామాంజనేయులు, ఫాదర్ ఆంతోనిబాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాల ద్వారానే సమాజంలో మార్పులు

**కారంపూడి, నవంబరు 14 ప్రభాతవార్తః** గ్రంథాలయాల ద్వారానే సమాజంలో రూపురేఖలు మారుతాయని జడ్పీ స్కూల్ హెచ్ఎం యాకసిరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని గ్రంథాలయాధికారి వేణుగోపి నిర్వహించారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 133వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని ఎస్టీ బాలుర హాస్టల్ ప్రిన్సిపాల్ శివరామకృష్ణ అన్నారు. విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. నెహ్రూకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలసాహితివేత్త మాన్‌సింగ్‌నాయక్, పోలుశెట్టి రామారావు, మాచర్ల ప్రకాష్‌బాబు, కొమెర వీర్ల, కె మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**దుర్గి, నవంబర్ 14, ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం దుర్గి శాఖ గ్రంథాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి మాచర్ల మెర్సి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండలు, కిశోర్, కోరె కొండలు, పలువురు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**విజయపురిసౌత్, నవంబర్ 14 ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధులు, భారతరత్న, శాంతి దూత, భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని సోమవారం స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే పండుగ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు జరుపుతున్నామన్నారు. నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలన్నారు. ప్రతి ఒక్కరూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూని ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అలాగే ఇస్రో స్థాపించటం విక్రమ్ సారాభాయ్ సతీష్ స్థానం లాంటి సైంటిస్టులను ప్రోత్సహించడం వలన అంతరిక్ష పరిశోధన చేయటం వలనే ఉపగ్రహాల ప్రయోగం బీజం పడిందన్నారు. డిఆర్‌డిఏ లాంటి వాటిని ఏర్పాటు చేయడం వీటి వలన భారతదేశం సైనికపరంగా అత్యంత శక్తివంతమైన దేశంగా తయారైందన్నారు. జలవనరులకు సంబంధిచి హిరాకుడ్ భాక్ర నంగల్ నాగార్జునసాగర్ లాంటి ప్రసిద్ధి చెందిన ప్రాజెక్ట్ నిర్మించడం ఓఎన్జీసి లాంటి పెద్ద పెద్ద సంస్థ ఏర్పాటు చేశారన్నారు. వైద్యరంగంలో ఎయిమ్స్ దేశ వ్యాప్తంగా అనేక వైద్య రీసెర్చ్ లేబరేటరీ ఏర్పాటు చేశారు. భారతదేశం అన్ని రంగాలలో ముందుకు వెళ్ళడం, ప్రధానంగా ఈయన పాత్ర చాలా ఎక్కువ పంచవర్ణ ప్రణాళికలు ఏర్పాటు చేసి భారతదేశానికి అభివృద్ధికి దోహదపడ్డాడు. సోషలిజం భావజ్వాలాలు కలిగి ఉండటం భారత దేశ దౌత్య విధానం చక్కగా కొనసాగించటం మొదలైనవి అని చిన్న పిల్లలంటే నెహ్రూకు చాలా మక్కువ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కళ్లుతిరిగి కిందపడ్డ యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ ఈరో నాగశౌర్య స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. తాజా సమాచారం ప్రకారం నాగశౌర్య షూటింగ్ స్పాట్‌లో కళ్లు తిరిగి పడిపోయారు. ఈపాత్ర కోసం తన బెస్ట్ ఇవ్వటానికి గత 3 రోజులుగా డైట్‌లోఉన్నారు. కళ్లు తిరిఇ పడిపోవటంతో వెంటనే హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. డీహైడ్రేషన్ కు గురయ్యారని, ఆయన ఆరోగ్యంపై ఆందోళన చెందాలిసన పని లేదని వైద్యులుతెలిపారు. మంగళవారం డిశ్చార్జి చేస్తారి తెలిపారు. కాగా రానున్న ఆదివారం బెంగళూరులో నాగశౌర్య, అనుషా శెట్టిల వివాహం జరగనున్న సంగతి తెలిసిందే.

# 'శాసన సభ' లిరికల్ వీడియో


కేజీఎఫ్, కేజీఎఫ్2 చిత్రాలతో సంగీత దర్శకుడిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కె మ్యూజిక్ దర్శకుడు రవిబసుర్, ..ఇపుడు సంగీతం అందిస్తున్న మరో పాన్‌ఇండియా మూవీ 'శాసన సభ'.. ఇంద్రసేన, ఐశ్వర్యరాజ్ జంటగా సీనియర్ నటుడు డాక్టర్‌రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ ,కన్నడ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రానికి వేణు మణికంటి దర్శకుడు.. తులసీరామ్ సాప్పని, షణ్ముగం



సాప్పనిలు సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన ఓ ప్రత్యేక పాటను విడుదల చేశారు. హెబ్బాపటేల్ నటించిన ఈ ఐటమ్‌సాంగ్‌ను ప్రముఖ గాయని మంగ్లీ ఆలపించారు.. ఈచిత్రం విశేషాలను నిర్మాత తెలుపుతూ పాన్‌ఇండియా సినిమాగా రూపొం దుతున్న పొలిటికల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. యూనివర్సల్ కథాంశంతో రూపొందుతున్న ఈచిత్రా నికి రవిబసుర్ అందిస్తున్న సంగీతం, నేపథ్య సంగీతం మెయిన్‌పిల్లర్‌గా ఉంటాయన్నారు. ఆయన్‌తో పనిచేయటం గర్వంగా ఉందన్నారు. హెబ్బాపటేల్ ప్రత్యేక పాట చిత్రంలో ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. ఈ పాటకు మంచి స్పందన వచ్చిందన్నారు. త్వరలోచిత్రం ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు.వచ్చేనెలలో చిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# డివోషనల్ మిస్టీరియస్ థ్రిల్లర్ 'వారాహి'

వారాహి అమ్మవారిని ఏడుశక్తి రూపాల్లో ఒకరిగా కొలుస్తారు. ఏడుగురు దేవతా మాతృమూర్తుల్లో వారాహి ఒకరు. వరాహ స్వామి శక్తి నుంచి ఉద్భవించిన వారాహి అమ్మవారి ఆలయ నేపథ్యంలో సుమంత్ హీరోగా వారాహి చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంతోష్ జాగర్లపూడి.. వీరి కాంబినేషన్లఓగతంలో సుబ్రహ్మణ్యపురం అనేసినిమా రూపొందింది.. ఈసినిమా మంచి విజయం అందుకుంది. ఈనేపథ్యంలో సుమంత్, సంతోష్ జాగర్లపూడి కొత్త చిత్రం వారాహి ఆసక్తి నెలకొల్పుతోంది.. ఈచిత్రాన్ని జీకే మూవీ మేకర్స్ పతాకంపై రమాదేవి నారగాని నిర్మిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో పూజా



కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్‌చేశాను.. డివోషనల్ బేస్డ్ మూవీగా ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలపిఆరు. ఈసందర్భంగా దర్శకుడు సంతోష్ జాగర్లపూడి మాట్లాడుతూ, సప్త మాతృకల్లో ఒకరైన వారాహి అమ్మవారి నేపథ్యంలో డివోషనల్ మిస్టీరియస్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు.. వచ్చేనెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభవుతుందన్నారు.. హీరో సుమంత్ మాట్లాడుతూ, ఈ కథ చెప్పగానే క్లాప్స్ కొట్టానని అన్నారు. భారీఎత్తున ఈసినిమాను చేయబోతున్నామనిఅన్నారు. మా కాంబినేషన్‌లో మరో మంచి చిత్రంగా ఉంటుందన్నారు. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుం దన్నారు. సత్యసాయి శ్రీనివాస్, గెటప్ శ్రీను, కృష్ణచైతన్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈశ్వర్ చంద్ సంగీతం అందిస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# ఎపి04 రామాపురం

ఆర్‌ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్‌వి శివారెడ్డి సమర్పణలో రామ్ జక్కల, అఖల ఆకర్షణ నటీనటులుగా యు హేమారెడ్డి స్వీయదర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈచిత్రానికి సంబంధించిన రెండో లిరికల్ వీడియో పాటను ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజ్‌లో కళాశాల




యాజమాన్యం , విద్యార్థులుకలిసి ఈ పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా యూనిట్ పాల్గొంది.. సినిమా హీరో రామ్ జక్కల మాట్లాడుతూ, ఈసినిమాను ప్రేక్షకులకు ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు యు.హేమారెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమానుచాలా కష్టపడి ఇష్టంతో చేశామని అన్నారు. సినిమాను త్వరలో విడుదల చేస్తున్నామని తెలిపారు. అందరి సపోర్ట్ మా చిత్రబృందానికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నానని అన్నారు.

# విశాల్ గొప్ప విజయం అందుకోవాలి

## -'లాఠీ' ఈవెంట్‌లో విజయేంద్ర ప్రసాద్

మా అబ్బాయి రాజమౌళి మాదిరిలాగే విశాల్ కూడ గొప్ప విజయాన్ని అందుకోవాలని ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ అన్నారు. హీరో విశాల్-రానా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీ లాఠీ టీజర్, ఫస్ట్‌సింగిల్, గ్లింప్స్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విజయేంద్ర ప్రసాద్ మాట్లాడారు. విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వం లో రానాప్రొడక్షన్స్ పై ఈచిత్రం రాబోతోంది.. రమణ, నంద సంయుక్త నిర్మాణంలో భారీగా తెరకెక్కిస్తున్నారు. విశాల్ సరసన సునయన హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 22న విడుదల కానుంది. ఈ పాన్‌ఇండియా మూవీ టీజర్, ఫస్ట్‌సింగిల్, గ్లింప్స్ లాంచింగ్ ఈవెంట్‌ను హైదరాబాద్ జెఆర్సీ కన్వెన్షన్ హాలులో నిర్వహిం చారు. కార్యక్రమంలో హీరో కార్తికేయ, శివబాలాజీ , మధుమిత, అభినయ తదితరులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో పోలీసు డ్రెస్‌లో బైక్‌పై విశాల్ వచ్చిన తీరు ఆకట్టుకుంది. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.. హీరో విశాల్ మాట్లా డుతూ, డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకుఈచిత్రం రాబోతోందని తెలిపారు. నిర్మాతలు చాలాప్యాషన్‌తో ఈసినిమాను తీశారన్నారు. యువన్ శంకర్ రాజా మంచి సంగీతం అందిం చారని అన్నారు. డాక్టర్ పవన్ సినిమాను తెలుగులోపంపిణీ చేస్తున్నారని తెలిపారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, విశాల్



మంచి నటుడని పేర్కొన్నారు, లాఠీ చిత్రం కూడ అద్భుతమైన విజయం అందుకుంటుందని అన్నారు. అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, చాలా మంది అమ్మాయిలు విశాల్‌గారికి ఫ్యాన్‌గా ఉండేవారని అన్నారు. ఆయనతో స్టేజ్ షేర్ చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా కచ్చి తంగా పాన్‌ఇండియాబ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంద న్నారు. థియేటర్‌లోచూడటానికి ఎదురుచూ స్తున్నానని అన్నారు. దర్శకుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఇది యాక్షన్ అడ్వంచర్ సర్వైవల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. ఒక సాధారణ కానిస్టేబుల్ , అతని సాహసాలకు సంబందించిన కథ అన్నారు. విశాల్‌గారు ఈసినిమాకు మెయిన్ పిల్లర్ అని చెప్పారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విశాల్ గారికి ధన్యవాదాలు అన్నారు. నిర్మాత రమణ మాట్లాడుతూ, విశాల్ లాంటి హీరో మా తొలి సినిమా చేయటం ఆనందంగా ఉంద న్నారు లాక్‌డౌన్‌లో లాఠీ కథ విన్నామని, చాలా నచ్చింద న్నారు. ఈ ప్రాజెక్టు చివరకు పాన్‌ఇండియా ప్రాజెక్టుగా మారిందన్నారు. అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులు ఉన్నా యన్నారు. విశాల్‌కు ఈసినిమాతో నేషనల్ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో సునయన, యువన్ శంకర్ రాజా, శివ బాలాజీ, మాటల రచియత రాజేష్

# కాన్ఫిడెంట్‌తో ఉన్నా: గెహ్నా సిప్పి

**సుడిగాలి సుధీర్‌హీరోగా నటిస్తున్న పక్కా మాస్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాలోడు'.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది.. రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రకృతి సమర్పణలో సంస్కృతిఫిలింస్ నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచిచంది. ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ గెహ్నా సిప్పి మీడియాతోమాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

నా ఫొటోలు, వీడియోలు చూసి నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చారు. సోషల్‌మీడియాలో మెసేజ్‌లు పెట్టారు. నేను ముంబైలో ఉండేదాన్ని.. నా పొటోల ద్వారానే నాకు తెలుగు ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చాయి..ఇక్కడకు వచ్చి ఫొటో షూట్లు చేశాను. అలా నాకు ఈ 'గాలోడు' లో సినిమా ఆఫర్ వచ్చింది. గాలోడు అంటే మొదట్లో నాకు అర్థం తెలియదు.. కానీ ఇపుడు నాకుతెలిసింది.. గాలోడు అంటే వేస్ట్ ఫెల్లో అని మా డైరెక్టర్ చెప్పారు. నేను ఇందులోనేను ఓ అమ్మకూచి నాన్న కూచి లాంటి పాత్ర చేశాను.
కాలేజ్ గర్ల్.. క్యూట్ గర్ల్‌గా కన్పిస్తాను.. కరోనా



సమయంలోఎంతో కష్టపడి ఈసినిమాను షూట్ చేశాం.. నను ఈసినిమాకు దగ్గర దగ్గరగా 25 రోజులు పనిచేశాను.. నాకు డైలాగులు చెప్పటంలో అంతా ఇబ్బంది అన్పించ లేదు.సెట్‌లో అందరూ తెలుగు లోనే మాట్లాడేవారు.. నాకు అలా అలవాటైంది.. లడఖ్‌లో షూటింగ్ కాస్త కఠినంగా అనఇపంచింది.అక్కడ ఆక్సిజన్ లెవల్‌కూడ తక్కువుగా ఉండే ది.. ఇది నా రెండో చిత్రం. నాకు రాబోయే అవకావాలు గురించి ఎక్కువగా ఆశించటం లేదు. ఈ సినిమాపై ఎంతో పాజిటివ్‌గా ఉన్నాను.. నేను తెలుగు సినిమాలు చూస్తుం టాను. అందుకే నాకు తెలుగు డైలాగులు చెప్పటం ఈజీ గా మారింది.. డైలాగ్స్ పరంగా నేను ఎక్కువగా ప్రిపేర్ అయ్యే దాన్ని ..డబ్బింగ్ మాత్రం నేను చెప్పలేదు.. సుధీర్ ఎక్కువగా సిగ్గుపడుతుంటాడు. ఆయన చాలా మంచి వ్యక్తి. అందరూ కంఫర్ట బుల్‌గా ఉండేట్టు చూసుకుంటారు.. సీన్స్ గుఇరంచి డైలాగులు గురించి చర్చిస్తుంటారు.. షూటిం గ్ కంటే ముందు జబర్దస్త్ షోను, సుధీర్ స్కిట్సు చూశాను.. నటిగా నను ఎంతో ఇంప్రూవ్ అయ్యాను. ఇలాగే ముందుకు వెళ్లాలని అనుకుం టున్నా ను.. నా జర్నీలో ఏది వస్తే దాన్ని స్వీక రిస్తూ వెళ్తాను. నాకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ఇష్టం. నాకు అది సహజంగానే వచ్చింది.. టౌన్ అండ్ కాలేజ్ గర్ల్,మాస్ అబ్బాయి మధ్య జరిగే లవ్‌స్టోరీనే గాలోడు.. ఇద్దరి మధ్యప్రేమ ఎలా మొదలైంది?..దాని తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనేది కథ.. గాలోడు సినిమా నా జీవితానికి చాలా దగ్గరగా ఉండే పాత్ర నాది.. నాకు సంగీతం ఇష్టం.. ఈసినిమాలో ఐదు పాటలుంటాయి.. నేను మూడు పాటల్లో కన్పి స్తాను. ముందు స్క్రిప్టు బాగుంటే నేను కథకు ఓకే చెబుతాను.. ఆ తర్వాతే టీం గురించి ఆలో చిస్తాను.. కానీ ఓ సినిమాకు ఆ రెండూ ముఖ్యమే.. హీరోల్లో ధనుష్ సార్ అంటే ఇష్టం.. నాగచైతన్య, రామ్‌చరణ్ అంటేచాలా ఇష్టం.. నాని భలే భలేమగాడివోయ్..నితిన్ ఇష్క్ సినిమా ఇలా నాకు చాలా ఇష్టం.. నాకు తెలుగు సినిమాలన్నా, మాస్ స్టెప్పుల్లన్నా ఐటం సాంగ్స్ అన్నా చాలా ఇష్టం.. నేను ఈ సినిమాపై పాజిటివ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు చర్చల దశల్లో ఉన్నాయి..

# 'ఎర్రర్ 500' ట్రైలర్ లాంచ్

మైత్రేయ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై యు.బాలరెడ్డి (ఇన్ఫోసిటీ బిల్డర్స్) నిర్మాగా యువ నటుడు జస్వంత్ పడాల (జెస్సీ), నక్షత్ర త్రినయని ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు సాందీప్ మైత్రమే .ఎన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎర్రర్ 500.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను




ఘనంగా నిర్వహించారు. దర్శకుడు విఎన్ ఆత్రేయ, హీరో ఆకాష్ పూరితో పాటు బిగ్‌బాస్ రవి, సోహెల్, సిరి, కాజోల్,నేహా చౌదరి, అర్జున్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్యమాట్లాడుతూ, ఈచిత్రం జెస్సీకి పర్ఫెక్ట్ యాప్ట్ టైటిల్ అన్నారు. ఒకేసారి మల్టిపుల్ పనులు చేయగలడని అన్నారు. ఈచిత్రం ట్రైలర్ బ్రిలియంట్‌గా ఉందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. జెస్సీ మాట్లాడుతూ, ఈచిత్రం కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశామని తెలిపారు. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందన్నారు. మా నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. యూనిక్ కథతో ఈచిత్రాన్ని రూపొం దించారన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సాందీప్, ఫణికళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'మసూద' భయపెట్టబోతోంది..

మసూద.. ట్రైలర్ వాటే గ్రేట్ ట్రైలర్.. అద్భుతం.. చూస్తుంటే ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమాకు నా పూర్తి మద్దతు ఉంటుందని ప్రముఖ స్టార్ హీరో విజయ్ దేవరకొండ అన్నారు. తాజాగా మసూద ట్రైలర్ విడుదల సమయంలో ఆయన ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే.. ఆయన చెప్పినట్టుగానే ఇపుడీ సినిమా టీమ్‌కు తన సపోర్ట్ అందించారు. చిత్రం టీమ్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. సినిమా విశేషాలనుఅడిగి తెలుసుకున్నారు.. మసూద సినిమాపై తనకున్నప్రేమను తెలిపారు. మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌బ్యానర్‌లో నిర్మాత రాహుల్‌యాదవ్ నక్కా నిర్మించిన మూడోచిత్రమిది.. హారర్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా



పరిచయం అవుతున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అపుడే భయపడాల్సిన అవసరం లేదు.. అసలు భయం ముందుంది.. అంటూ తాజాగా విడుదలైన ఈచిత్రం ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంటోంది.. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, టీమ్‌లోచాలా మంది తనకు తెలుసు అని, హీరో తిరు,నా ఫస్ట్ సినిమా అప్పటి నుంచితెలుసు అన్నారు. ఇపుడ మళ్లీ కొత్త బంచ్‌తో ఈసినిమా చేస్తున్నారని అన్నారు. సాయికిరణ్ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడని అన్నారు. ప్రశాంత్ ఆర్.విహారి సంగీతం అంటేతనకు చాలా ఇష్టమని ఈసినిమా ఈనెల 18న థియేటర్లలోకి వస్తోందన్నారు. ఈసినిమా చాలా ఆసక్తికరంగా ఉండటమే కాకుండా భయపెడుతుందన్నారు. ట్రైలర్ చాలా బాగా నచ్చిందన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తన ఎస్‌విసి బ్యానర్‌ద్వారా విడుదలచేస్తున్నారు.

# 'చెప్పాలని ఉంది' అందరినీ అలరిస్తుంది: ఆర్‌బి చౌదరి

ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొందిన 94వ చిత్రం 'చెప్పాలని ఉంది'.. ఒక మాతృభాష కథ' అనేది ఉప శీర్షిక.. యష్‌పూరి, స్టెఫీ పటేల్ ప్రధాన పాత్రల్లోనటించారు. అరుణ్ భారతి.ఎల్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని వాకాడ అంజన్ కుమార్, యోగేష్‌కుమార్ నిర్మించారు. డిసెంబర్ 9న థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత ఆర్‌బిచౌదరి



మాట్లాడుతూ, చెప్పాలని ఉంది. మా 94వ చిత్రమన్నారు. మా సంస్థ చాలా మంది నటీనటులు, సాంకేతిక నిపుణులను పరిచయం చేసిందన్నారు.ఇపుడు మరో ప్రతిభావంతుడైన టనుడు యష్ పూరిని హీరోగా పరిచయం చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రంయూనిక్ సబ్జెక్ట్‌తో కూడుకుందన్నారు. డబుల్ పాజిటివ్ చూసిన తర్వా యష్ నటన పట్ల చాలా సంతృప్తిగా ఉన్నామన్నారు. తనకు చాలా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. హీరోయిన్‌గా చేసిన స్టెఫీ పటేల్‌కు కూడ మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈచిత్రంతో అరుణ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తున్నామని అన్నారు. వైవిధ్యమైన కథలను తెలుగు ప్రేక్షకులు ఎపుడూ గొప్పగా ఆదరిస్తారని అన్నారు. అందకే ఈచిత్రాన్ని ముందుగా తెలుగులోనే రూపొందించామన్నారు. తెలుగు తర్వాత తమిల్‌తోపాటు మిగతా భాషల్లో రీమేక్ చేస్తామన్నారు.ఈచిత్రం అందరికీ నచ్చుతుందని, హామ్స్ టెక్ ఫిలిమ్స్‌తో కలిసి ఈసినిమా చేశామన్నారు.. విజయ్ చక్కటి మాటలురాశారని, చిత్ర యూనిట్ అందరికీ ఆల్ దిబెస్ట్ అని అన్నారు. యష్ పూరి, స్టెఫీ పటేల్, వాకాడ అప్పారావు, హమ్స్ టెక్ ఫిలిమ్స్ యోగేష్, దర్శకుడు అజయ్ భారతి, మాటల రచియత విజయ్‌చిట్నీడి తదితరులు మాట్లాడారు. ఈచిత్రంతో సత్య, పృధ్వీ, మురళీశర్మ,సునీల్,తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, రఘుబాబు,ఆలీ, సత్యం రాకేష్,నంద కిశోర్, అనంత్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## తుపాకీ సంస్కృతికి అడ్డుకట్ట దిశగా పంజాబ్ ప్రభుత్వం చర్యలు

### హింసను కీర్తించే పాటలపై నిషేధం



**చండీగఢ్:** తుపాకీ సంస్కృతిని కట్టడి చేసేందుకు పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. బహిరంగ ప్రదేశాలు, సామాజిక మాధ్యమాల్లో ఆయుధాల ప్రదర్శనతోపాటు తుపాకీ సంస్కృతి, హింసను కీర్తించే పాటలపై నిషేధం విధించింది. తుపాకీ లైసెన్సుల విషయంలోనూ నిబంధనలను కఠినతరం చేసింది. రాష్ట్రంలో ఇప్పటివరకు జారీ చేసిన అన్ని ఆయుధాల అనుమతులను రానున్న మూడు నెల్లల్లో సమీక్షించాలని ఆదేశించింది. తప్పుడు వ్యక్తులకు ఆయుధ లైసెన్స్ జారీ అయినట్లు తేలితే వెంటనే రద్దు చేస్తారు. తప్పనిసరి కారణాలున్నప్పుడు మాత్రమే జిల్లా కలెక్టర్ అనుమతితో కొత్తగా గన్ లైసెన్సులు మంజూరు చేస్తారు. నిర్దిష్టంగా తుపాకులను వినియోగించడం, వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో వాటిని పేల్చడంలాంటివి శిక్షార్హమైన నేరంగాపరిగణిస్తారు. అక్రమఆయుధాలున్నట్లు సమాచారముంటే ఆకస్మిక తని ఖీలు చేపడతారు. విద్వేష ప్రసంగాలు చేసినవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య, ఇటీవల శివసేన నేత సుధీర్‌సూరి, డేరా సచ్చా సౌదాకు చెందిన పరదీప్‌సింగ్ హత్య..పంజాబ్‌లో తుపాకీ సంస్కృతికి నిదర్శనంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో శాంతి,భద్రతల అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఇటీవలి సంఘటనలకు ప్రతిపక్షాల నుంచి భగవంత్‌సింగ్‌మాన్ ప్రభుత్వం విమర్శలనెదుర్కొంటోంది. తుపాకీ సంస్కృతిని, గూండాయిజాన్ని ప్రోత్సహించే పంజాబీ గాయకులకు గత కొంతకాలంగా ఆదరణ ఉండేది. ఇప్పుడా సంస్కృతికి అడ్డుకట్ట వేసే చర్యలకు ఆప్ ప్రభుత్వం పూనుకుంది. ఆచరణలో ఎలాంటి ఫలితాలను సాధిస్తుందన్నది చూడాలి.

## లంచం ఇవ్వనిదే మా రాష్ట్రంలో ఏ పనీ జరగదు:

### ఉత్తరాఖండ్ మాజీ సిఎం తీరత్‌సింగ్ రావత్



**డెహ్రాడూన్:** తమ రాష్ట్రంలో లంచం ఇవ్వనిదే ఏ పనీ జరగదని ఉత్తరాఖండ్ మాజీ సిఎం తీరత్‌సింగ్ రావత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కూడా ముఖ్యమంత్రిగా పని చేసినందున ఇలాంటివి చెప్పకూడదేమో అంటూనే ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఉత్తరాఖండ్‌లో కమిషన్ ఇవ్వనందుకుండులో ఎలాంటి అనుమానం లేదని తీరత్‌సింగ్ అన్నారు. తమ రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్ నుంచి విడిపోయే సమయంలో ఏవైనా పనులు జరగాలంటే 20 శాతం కమిషన్లు ఇవ్వాల్సి వచ్చేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత అవి తగ్గాయి. కానీ, మళ్లీ ఆ విధానం కొనసాగుతోంది. కమిషన్లు 20 శాతం నుంచి ప్రారంభమయ్యాయి. కొంతమొత్తం ఇస్తేనేగాని ఉత్తరాఖండ్‌లో ఎవరికీ ఏ పనీ జరగదు. దీనికి ఫలానావారే బాధ్యులని చెప్పలేను. కానీ, ఇదే అలవాటుగా మారిందని తీరత్ సింగ్ అన్నారు. తీరత్‌సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఉత్తరాఖండ్‌లో ప్రస్తుతం బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉండగా, అదే పార్టీకి చెందిన సీనియర్ నేత ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత కలిగి ఉంది. తీరత్‌సింగ్ ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో యుపి నుంచి ఉత్తరాఖండ్ ఏర్పడిన విషయం గమనార్హం.

తీరత్‌సింగ్ వ్యాఖ్యలతో బిజెపి ఇరకాటంలో పడింది. ఇప్పటికే కర్నాటకలోని బిజెపి ప్రభుత్వాన్ని కమీషన్ల సర్కార్ అంటూ కాంగ్రెస్ విమర్శిస్తోంది. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తీరత్‌సింగ్‌కు కొత్తేమీకాదు. తాను ఆ రాష్ట్ర సిఎంగా ఉన్న సమయంలో (గతేడాది మార్చిలో) మహిళల వస్త్రధారణపై ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇద్దరు పిల్లల తల్లి ఉండి కూడా ఓ మహిళ చిరిగిన జీన్స్ వేసుకుందని, అలాంటివారిచ్చే సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తుందని తీరత్‌సింగ్ వ్యాఖ్యానించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 547, ఒకరు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,66,924

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్ 14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 547 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,66,924కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,26,924 మంది కోలుకోగా 9468మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,532కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,34,440కి చేరగా,79,85,028మంది వరకు కోలుకున్నారు. 1,48,401మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,24,342కి చేరింది. అందులో 67,50,537మంది కోలుకున్నారు. 71,431మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,70,382కి చేరింది. అందులో 40,28,221మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,447కి చేరింది. అందులో 35,54,688మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

## 39 మంది అభ్యర్థులతో రెండు జాబితాలను విడుదల చేసిన కాంగ్రెస్

### వడ్గామ్ స్థానం నుంచి బరిలోకి జిగ్నేష్ మేవాని



**న్యూఢిల్లీ, నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 39 మంది అభ్య ర్థులతో కూడిన రెండు జాబితాలను కాంగ్రెస్‌పార్టీ ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ యువనేత జిగ్నేష్ మేవాని వడ్గామ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్నారు. బనస్కంఠ జిల్లాలో ఉన్న ఈ నియోజ కవర్గం నుంచి 2017లో జిగ్నేష్‌మేవాని స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఆరునెలల అభ్యర్థులతో కూడిన ఐదవ జాబితాను తొలుత ఉదయం విడుదల చేసింది. ఈ జాబితాలో మన్హార్ పటేల్ తదితరులు ఉన్నారు. అలాగే సాయంత్రం విడుదల చేసిన జాబితాలో 33 మంది అభ్యర్థులకు చోటు కల్పించారు. ఈ జాబితాతో కలిపి కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 142కు చేరింది. కాగా, కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఐదవ జాబితాలో మోర్బి నుంచి జయంతి జెరజ్‌భాయిపటేల్, జామ్‌నగర్ రూరల్ నుంచి జీవన్ కుంభార్‌వాడియా, ధ్రంగధ్ర నుంచి చత్రసిన్హా గుంజారియా, రాజ్‌కోట్ పడమర నుంచి మన్‌సుఖ్‌భాయి కలారియా, గరియాధర్ నియోజకవర్గం నుంచి దివ్యేష్‌చావ్దా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరవ జాబితాలోని 33 మంది అభ్యర్థుల్లో వడ్గామ్ అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్‌సి) నుంచి జిగ్నేష్ మేవాని, మాన్సా నుంచి ఠాకూర్ మోహన్‌సిన్హా, కలోల్ నుంచి బల్దేవ్‌జీ ఠాకూర్, జమాల్‌పూర్-ఖాడియా నుంచి ఇమ్రాన్‌ఖేదావాలా, అంకలేశ్వర్ నియోజకవర్గం నుంచి అమిత్ చావ్దా, దభోయ్ నుంచి బాల్‌కిషన్ పటేల్, జెట్‌పూర్ (ఎస్‌టి) స్థానం నుంచి సుఖ్‌రామ్‌భాయి రత్వా తదితరులు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఈ నెల 4న 43 మంది అభ్యర్థులతో తొలి జాబితా, 10న మరో 46 మంది అభ్యర్థులతో మరో జాబితా విడుదల చేసింది. ఎలాగైనా గుజరాత్ నుంచి బిజెపిని ఇంటికి సాగనంపాలనే ధ్యేయంతో కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తున్నది. ఈ రాష్ట్రంలో కాషాయదళం రెండుదశాబ్దాలకుపైగా అధికారంలో కొనసాగుతున్న సంగతి విదితమే. 182 అసెంబ్లీ నియోజకవర్గాలున్న గుజరాత్ రాష్ట్రంలో రెండు విడతలుగా డిసెంబరు 1, 5 పోలింగ్ జరుగనున్నది. అదే నెల 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

## రైల్వేట్రాక్‌పై భారీపేలుడు

### ఉగ్రమూకల పనేనని అనుమానం



**జైపూర్, నవంబరు 14:** ప్రధాని ప్రారంభించిన రెండురోజులకే రైల్వేట్రాక్‌పై భారీ పేలుడు సంభవించింది. కేవలం ట్రాక్‌ను పేల్చివేసే లక్ష్యంతోనే ఈ పేలుడు జరిపారు. ప్రధాని నరేంద్రమోడీ చేతులమీదుగా ఈ రైల్వేలైన్ రెండు వారాలక్రిందటే ప్రారంభించారు. పేలుడుకోసం మూడు కిలోల డైనమైట్‌ను ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ సమీపంలో శనివారం 7.30 గంటల సమయంలో ఈపేలుడు చోటుచేసుకుంది. పేలుడు జరగడానికి రెండు గంటలముందు ఆమార్గంలో ఓప్యాసింజర్‌రైలు వెళ్లింది. ఉదయ్‌పూర్ అహ్మదాబాద్ మార్గంలోబ్రాడ్‌గేజ్ లైన్‌లో ఓ వంతెన వద్ద ట్రాక్‌ను పేల్చివేసినట్లు గుర్తించిన అధికారులు ఆమార్గంలో రైళ్లరాకపోకలు నిలిపివేయడంతోప్రమాదం తప్పింది. ఇది ఉగ్రవాదుల దుశ్చర్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌పోలీసులు, ఎన్ఐఎ అధికారులు ఉగ్రదాడికోణంలో దర్యాప్తుచేస్తున్నారు. శని ఆదివారాల రాత్రి స్లంబర్ మేఘా హైవేపై ఓడా రైల్వేబ్రిడ్జి సమీపంలో పేలుడు సంభవించడంతో రైల్వేట్రాక్‌లు దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు ఆదివారం తెలిపారు. అక్టోబరు 31నుంచి ఈమార్గంలో రైళ్లరాకపోకలు కొనసాగుతున్నాయి. రాత్రివేళ పెద్ద పేలుడు శబ్దం సంభవించింది. ఆ తర్వాతరైల్వే అధికారులకు పోలీసులకు స్థానిక అధికారులకు సమాచారం అందించామని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఎటిఎస్; స్థానికపోలీసులు, ఎఫ్ఎస్ఎల్ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని విచారణచేపట్టారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తుచేయాల్సిందిగా అటు రాజస్థాన్ డిజిపికి సిఎం అశోక్‌గెహ్లోత్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ఎటిఎస్ బృందాలు ఘటనాస్థలంలో దర్యాప్తును ముమ్మరంచేసాయి. ఈసంఘటన పూర్తిగా నిఘా వర్గాల వైఫల్యమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సతీష్‌పూనియా అన్నారు. ఇందుకు సిఎం గెహ్లోత్ బాధ్యతవహించాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్రంలో నిఘా వైఫల్యాలు కొనసాగు తున్నాయి. సిఎం జవాబుదారీగా ఉండాలని, పోలీ సింగ్ పటిష్టంగా ఉండాలన్నారు.

## ఉరితీసేందుకు ఏడుసార్లు ఆదేశాలు

### రాజీవ్ హత్యకేసు దోషి నళిని శ్రీహరన్



**చెన్నై, నవంబరు 14:** రాజీవ్‌గాంధీ హత్య కేసులో తన ప్రమేయం ఏమీలేదని నళిని శ్రీహరన్ మరోమారు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రాజీవ్ హత్య కేసు దోషులంతా జైలు నుంచి బయటపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నళిని మీడియాతో మాట్లాడారు. జైలు జీవితం గురించి, ప్రియాంక గాంధీ తనను కలవడం గురించి వివరాలను పంచుకున్నారు. తన భర్త శ్రీహరన్ స్నేహితులతో తిరిగిన మాట వాస్తవమే అయినా వాళ్ల కుట్రలో తనకు సంబంధం లేదని వివరించారు. కోర్టు తనను దోషిగా నిర్ధారించి, ఉరిశిక్ష వేశాక క్షణక్షణం భయంగా బతికానని నళిని తెలిపారు. ఉరిశిక్ష అమలుకు ఏడుసార్లు వారెంట్ అందిందని, ఇంతటితో తన జీవితం ముగిసిందని భయాందోళనలకు గురయ్యానని చెప్పారు. కోర్టు నన్ను దోషిగా తేల్చింది కానీ హత్య కుట్రతో నాకు సంబంధం లేదు. నిజమేమిటో నా అంతరాత్మకు తెలుసు అని నళిని వ్యాఖ్యానించారు. 2001లో ఉరి శిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చేంత వరకు భయంభయంగానే బతికానని చెప్పారు. రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ తనను కలిసిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ప్రియాంక చాలా మంచి వ్యక్తి. ఆమె నిజంగా దేవతే. ఆ రోజు నన్ను కలవడానికి వచ్చినప్పుడు కూర్చోబెట్టి మాట్లాడారు. జైలు అధికారులు మమ్మల్ని కూర్చోనిచ్చేవాళ్ల కాదు. కానీ ప్రియాంక నన్ను తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. తన తండ్రిని ఎందుకు చంపారని అడుగుతూ భావోద్వేగానికి లోనయ్యారు. అప్పుడామె ఏడ్చేశారు అని నళిని వివరించారు. జైలుకు వెళ్లే సమయంలో తను రెండు నెలల గర్భవతినని నళిని చెప్పారు. జైలులోనే బిడ్డకు జన్మనిచ్చానని, రెండేళ్ల వయసులో తనకు దూరమయ్యానని నళిని తెలిపారు. ఇప్పుడు తన కూతురు హరిత్ర లండన్‌లో డాక్టర్‌గా పని చేస్తోందని చెప్పారు. భర్తతో కలిసి కూతురును చూడటానికి వెళతానని నళిని పేర్కొన్నారు.

## గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఒవైసీకి నిరసన సెగ

**గాంధీనగర్, నవంబరు14:** వచ్చే నెలలో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మరోసారి అధికారంలోకి రావాలని ఆశిస్తున్న బిజెపికి ప్రతిపక్షాల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షానికి తోడు ఆమ్ ఆద్మీ పార్టీ



కూడా బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, ఆప్‌తో పాటు ఎఐఎంఐఎం కూడా పలు స్థానాల్లో పోటీ పడుతోంది. ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల కోసం మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రచారం చేస్తున్నారు. అయితే ఆయన ప్రచారానికి కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఒవైసీకి నల్లజెండాలు, మోడీ మోడీ నినాదాలతో స్వాగతం పలుకుతున్నారు. సూరత్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ అభ్యర్థి తరపున ప్రచారం చేసేందుకు ఒవైసీ నగరానికి వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వారిష్ పఠాన్‌తో కలిసి ఆయన ప్రసంగించారు. అయితే, ఆయన వేదికపైకి రాగానే కొందరు యువకులు ప్రధాని నరేంద్ర మోడీ పేరుతో నినాదాలు చేయడం ప్రారంభించారు. ఒవైసీ పర్యటనను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ప్రదర్శించారు. ఆయన ప్రసంగానికి పలుమార్లు అడ్డు తగిలారు. కాగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉన్న చిన్న పార్టీలలో ఎంఐఎం ఒకటి. మైనారిటీల ప్రాబల్యం ఉన్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన పార్టీ మరికొంత మంది అభ్యర్థులను బరిలోకి దించే అవకాశం ఉంది. కాగా, వచ్చే నెల 1,5 తేదీల్లో గుజరాత్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడుతాయి.



## బాలలనేస్తం చాచాజీకి ఘన నివాళి

### శాంతివనంలో పుష్పాంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా గాంధీ, కెసి వేణుగోపాల్

### ప్రథమ ప్రధానికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించింది. నెహ్రూ జన్మించిన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఎఐసిసి ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సోమవారం ఢిల్లీలోని నెహ్రూ స్మారకం శాంతివనాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. పలువురు కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియా ద్వారా దేశానికి నెహ్రూ చేసిన సేవల్ని గుర్తు చేశారు.

పండిట్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాత అని మల్లికార్జున్ ఖర్గే కొనియాడారు. ఆయన సేవల్ని గుర్తు చేసుకోకుండా 21వ శతాబ్దంలో భారత్‌ని ఊహించలేమన్నారు. ప్రజాస్వామ్యానికి ఆయన ఓ ఛాంపియన్ అంటూ ట్విటర్ వేదికగా నెహ్రూ సేవల్ని గుర్తు చేశారు. ఆయన ప్రగతిశీల ఆలోచనలకు అనుగుణంగానే దేశం సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆయన నిజమైన దేశభక్తుడని ఖర్గే పేర్కొన్నారు.

మహారాష్ట్రలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్..నెహ్రూ జన్మదినం సందర్భంగా ఆయన రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే గ్రంథాన్ని యాత్రలో పాల్గొంటున్న కార్యకర్తలకు పంపిణీ చేస్తామని తెలిపారు. అందుకోసం ఢిల్లీ నుంచి 600 కాపీలు తెప్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విటర్‌లోనూ నెహ్రూ సేవల్ని గుర్తు చేస్తూ పోస్ట్ పెట్టారు. నెహ్రూను సామ్యవాది, ప్రజాస్వామ్యవాది, మానవతావాది, లౌకికవాదిగా కొనియాడారు. సంక్షేమ రాజ్యాన్ని ఆకాంక్షించిన నేతగా కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలంటూ ప్రధాని ట్వీట్ చేశారు.

1989, నవంబర్ 14న జన్మించిన నెహ్రూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రథమ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964, మే 27న తుదిశ్వాస విడిచే వరకూ ఆ పదవిలో కొనసాగారు.

## బలవంతపు మతమార్పిళ్లపై మీచర్యలేమిటి?

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,నవంబరు 14:** దేశంలో బలవంతపు మతమార్పిడి తీవ్రంగా పరిగణించాల్సిన అంశమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కేంద్రం ఈ పరిణామాలపై వెంటనే స్పందించి ఇలాంటి కార్యక్రమాలను కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని వెల్లడించింది. బలవంతపు మతమార్పిళ్లు ఆగనిపక్షంలో ఖచ్చితంగా కఠినమైన పరిస్థితులు ఏర్పడతాయని, అంతేకాకుండా కఠిన చర్యలు కూడా తప్పవని హెచ్చరించింది. జస్టిస్ ఎంఆర్‌షా, హిమా కోహ్లీలతో కూడిన బెంచ్ సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతాను ఈ కార్యా చరణను నిలువరించేందుకు తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరింది. ఈదురాచారం అత్యంత తీవ్రమైన అంశమని కేంద్రం ఇందుకు సంబంధించి కఠిన కార్యాచరణ అమలుచేయాలని, లేనిపక్షంలో క్లిష్టపరిస్థితులు ఉత్పన్నం అవుతాయని హెచ్చరించింది. మీరేమి చర్యలు తీసుకోవాలనుకుంటున్నారో కూడా తెలియజేయాలని సుప్రీం కేంద్రాన్ని కోరింది. ఈ బలవంతపు మత మార్పిడి అనేది సాంఘిక దురాచారమేనని, దేశభద్రతకుసైతం ముప్పు కలు గుతుందని, మతస్వేచ్ఛ, మతవిశ్వాసాలకు భంగం కలిగించేదిగా ఉంటుం దన్నారు. ఈ దురాచారాలపై కేంద్రం వైఖరి స్పష్టంగా ఉండాలని, వెంటనే ప్రభుత్వ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలుచేసిన వ్యాజ్యం స్వీకరించిన సుప్రీంబెంచ్ కేంద్ర రాష్ట్రాలు ఈ సాంఘిక దురాచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ మతమార్పిడిలు ఎక్కువగా భయభ్రాంతులనుచేసి, బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి బహుమతులు, నగదురూపేణా గిఫ్టులు ఎరవేసి చేయడాన్ని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది.

## సిరియా మిలిటరీ ఎయిర్ బేస్‌పై ఇజ్రాయెల్ దాడి!



**డమాస్కస్, నవంబరు 14:** సిరియాపై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడికి పాల్పడింది. హామ్స్ ప్రావిన్స్‌లో ఉన్న షరియత్ మిలిటరీ ఎయిర్ బేస్‌పై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ విషయాన్ని సిరియా మిలిటరీ ధృవీకరించింది. ఇజ్రాయెల్ దాడులతో తమ ఎయిర్‌బేస్ స్వల్పంగా ధ్వంసమయిందని వెల్లడించింది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ విమానాశ్రయాన్ని కొంత కాలంగా ఇరాన్ వైమానిక దళం ఉపయోగించుకుంటోంది. ఈకారణంగానే ఇజ్రాయెల్ దాడికి దిగినట్లు సమాచారం. రన్‌వేను ధ్వంసం చేయడమే లక్ష్యంగా దాడులు జరిపింది. రెండు నెలలక్రితం కూడా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమాస్కస్‌పై దాడి చేసింది. ఇంటెలిజెన్స్ కార్యాలయాలు, అత్యున్నత ర్యాంకులు కలిగిన అధికారుల కార్యాలయాలే లక్ష్యంగా క్షిపణులనుప్రయోగించింది. ఆ దాడుల్లోముగ్గురుసైనికులు ప్రాణాలుకోల్పోగా మరో10మంది తీవ్రంగా గాయపడ్డారు.

## 64 కోట్లను దాటేసిన ప్రపంచ వైరస్ బాధితులు

### 66.15 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. సోమవారం నాటికి మొత్తం 64.04 కోట్లకు కరోనా బాధితులుపెరిగారు. వారిలో ఇప్పటివరకూ 66.15 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 35,792 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.37 కోట్లమందివరకూ ఇప్పటికీ చికిత్సలు పొందుతూనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.51 లక్షలమందిచనిపోయారు. మరో 7645 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు రికవరీలు 23.01 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 38.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7799 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.39కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.31 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 19.60 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.93 లక్షలమంది చనిపోయారు. మరో 9276 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,49,552 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,969 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,19,929మందిపరిస్థితి మరింతగా ఆందోళనకరంగామారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,887మందిచనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,13,230 మందిపరిస్థితి మరింతగా క్షీణించినట్లు తెలుస్తోంది.



## కొవిడ్ మహమ్మారిపై పోరుకు జి20 ప్రత్యేక నిధి!

**జకార్తా, నవంబరు 14:** అభివృద్ధి చెందుతోన్న దేశాలు తదుపరి సంభవించే కొవిడ్ లాంటి మహమ్మారులను సమర్థంగా ఎదుర్కొనేందుకుగాను జి20 దేశాల ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రులు 1.4 బిలియన్ డాలర్లతో ఉమ్మడి నిధిని ప్రారంభించారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మహమ్మారి నిధిని లాంచ్ చేశారు. తదుపరి మహమ్మారిని నిరోధించేందుకు, దాన్ని ఎదుర్కొనేందుకుగాను ఈ ఫండ్‌ను ఏర్పాటు చేసేందుకు జి20 అంగీకరించింది. కూటమి సభ్యదేశాలతో పాటు ఇతర దేశాలు, దాతృత్వ సంస్థలు ఆర్థిక సహకారం అందించాయి. కానీ 1.4 బిలియన్ డాలర్లు సరిపోవు. కనీసం 31 బిలియన్ డాలర్లు అవసరం అని విడోడో పేర్కొన్నారు. పాండమిక్ ఫండ్ ఆరోగ్య సంక్షోభాలను మెరుగ్గా ఎదుర్కొనేందుకుగాను అల్ప, మధ్య ఆదాయ దేశాలకు తోడ్పడే ఒక ముఖ్యమైన సాధనమని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డేవిడ్ మాల్పాస్‌తెలిపారు. ప్రపంచాన్ని సురక్షితంగా మార్చడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఇప్పటివరకు 24 దేశాలు భాగస్వామ్యమైన ఈ ఫండ్‌లో దాదాపు మూడోవంతు నిధులు అమెరికా సమకూర్చింది. బ్రిటన్, భారత్ చైనా, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా, జపాన్‌లు ఇతర ప్రధాన దాతలుగా ఉన్నాయి. కొవిడ్ నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణలోని తీసుకుంటూ భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య విపత్తులతో ఏర్పడే ముప్పును తగ్గించేందుకు ఈ నిధిని ప్రారంభించారు.

## అత్యధిక నేరచరితుల్ని నిలబెట్టిన కాంగ్రెస్! ఎడిఆర్ నివేదిక

**గాంధీ నగర్, నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు అధికార బిజెపితో పాటు కాంగ్రెస్, ఆప్ వంటి విపక్ష పార్టీలకు కూడా ఎంతో కీలకంగా మారిపోయాయి. బిజెపిని ఎలాగైనా గద్దెదించేందుకు కాంగ్రెస్, ఆప్‌తో పాటు పలు పార్టీలు ఇప్పుడు సర్వశక్తులొడ్డుతున్నాయి. ఈ పోరులో కాంగ్రెస్ అందరి కంటే ముందుంది. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు దఫాలుగా జరిగే గుజరాత్ అసెంబ్లీ ఎన్నిల్లో అన్ని పార్టీలు దాదాపుగా నేరస్తులకు టిక్కెట్లు ఇస్తుండగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ అందరి కన్నా ముందున్నట్లు తేలింది. దేశంలో ప్రజాస్వామ్య సంస్కరణల కోసం పోరాడుతున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ ఈ వివరాలను బయటపెట్టింది. గుజరాత్ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు అన్ని పార్టీలు నేరమయ రాజకీయాల్ని నమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో నేరస్తులకు అన్ని పార్టీలు దాదాపుగా టిక్కెట్లు కేటాయిస్తున్నాయి. ఇందులో కాంగ్రెస్ కాస్త ముందున్నట్లు ఎడిఆర్ నివేదిక చెబుతోంది. 2004 నుంచి గుజరాత్‌లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి 6043 మంది పోటీ చేస్తే వీరిలో 685 మంది నేరస్తులు గెలిచారు. 2004 నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన 659 మంది అభ్యర్థుల్లో 32 శాతం అంటే 212 మంది తమకు నేరచరిత్ర ఉందని అఫిడవిట్లలోనే పేర్కొన్నారు. వీరిలో 15 శాతం మంది అంటే 106 మందిపై అతి తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు ఎడిఆర్ నివేదిక వెల్లడించింది. అలాగే బిజెపి నుంచి పోటీ చేసిన 684 మందిలో 24శాతం అంటే 162 మంది నేరస్తులు ఉన్నట్లు తేలింది. గుజరాత్‌కే చెందిన భారతీయ ట్రైబల్ పార్టీ అత్యధికంగా టిక్కెట్లు ఇచ్చిన వారిలో 36శాతం మంది నేరస్తులున్నారు. అయితే ఈ పార్టీ 2004 నుంచి ఇప్పటి వరకూ కేవలం 14 మందినే నిలబెట్టింది.

## గుజరాత్ ఎన్నికలకు కాంగ్రెస్ పరిశీలకుల నియామకం



**అహ్మదాబాద్,నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీలోని 182 స్థానాలకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను నియమించింది. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు ఎనిమిదవ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ పార్టీ పరిశీలకులుగా దక్షిణమండలానికి నియమితులయ్యారు. ఆయన సూరత్‌లోనే ఎన్నికలయ్యేంతవరకూ బసచేస్తారు. సౌరాష్ట్ర జోన్‌కు మోహన్‌ప్రకాష్ పరిశీలకులుకాగా ఆయన రాజ్‌కోట్‌నుంచి పరిశీలనచేస్తారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్‌ను సెంట్రల్ రీజియన్ పరిశీలకులుగా పనిచేస్తారు. బరోడా కేంద్రంగా ఆయన ఎన్నికలకు పనిచేస్తారు. పార్టీ నాయకులు బికె హరిప్రసాద్; కెహెచ్‌మునియప్పలు ఉత్తర మండలంలో ఉంటారు. వారంతాకూడా అహ్మదాబాద్‌కేంద్రంగా ఎన్నికలను పర్యవేక్షిస్తారని పార్టీప్రకటించింది. మొత్తం 26 లోక్‌సభ స్థానాలకు కూడాపరిశీలకులనునియమించింది. ఈలోక్‌సభా నియోజకవర్గాలపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల ప్రక్రియకు సన్నద్ధతను వారంతా పర్యవేక్షిస్తారు. షకీల్ అహ్మద్‌ఖాన్, రాజేష్ లిలోతియా, జైకిషన్‌లను సాధారణ పరిశీలకులుగాను, శివాజీరావు మోగేను దక్షిణగుజరాత్; కాంతిలాల్ భూరియాను సెంట్రల్ గుజరాత్ పరిశీలకులుగానియమించారు. రెండు దశాబ్దాలపాటు గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు ఈసారి కాంగ్రెస్ పార్టీ శతవిధాలా కృషిచేస్తోంది.


## బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడిన ట్రంప్ కూతురు

### దగ్గరుండి పెళ్లి జరిపించిన అమెరికా మాజీ అధ్యక్షుడు



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నటి మార్లా మాపెల్స్ ఏకైక కుమార్తె టిఫానీ ట్రంప్ వైవాహిక జీవితం లోకి అడుగుపెట్టారు. బాయ్ ఫ్రెండ్ మైఖేల్ బౌలస్‌ను సౌత్ ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో ఉన్న తమ ఫ్యామిలీ క్లబ్‌లో వివాహం చేసుకున్నారు. అంగ రంగ వైభవంగా జరిగిన వివాహానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లాంగ్ స్లీవ్ వెడ్డింగ్ గౌనులో టిఫానీ మెరిసిపోయారు. ఆమె తల్లి మార్లా లావెండర్ ఈవెనింగ్ గౌన్ ధరించారు. ఈ రెండింటినీ ప్రముఖ డిజైనర్ ఇలీసాబ్ రూపొందించారు. ఈ వివాహానికి ట్రంప్ సహా ఇవాంకా ట్రంప్, ఆమె భర్త జేరెడ్ కుష్నర్, మెలానియా ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్, బరోన్ ట్రంప్ తదితరులు హాజరయ్యారు. ట్రంప్ దగ్గరుండి ఈ పెళ్లి జరిపించారు. టిఫానీని వివాహ వేదిక వద్దకు తీసుకొచ్చిన ట్రంప్ ఆ తర్వాత ఆమెకు ముద్దుపెట్టి వరుడు మైఖేల్‌కు వధువు చేతిని అందించారు.

## చిన్ననాటి స్నేహితుడితో జో బైడెన్ మనవరాలి పెళ్లి



**వాషింగ్టన్, నవంబరు14:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మనవరాలు నయోమీ బైడెన్ వివాహం వచ్చే శనివారం వైట్‌హౌస్ లాన్ జరగనుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టభద్రురాలైన పీటర్ నీల్‌ను ఆమెవివాహంచేసుకో నున్నారు. ఓ ప్రెసిడెంట్ మనవరాలు వైట్‌హౌస్‌లో పెళ్లి కూతురుగా నడవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అయితే వైట్‌హౌస్‌లో ఇది 10వ డాక్యుమెంట్ వెడ్డింగ్ అవనుంది. ఇక్కడ ఇప్పటికే 18 వివాహాలు జరిగాయి. వాటిలో మెజారిటీ అధ్యక్షుడి కుమార్తెల పెళ్లి వేడుకలే ఉన్నాయి. వైట్‌హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ ప్రకారం ఈ ప్రదేశంలో అమెరికా అధ్యక్షుడి మనవరాలి వివాహం జరగ నుండటం ఇదే తొలిసారి. జోబైడెన్ కొడుకు హంటర్ బైడెన్ కుమార్తె అయిన 28 యేళ్ల నయోమీ, నీల్‌తో గత నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. నయోమీ న్యాయవాద వృత్తిలో ఉండగా నీల్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా లా స్కూల్ నుండి పట్టభద్రుడయ్యారు. వారిద్దరూ వాషింగ్టన్‌లో నివసిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 14 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలై వెళ్లేయాత్రికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాందెడ్‌నుంచి కొల్లాంవెళ్లే నెంబర్ 07129 వీక్లీ ప్రత్యేకెక్స్‌ప్రెస్ రైలు ఈనెల 17, 24 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 11:45 గంటలకునాందేడ్ నుంచి బయల్దేరి శనివారంమధ్యాహ్నం 12:55 గంటలకుకొల్లాం చేరుకుంటుంది. ఈ రైలు మార్గం మధ్యలో, ముద్‌ఖేడ్, ఉమ్రి ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, అక్కన్నపేట, మైడారం, మేడ్చల్,బోలారం, సికింద్రాబాద్, బేగంపేట, లింగంప్లి, వికారాబాద్, తాండూరు, సేరం, మల్ఖాయిడ్‌రోడ్, సూలేహల్లి, యాద్గిర్, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, కొండాపురం, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనచెర్రి, తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సంస్థాన్‌కోట రైల్వే స్టేషన్‌లలో నిలుస్తోంది. కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07130 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 తేదీల్లో శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, ఆదివారం అర్థరాత్రి 12:30 గంటలకు (సోమవారం తెల్లవారు జామున) సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు, సంస్థాన కోట, కన్యాకులం, మలికెర, చెంగనూరు, తరువెళ్ల, చెంగనచెర్రి, కొట్టాయం, ఎర్నాకులం, అలువ, త్రిశూర్, పాల్ఘట్, కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పేట, కాట్పాడి, రేణిగుట, కోడూరు, రాంపేట, కడప, కమలాపురం, ఎర్రగుంట్ల కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, యాద్గిర్, సులేహళ్లి, మల్ఖాయిడ్‌రోడ్, సేరం, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. నర్సాపూర్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07132 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21, 28 తేదీల్లో ప్రతి సోమవారం సాయంత్రం 5:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మంగళవారం సాయంత్రం 6:50 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్07132 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22, 29 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి బుధవారం రాత్రి 10:00 గంటలకు చేరుకుంటుంది. ఈ రైల్లు మార్గ మధ్యంలో, పాలకొల్లు, భీమవరం, భీమవరం టౌన్, ఆకివీడు కైకలూరు, గుడిబండ, విజయవాడ, తెనాలి బాపట్ల చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుట, తిరుపతి చిత్తూరు, కాట్పాడి జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం కొట్టాయం, చెంగనచెరి, తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సంస్థాన్ కోట రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

# కడియద్ద భారీ విస్ఫోటనంపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**తాడేపల్లిగూడెం,నవంబర్14,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ఈ నెల 10వ తేదీన సంభవించిన భారీ విస్ఫోటనంలో అధికార యంత్రాంగానికి బాధ్యత లేదా అనేది చర్చనీయాంశమయింది. ఈ నెల 10వ తేదీ గురువారం రాత్రి కడియద్దలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ భారీ విస్ఫోటనానికి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. మంటల్లో తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం జరిగి నేటికి ఐదు రోజులు కావస్తోంది. పండూరి అన్నవరం అనే వ్యక్తి పేరు మీద ఈ బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సు ఉంది. ఇతనిని రూరల్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం విలేకరుల సమావేశంలో చూపించారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరగడానికి అక్కడ నిబంధనలు పాటించడంలేదని స్పష్టంగా తెలుస్తోంది. మరి నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నారో, లేదో చూడవలసిన బాధ్యత ఎవరిది? సంబంధిత ప్రభుత్వ యంత్రాంగానిది కాదా?? మరి నిబంధనలు పాటించకుండా ఇక్కడ బాణసంచా తయారీ జరుగుతుంటే సంబంధిత యంత్రాంగం ఏమి చేస్తున్నట్లు??? ముఖ్యంగా బాణసంచా తయారీ కేంద్రం పై అగ్ని మాపక శాఖతో పాటు రెవెన్యూ, పోలీసు, కార్మిక శాఖ, స్థానికంగా పంచాయతీ లేదా మునిసిపాలిటీ యంత్రాంగానికి బాధ్యత ఉంటుంది. బాణసంచా తయారీ కేంద్రంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన రక్షణ చర్యలు పాటిస్తున్నారా? లేదా? అనేది అగ్నిమాపక శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అలాగే లైసెన్సు ఉందా? లేదా? ఉంటే ఆ లైసెన్సుకు అనుగుణంగా జరుగుతుందా? లేదా? అనేది రెవెన్యూతో పాటు స్థానికంగా పంచాయతీ, లేదా మునిసిపాలిటీ యంత్రాంగం పర్యవేక్షిస్తూ ఉండాలి. అలాగే అక్కడ పని చేస్తున్న కార్మికులకు సంబంధించి కార్మిక శాఖ పర్యవేక్షణ ఉండాలి. ఇక పోలీసు యంత్రాంగం ఈ బాణసంచా తయారీ కేంద్రం వలన ఎటువంటి శాంతి భద్రతలు సమస్య తలెత్తకుండా చూస్తూ ఉండాలి. దాడులు నిర్వహించి అక్రమ నిల్వలను కూడా అరికట్టే అవకాశం ఉంది. ఇక్కడి వరకు బాగానే ఉంది. కాని విస్ఫోటనం సంభవించిన కడియద్ద బాణసంచా తయారీ కేంద్రంలో నియమ,నిబంధనలకు నీళ్లొదిరానేది తేటతెల్లమవుతోంది. ఎందుకంటే లైసెన్సులో అనుమతించిన ప్రకారం 15 కేజీలకు మించి నిల్వ



ఉండకూడదు. తయారు చేసిన బాణసంచా కాని లేదా తయారీకి ఉపయోగించే ముడి సరుకు గాని ఈ రెండు కలిపి ఏ సమయంలో చూసినా కేవలం 15 కేజీలు మాత్రమే బాణసంచా తయారీ కేంద్రంలో నిల్వ ఉండాలి. కాని ఇక్కడ ఇది అమలు జరగలేదనేది సుస్పష్టం. అనుమతికి మించి భారీ మొత్తంలో అక్రమంగా నిల్వ ఉంచడం వలనే భారీ విస్ఫోటనానికి కారణమయినట్లు తెలుస్తోంది. ఎందుకంటే విస్ఫోటనం సంభవించిన రోజున పరిస్థితులు చూసినట్లయితే మృతుల అవయవాలు చెల్లా చెదురుగా మాంసం ముద్దలుగా ప్రమాద స్థలంలో పడి ఉన్నాయి. అలాగే అక్కడ ఉన్న కొబ్బరి చెట్లు, రేకులు, ఇటుకలు వంటివి ఎగిరి పడ్డాయి. అంతే కాకుండా ప్రమాదం సంభవించిన కడియద్ద గ్రామంతో పాటు సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, గొల్లగూడెం, ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాల్లోకి భూకంపం సంభవించిందా అనేంత ఆ విస్ఫోటనం తాలూకా భారీ శబ్దం వినిపించింది. అంటే కడియద్దలో జరిగిన భారీ విస్ఫోటనం ఎంత తీవ్ర స్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. నిబంధనలను అతిక్రమించి భారీ ఎత్తున అక్కడ అక్రమ నిల్వలు ఉంచడం వలనే ఇంత పెద్ద ఎత్తున భారీ విస్ఫోటనం సంభవించిందనేది తేటతెల్లమవుతోంది. మరి నిబంధనలకు మించి పెద్ద మొత్తంలో అక్రమంగా బాణసంచా తో పాటు బాణసంచా తయారీకి ఉపయోగించే ముడి సరుకు నిల్వ చేస్తే పర్యవేక్షించి చర్యలు తీసుకోవలసిన యంత్రాంగం ఏమి చేస్తుందని సర్వత్రా చర్చ జరుగుతోంది. అంతే కాకుండా విస్ఫోటనం రాత్రి సమయంలో సంభవించింది. అంటే భారీ ఎత్తున అక్రమంగా బాణసంచా, ముడి సరుకు నిల్వ చేయడమే కాకుండా వేళా పాళా లేకుండా బాణసంచా తయారీ కూడా జరుగుతుందనేది స్పష్టంగా తెలుస్తోంది. ఇంత దారుణంగా నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగాలు చోద్యం చూస్తున్నాయా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగి ఐదు రోజులు అవుతున్నా ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగంలో సంబంధిత బాధ్యత కలిగిన అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాణసంచా తయారీకి, బాణసంచా విక్రయాలకు జిల్లాలోనే పేరొందిన తాడేపల్లిగూడెంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా వ్యవహరించాలని, అలాగే కడియద్ద విస్ఫోటనానికి సంబంధించి బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే అధికార యంత్రాంగం లోను బాధ్యత ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నారు.

# మెట్రో ఫేజ్ 2 విస్తరణకు కేంద్రం భారీగా నిధులు కేటాయించాలి

## రూ.8,453 కోట్ల విలువైన మెట్రో పనులకు సూత్రప్రాయంగా అంగీకారం ఇవ్వాలి

## కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరీకి మంత్రి కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 14:** హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ఐటీ. మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ఫేజ్ టూ,పేజ్ వన్ కారిడార్ నెంబర్ 3(నాగోల్-ఎల్బీనగర్) విస్తరణకు కేంద్ర ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇప్పటికే బిహెచ్‌ఈఎల్, లక్డీకాపూల్ మధ్య 26 కిలోమీటర్ల(23 స్టేషన్లతో) ఎల్బీనగర్-నాగోల్ మధ్య(నాలుగు స్టేషన్లతో కూడిన 5 కిలోమీటర్ల మేర) మెట్రోను మరింత విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించిందని కెటిఆర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కోరేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి, హౌజింగ్ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీని స్వయంగా కలిసి వివరించేందుకు సమయం అడిగినట్లు తెలిపిన కెటిఆర్. ఈ విషయంలో మరింత ఆలస్యం కాకుండా తెలంగాణ ప్రభుత్వం తరఫున మెట్రో విస్తరణకు



సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్( ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ సారథ్యంలో రూపొందించిన) కేంద్రానికి పంపినట్టు లేఖలో పేర్కొన్నారు. రోజురోజుకు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరా బాద్ నగరంలో ప్రజారవాణా వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే వృద్ధి కొనసా గుతుందని కెటిఆర్ తెలిపారు. భారత ప్రభుత్వం, తెలంగాణ సర్కార్ భాగస్వామ్యంలో ప్రారం భమై విజయ వంతంగా కొనసాగుతున్న హైదరాబాద్ మెట్రో ప్రపంచం లోనే అతి పెద్ద పీపీపీ ప్రాజెక్టు అన్న సంగతిని కెటిఆర్ గుర్తు చేశారు. ఔ ఫేజ్ 1లో 69 కిలోమీటర్ల మేర నడుస్తు న్న మెట్రోకు అదనంగా మరో31 కిలో మీటర్లకు విస్తరిం చాల నుకుంటున్న తెలంగాణ ప్రభు త్వ ప్రయత్నా లకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని తన లేఖలో విజ్ఞప్తి చేశారు. బిహెచ్‌ఈఎల్- లక్డీకాపూల్, నాగోల్-ఎల్బీనగర్ కారిడార్ నిర్మాణానికి 8453 కోట్ల రూపాయలవుతుందన్న కెటిఆర్. దీని నిర్మాణాన్ని భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వ ఉమ్మడి భాగ స్వామ్యంలో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభు త్వం పంపిన రూ. 8,453 కోట్ల ప్రాజెక్టు ప్రతిపాద నలకు సూత్రప్రాయ అంగీకారమిచ్చి వచ్చే (20 23-24) బడ్జెట్‌లో భారీగానిధులు కేటాయించాలని కోరారు.

# ఇంటర్ బోర్డు సిఒఇ ఖాలిక్ హఠాన్మరణం

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

## సంతాపం ప్రకటించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:**ఇంటర్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సీవోఈ)గా పనిచేసున్తన్న మహ్మద్ అబ్దుల్ ఖాలిక్ హఠాన్మరణం చెందారు. అనారోగ్యంతో ఉన్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించారు. గత రెండేళ్లుగా ఆయన సీవోఈగా డిప్యూటేషన్‌లో విధులు నిర్వరిస్తున్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి అబ్దుల్ ఖాలీక్ హఠాన్మరనం పట్ల రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంటర్ బోర్డులో ఖాలీక్ ఉత్తమ సేవలు అందించారని మంత్రి కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి సానుభూతి తెలిపారు.

# టిటిడి హిందూ ధర్మప్రచారం అద్భుతం



## శ్రీహరి ఆలయం రాకతో విశాఖకు అన్నీ శుభాలే

## విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి

## కార్తీక దీపోత్సవంలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతం

## టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున హిందూ ధర్మప్రచారం చేస్తోందని విశాఖ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అభినందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణంతో పాటు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆసేతు హిమాచలం బద్రీనాథ్ క్షేత్రం నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడా లేనివిధంగా తిరుమలలో ప్రతినిత్యం వేద ఘోష జరుగుతుందన్నారు. ఇది మానవాళికి అంత్యంత శ్రేయస్కరమన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నగరంలోని రామకృష్ణ బీచ్‌లో కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సామూహిక దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అనుగ్రహ భాషణం చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో వరుసగా మూడోసారి విశాఖలో కార్తీక మహాదీపోత్సవాన్ని టీటీడీ నిర్వహించడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. భక్తుల చెంతకు భగవంతుడు అన్న నినాదంతో దేశవ్యాప్తంగా శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు, శ్రీనివాస కళ్యాణాలు, కార్తీక దీపోత్సవాలను టీటీడీ నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రానికి కేంద్రంగా మారనున్న విశాఖ నగరానికి శ్రీవారి అనుగ్రహం ఉండాలన్న కోరికతో స్థానిక ప్రజలు టీటీడీని సంప్రదించడం, వారు అంగీకరించడం సంతోషకరమన్నారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సుందర విశాఖ సాగర తీరంలో అశేష భక్తజనంతో కార్తీక దీపోత్సవం జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. హైందవ సాంప్రదాయంలో కార్తీక మాసానికి విశేష ప్రాముఖ్యం ఉందని, పూజాధికాలు పాటించిన వారు దైవ కృపకు పాత్రులవుతారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు హిందూ ధర్మ ప్రచారంతో హైందవ ధర్మాన్ని ప్రపంచ నలుమూలలా పెంపొందిస్తున్నామని చెప్పారు. అనకాపల్లి, రంపచోడవరంలోని దళిత, గిరిజనవాడల్లో మారుమూల పల్లెల్లో కూడా శ్రీవారి కళ్యాణ మహోత్సవాలు జరిపామని వివరించారు. టిటిడి ఆస్తుల విషయంలో తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉందని, రూ. 15వేల కోట్ల నగదు, 10 వేల కేజీల బంగారాన్ని బ్యాంకుల్లో జమ చేశామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి దైవాన్ని దగ్గరకు చేరుస్తున్న టిటిడి కృషిని కొనియాడారు. మన ఆంధ్రాలో తిరుపతి మహా క్షేత్రం ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టమని, ఏ క్షేత్రం చేయనంతగా టిటిడి హిందూ ధర్మాన్ని ప్రచారం చేస్తుందని కొనియాడారు. ఘనంగా కార్తీక దీపోత్సవం విశాఖ సాగరతీరంలో సోమవారం సాయంత్రం కార్తీక దీపోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ముందుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేదపండితులు శ్రీఫణియాజులు బృందం వేదస్వస్తి వినిపించారు. పండితులు డాక్టర్ పివిఎన్ఎన్ మారుతి స్వాగతం, సందర్భ పరిచయం చేశారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమంలో ప్రదర్శించిన దీపలక్ష్మీ నమోస్తుతే నృత్య రూపకం భక్తులను ఆద్యంతం ఆకట్టుకుంది. దీపం ప్రాశస్త్యాన్ని కళ్ళకు కట్టేలా కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. దీప మంత్రం 9 సార్లు భక్తులతో పలికిస్తూ సామూహిక లక్ష్మీ నిరాజనం సమర్పించారు. భక్తుల గోవిందనామ స్మరణతో విశాఖ సాగర తీరం మారుమ్రోగింది. టిటిడి ఈవో ధర్మారెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈఓ సదాభార్గవి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, వేశాచల దీక్షితులు, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాస్, అదీప్‌రాజ్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, టీటీడీ సీవీఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ కుమార్, మాజీ సీఈఓ సురేష్‌కుమార్, దాతలు రాజేష్, హిమాంశు ప్రసాద్, కృష్ణప్రసాద్ బృందం కార్య క్రమ నోడల్ ఆఫీసర్లు ఎస్ఈ2 జగదీశ్వరరెడ్డి, డిఇ రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రం యజమాని అరెస్టు

**తాడేపల్లిగూడెం,నవంబర్14,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో ఇటీవల భారీ విస్ఫోటనం సంభవించిన బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సుదారుడిని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు తో కలిసి రూరల్ సిఐ మూర్తి సోమవారం రూరల్ సర్కిల్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనంతో ముగ్గురు మృతి చెంది, మరొకరు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ నెల 10వ తేదీ గురువారం రాత్రి కడియద్ద గ్రామంలో పండూరి అన్నవరానికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. పండూరి అన్నవరం ఈ బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సు కలిగి ఉన్నాడు. ఇతనిని పోలీ సులు అరెస్టు చేశారు. నియమ,నిబంధనలు పాటించకుండా, సమయపాలన లేకుండా బాణ సంచా తయారు చేస్తూ భారీ విస్ఫోటనానికి కారణమై ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి కారణ మయింది. ఈ మేరకు కడియద్ద విఆర్వో ఖండవల్లి ఆదా ము రాజు ఫిర్యాదు మేరకు నిందితుడు అన్న వరాన్ని అరెస్టు చేశామని, అతనిపై నాన్ బెయిల బుల్ కేసు నమోదు చేశామని తెలియజేశారు. ఈ కేసు దర్యాప్తులో రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు, పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ, పట్టణ ఎస్ఐ రాజు, సర్కిల్ సిబ్బంది సహకరించారని తెలిపారు.



బాణసంచా తయారీ కేంద్రం యజమాని పండూరి అన్నవరం (ముసుగు వేసిన వ్యక్తి) ని అరెస్టు చేసి మీడియాకు చూపిస్తున్న రూరల్ సిఐ మూర్తి, రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు

# సింగరేణి సిఎండి శ్రీధర్ కాలపరిమితి పెంపు?

## మర్యాదపూర్వకంగానే కేంద్రానికి ప్రతిపాదనలు గతంలోనే వ్యతిరేకించిన బొగ్గు గనుల శాఖ

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండిగా ఎన్ శ్రీధర్‌ను మరోసారి కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి కనపరుస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా సింగరేణి సిఎండిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌ను మరల కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం అందింది. శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి మంచి వృద్ధి సాధించిందని, ఈ దృష్ట్యా ఆయన పదవీ కాలాన్ని మరోసారి పొడిగించేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. అయితే కేంద్రం అనుమతించినా, లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శ్రీధర్‌ను కొనసాగించేందుకే నిర్ణయించింది. 2015 సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌కు సిఎండిగా శ్రీధర్ బాధ్యతలను చేపట్టారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగిన తర్వాత 2017లో కాలపరిమితి ముగియడంతో తదుపరి ప్రతీ ఏటా పొడిగింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి, బొగ్గు గనుల శాఖ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపుతూ వస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో సిఎండిగా ఎనిమిదేళ్ల పూర్తి కావస్తున్న తరుణంలో మరల పొడిగింపునకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. కాగా సింగరేణి కాలరీస్‌కు శ్రీధర్‌ను సిఎండిగా కొనసాగించడాన్ని గతంలోనే కేంద్ర బొగ్గు గనుల శాఖ తీవ్ర వ్యతిరేతను కనపరచింది. శ్రీధర్ పదవీ కాలాన్ని పొడిగించే విషయమై వార్షిక సర్వసభ్య సమావేశం జరగ్గా ఇందులో పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శి వ్యతిరేకించారు. అయితే సింగరేణిలో తెలంగాణ ప్రభుత్వ వాటా ఎక్కువగాను, కేంద్రవాటా తక్కువగా ఉండటంతో మె జా ర్టీ రాష్ట్రానిదే అవుతోంది. సింగరేణి కాలరీస్‌లో తెలంగాణ ప్రభు త్వం 51 శాతంతో మెజారీ వాటాదారునిగా ఉండటం, కేంద్ర ప్రభు త్వం వాటా 49 శాతం కావడంతో అప్పట్లో రాష్ట్ర నిర్ణయమే ఫైనల్ అయి శ్రీధర్ సిఎండిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు కూడా సింగరేణి పై సంపూర్ణ అధికారం తెలంగాణ ప్రభుత్వానికే ఉండటంతో మరోసారి శ్రీధర్ సిఎండిగా కొనసాగేందుకు మార్గం సుగమం అవుతోంది.

# బిసి కాలేజ్ హాస్టళ్లలో సమస్యలు లేకుండా చూడాలి

## విద్యార్థులు సీట్లు పొందేలా చర్యలు తీసుకోవాలి - అధికారులతో బిసి కమిషన్ సభ్యుడు కిషోర్ సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండిగా ఎన్ శ్రీధర్‌ను మరోసారి కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి కనపరుస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా సింగరేణి సిఎండిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌ను మరల కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం అందింది. శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి మంచి వృద్ధి సాధించిందని, ఈ దృష్ట్యా ఆయన పదవీ కాలాన్ని మరోసారి పొడిగించేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. అయితే కేంద్రం అనుమతించినా, లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శ్రీధర్‌ను కొనసాగించేందుకే నిర్ణయించింది. 2015 సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌కు సిఎండిగా శ్రీధర్ బాధ్యతలను చేపట్టారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగిన తర్వాత 2017లో కాలపరిమితి ముగియడంతో తదుపరి ప్రతీ ఏటా పొడిగింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి, బొగ్గు గనుల శాఖ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపుతూ వస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో సిఎండిగా ఎనిమిదేళ్ల పూర్తి కావస్తున్న తరుణంలో మరల పొడిగింపునకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. కాగా సింగరేణి కాలరీస్‌కు శ్రీధర్‌ను సిఎండిగా కొనసాగించడాన్ని గతంలోనే కేంద్ర బొగ్గు గనుల శాఖ తీవ్ర వ్యతిరేతను కనపరచింది. శ్రీధర్ పదవీ కాలాన్ని పొడిగించే విషయమై వార్షిక సర్వసభ్య సమావేశం జరగ్గా ఇందులో పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శి వ్యతిరేకించారు. అయితే సింగరేణిలో తెలంగాణ ప్రభుత్వ వాటా ఎక్కువగాను, కేంద్రవాటా తక్కువగా ఉండటంతో మె జా ర్టీ రాష్ట్రానిదే అవుతోంది.

## ప్రగతి స్కూల్లో అంగరంగ వైభవంగా బాలల దినోత్సవం

**సత్తెనపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రగతి సిబిఎస్ఈ స్కూల్లో బాలల దినోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపొందుతుందన్నారు. కావున ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతో పాటు ఆట పాటలు, మానసిక, శారీరక ధృఢత్వాన్ని సాధించవచ్చన్నారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ మక్కెన పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలన్నారు. సంస్కారం లేని విద్య వ్యర్థమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్‌వలి, వ్యాయామ ఉపాధ్యాయులు శివరామకృష్ణ, ఆదం షఫీ, దాదావలి, మంగినపూడి శ్రీకాంత్‌శర్మ, పద్మశ్రీ,స్వప్న, రూబీ హెప్సిబా, చెన్నకేశవ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## మీడియా గొంతు నొక్కడం సరికాదు

**: కోడెల శివరామ్ ధ్వజం**

**సత్తెనపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :** నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తూ ప్రజా పక్షాన పోరాడే మీడియా గొంతు నొక్కడం హేయమైన చర్య అని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. తప్పుడు విచారణల పేరుతో సిఐడి అధికారులు సీనియర్ జర్నలిస్ట్, న్యూస్ ఛానల్ ఎడిటర్‌ని విచారించడం జర్నలిజం గొంతు నొక్కడమేనని అన్నారు. విచారణ జరిగే ప్రదేశంలో సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ సిసిటివిలో తొలగించడం, భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం దేనికి సంకేతం అని శివరామ్ ప్రశ్నించారు. కోర్టులు ఎన్నిసార్లు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసినా నేటికీ సిగ్గు రాకపోగా తిరిగి అదే దుశ్చర్యలకు పాల్పడుతూ ఇటు కోర్టు ధిక్కరణ చేస్తూ ప్రజా వ్యతిరేకతను కూడా కూడగట్టుకుంటున్నారన్నారు. సీనియర్ జర్నలిస్ట్‌కు తమ పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని కోడెల శివరామ్ తెలియజేశారు.




## ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు రాములు మృతి

**సత్తెనపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :** పట్టణ గోశాల మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు ఆత్మకూరి రాములు సోమవారం మృతిచెందారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు వారి స్వగృహానికి వెళ్ళి రాములు మృతేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

**రాజుపాలెం, నవంబర్ 13 ప్రభాతవార్త :** రాజుపాలెం శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఓ బి.మల్లిఖార్జునశర్మ సోమవారం ప్రారంభించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. అనంతరం ఎంఇఓ మల్లిఖార్జునశర్మ మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్కౌట్స్ అండ్ గైడ్స్ పోటీలలో ఆర్‌వివిఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**పెదకూరపాడు, నవంబర్ 14 ప్రభాతవార్త :** భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ స్థాయి పోటీలలో ధరణికోట ఆర్‌వివిఎన్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు తెలిపారు. ట్రైబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రోవర్ రేంజర్ కార్నివాల్ సుక్మా పోటీలు ఛత్తీస్‌గడ్‌లో జరుగగా తమ కళాశాలకు చెందిన 26 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పోటీలలో పలువురు విద్యార్థులు ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నట్లు వివరించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుతో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎ.హనుమంతరావు, రోవర్ స్కౌట్ లీడర్ ఆర్.బాలరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో స్నాక్ వైల్స్

**సత్తెనపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :** స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ నందు యాంటీ స్నాక్ వైల్స్ (ఏస్‌వి) పాముకాటుకు నివారణ వాడే మందులు సమృద్ధిగా ఉన్నాయని హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ తెలియజేశారు. మొన్న జరిగిన హాస్పటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో దీని గురించి చర్చకు రాగా జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు స్పందించి వెంటనే కావాల్సినన్ని యాంటీ స్నేక్ వైల్స్ తెప్పించాల్సిందిగా హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావుని కోరారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ పాముకాట్లు ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్నాయని, దానికి కావాల్సిన మందులు సమృద్ధిగా తెప్పించి అందుబాటులో ఉంచామన్నారు. ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళ్ళకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి యాంటీ స్నాక్‌వైల్స్ వాడుకోవాల్సిందిగా కోరారు.



## కుటుంబ యజమాని లేని లోటు తీర్చలేనిది

**- నష్టపోయిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం : మంత్రి అంబటి**

**రాజుపాలెం, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బలిజేపల్లి గ్రామంలో గూడారి సీతమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కును రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు సోమవారం వారి స్వగృహానికి వెళ్ళి అందజేశారు.



సీతమ్మ భర్త గూడారి సుబ్బయ్య గత ఏడాది క్రితం మరణించారు. మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ తీసుకొని సీతమ్మకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కుటుంబ యజమాని లేని లోటు తీర్చలేనిదన్నారు. పార్టీకి సుబ్బయ్య చేసిన సేవలు ఎనలేనివన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి చేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌతకట్ల జ్యోతి, ఎంపిటిసి సి.హెచ్.వీరలక్ష్మి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, బాసు లింగారెడ్డి, గౌతకట్ల గురవయ్య, తేలుకుట్ల చంద్రమౌళి, వేణుగోపాల్, తహశీల్దార్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్సుకు ఎంపికైన మహ్మద్ అఫ్సాన్‌కు 'ప్రత్తిపాటి' అభినందన

**చిలకలూరిపేట, నవంబర్14, ప్రభాతవార్త** :జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్సుకు ఎంపిక అయిన మహ్మద్ అఫ్సాన్‌ను మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పత్తిపాటి పుల్లారావు సోమవారం అభినందించారు. మహ్మద్ అఫ్సాన్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ఈనెల 13వ తేదీ జరిగిన రాష్ట్రస్థాయి స్క్వ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. మహ్మద్ అప్సాన్ మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి అఫ్సాన్‌ను అభినందించి, డిసెంబర్ 30వ తేదీ జమ్ముకాశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో బహుమతి సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్ పాల్గొని అభినందించారు.



## న్యాయవాది కాంతారావు మృతికి 'ప్రత్తిపాటి' సంతాపం

**చిలకలూరిపేట, నవంబర్14, ప్రభాతవార్త:** నరసరావుపేట పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కాంతారావుగారు మృతి చెందారు. సోమవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కాంతారావు నివాసానికి వెళ్లి కాంతారావు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తనప్రగాఢ సానుభూతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో మారె ్కట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, నరసరావుపేట రైతుసంఘం అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## చార్జీల పేరుతో సిఎం ప్రజలపై బాదుడే బాదుడు : మాజీమంత్రి 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** మాటతప్పను, మడమతిప్పను అన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనికి వచ్చాక మడం తిప్పటం, మాట మార్చటం అలవాటుగా మార్చుకున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి విమర్శించారు. ఆదివారం రాత్రి మండలంలోని బొప్పూడి గ్రామంలో బాదడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీనాయకులు, మహిళలు, యువకులు ప్రత్తిపాటికి ఘనస్వాగతం పలికారు. అన్ని విధుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెంచిన నిత్యావసర సరుకులు గ్యాస్, పెట్రోలు, డీజిల్. కరెంటు చార్జిలు తగ్గించాలని కోరుతూప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వివిధ రకాల పన్నులతో ప్రజలపై బాదుడు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని ఆయన అన్నారు. గ్రామానికి చెందినమస్తానమ్మ స్థలాన్ని కబ్జాచేసి అందులో సచివాలయం నిర్మించి ఆమె కుటుంబాన్ని రోడ్డున పడవేసారని కన్నీటితో ప్రత్తిపాటికి ఆమె తెలిపింది. టిడిపి ప్రభుత్వం వచ్చాక అక్కడే ఇల్లు నిర్మించి ఇస్తామని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ సరిహద్దులలో షాదీఖానాకు పార్టీ అభిమాని గుంటు మస్తానయ్య 25సెంట్లుస్థలం ఇవ్వగా టిడిపి ప్రభుత్వం హయంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు షాదీఖాన నిర్మాణానికి రూ25లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. కాగా ఆ షాదీఖానా నిర్మాణం కేవలం ముడిగానే మిగిలిపోయిందని, దానిని ప్రస్తుత ప్రభుత్వం పూర్తిచేయటానికి నిధులు కేటాయించకపోవటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షుడు అంబటి సోంబాబు, గ్రామ పార్టీ నాయకులు వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** పట్టణంలో పలు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. శారదా మున్సిపల్ ప్రాథమికపాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఇన్నర్‌వీల్ క్లబ్ డైరక్టర్ నాయుడు ఉష ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు నాయుడుఉష తన తండ్రి గణేషుని రత్తయ్య ఎలియాస్ కాకతీయ రత్తయ్య జ్ఞాపకార్థం బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలునార్నె






విజయశ్రీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేద పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి, ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, ఇంచార్జి టీనా,కో ఆర్డినేటర్ రోహిణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎయంజి పాఠశాలలో డైరక్టర్ డాక్టర్ అరుణకుమార్ కె మహంతి ఆధ్వర్యంలో బాలల దినోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు పాఠశాల ప్రధానోపాద్యాయులు కే కృపాదానం బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఎఒ మాశిలామణి, వ్యాయామ ఉపాధ్యాయులు కె రాజు, డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు షేక్ మహ్మద్ యాసిన్, కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, యస్‌కె మస్తాన్‌వలి, పూర్వవిద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు, కమిటి ఛైర్మన్ కుప్పా తిరుపతయ్య, ఉపాద్యాయునీ, ఉపాద్యాయులు పాల్గొన్నారు. సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాఠశాల మేనేజ్‌మెంట్ కార్యదర్శి పేర్ని వీరనారాయణ పాల్గొని పలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, ఆర్ రోహిత్, ప్రిన్సిపల్ యస్‌యంభాష తదితరులు పాల్గొన్నారు.

## 'వైకాపా పాలనలో పట్టణంలో ఆర్యవైశ్యులు ప్రశాంతంగా వ్యాపారం చేసుకుంటున్నారు'

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** పట్టణంలో ఆర్యవైశ్యులు ప్రశాంతంగా వ్యాపారం చేసుకుంటున్నారని సోమవారం వైసిపి కార్యాలయంలో ఎర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో వైసిపికి చెందిన ఆర్యవైశ్య నాయకులు తెలిపారు. మంత్రి, వారికి సంబందించిన నాయకులు వ్యాపారస్తులను బెదిరింపులు చేస్తున్నారనేమాట అబద్ధమని, ఈ విషయంపై మాజీమంత్రి ప్రత్తిపాటి మాట్లాడటాన్ని వారు ఖండించారు. ఎవరు డబ్బులు వసూలుచేశారో, ఆర్యవైశ్యులను ఎవరు ఇబ్బందులకుగురిచేశారో నియోజకవర్గ ప్రజలకు తెలుసునని వారు తెలిపారు. ఆర్యవైశ్యులకు నిజంగా ఇబ్బంది వస్తే దానికి ఆర్యవైశ్య సంఘం ఉందని, వారి ద్వారా సమస్యలుపరిష్కరించుకుంటామని ఈ సందర్భంగా అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు అన్నారు. మనుగడ కోసం గుడ్డకాల్చి నెత్తిమీద వేయడం మంచి పద్ధతి కాదని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కూనల సుబ్రహ్మణ్యం అన్నారు. తాను ఇష్టపడే వైసిపిలోకి వెళ్లానని, తాను కోరితేనే వైసిపిలో చేర్చుకున్నారని, తననుఎవరూ బలవంతంగా వైసిపిలోకి రమ్మనమని అడగలేదని గోల్డ్, సిల్వర్ మర్చంట్స్ అధ్యక్షుడు పొట్టి రత్నబాబు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర మన్ షేక్‌రఫాని, వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, కో ఆప్షన్ సభ్యుడు పోలిశెట్టి మస్తాన్, వైసిపి నాయకులు పెన్నా సాంబశివరావు, పోలిశెట్టి సురేష్, రావికింది శ్రీనివాసరావు, కాకుమాను పవన్, గట్టారమేష్, ఊటుకూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## 34,35 వార్డుల్లో అభివృద్ధి ఛైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాలమేరకు పట్టణంలోని 34,35 వార్డులలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ50లక్షలు మంజూరు అయ్యాయి. సోమవారం మున్సిపల్ ఛైర్మన్ షేక రఫాని ఆ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, ఎఇ కోటేశ్వరరావు, డిఈ తోట వెంకట రమణ,34వ వార్డు కౌన్సిలర్ కోటానాయక్, 35వ వార్డు కౌన్సిలర్ రమీణీబాయి, 32వ వార్డు కౌని స్లర్ రాజేంద్ర, ఆదిబాబు, సోంటిశ్రీను, అల్లిమియా, వార్డు ఇంచార్జి, నాయకులు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.



## ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

**నరసరావుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు శాఖా గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ యన్నం వెంకట నర్సిరెడ్డి, జెడ్పీ హై స్కూల్ హెచ్‌ఎం కె.శ్రీనివాసరావులు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.పెద్ద పోతురాజు, సిబ్బంది పాశం నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**నకరికల్లు, నవంబర్ 14 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి వక్తలుగా గ్రామ సర్పంచ్ కుమారుడు పరస సాంబశివరావు, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.రంగాదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రైన్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొల్లా

**శావల్యాపురం,నవంబర్14,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం గ్రామంలోని రైల్వేస్టేషన్ రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న సైడు కాల్వలకు ఎమ్మెల్యే బొల్లా సోమవారం భూమి పూజ చేశారు. ఆయన మాటా ్లడుతూ గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్య తెలుసుకొని తక్షణ పరిష్కారం దిశగా సైడు కాలువల నిర్మాణ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శాఖాగ్రంథాలయంలో 55వ వారోత్సవాలు

**పెదకూరపాడు, నవంబర్ 14 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకూరపాడు సర్పంచ్ గడిపూడి రాజు హాజరై వారోత్సవాలను ప్రారంభించారు. ఎంపియుపి స్కూల్ హెచ్‌ఎం థామస్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థులే కాకుండా ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేటలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** పట్టణంలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు వద్దనున్న శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విడదల నీహారిక ఫౌండేషన్ అధ్యక్షుడు విడదల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సాహితీవేత్త సయ్యద్ జానీభాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం జీవితంలో అనేక మార్పులు తీసుకువస్తుందని, అందువలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్దులకు ఫ్యాన్సీడ్రెస్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విజేతలైన 150 మంది విద్యార్దులకు బహుమతిగా బాలల సాహిత్య పుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సాహితి విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు, దివి రామబ్రహ్మం, దార్ల బుజ్జిబాబు, విశ్రాంత ఎక్సయిజ్ సిఐ గోరంట్ల నారాయణ, ఉపాధ్యాయులు టి సుధాకర హరిప్రసాద్, , గ్రంధాలయ ఇంచార్జి నాగూర్‌వలి, సిబ్బంది వీరాజు, సరోజని, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుపై ఆకస్మిక తనిఖీ: 50 బస్తాల బియ్యం స్వాధీనం

**చిలకలూరిపేట, నవంబర్14, ప్రభాతవార్త:** పట్టణంలోని 11వ నెంబర్ రేషన్ షాపుపై సోమవారం విజిలెన్స్ సిఐ శ్రీహరి తన సిబ్బందితో కలసి దాడిచేశారు. ఈ సందర ్భంగా షాపులో ఉండాల్సిన నిల్వకంటే అదనంగా 50 బస్తాలు రేషన్ బియ్యం ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. షాపు నిర్వాహకుడిపై 6ఎతోపాటుక్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు సిఐ శ్రీహరి తెలిపారు.



## జనసేన,కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో నెహ్రూ జయంతి

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మాజీప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రు జయంతి వేడుకలను సోమవారంఘనంగా





నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్, పార్టీ నాయకులు పెంటేల బాలాజి, పఠాన్ ఖాదర్‌భాస, మునీర్ హసన్,స్టీల్ అంజి, తోట రామాంజనేయులు, అచ్చుకోల అరుణ్, అచ్చుకోల బ్రహ్మస్వాములు, రవితేజ, సాయి, వెంకటస్వామి, కోటేశ్వరమ్మ, యల్లమ్మ తదితరులు పాల్గొనినివాళులు అర్పించారు. అదేవిదంగా కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రు చిత్రపటానికి పార్టీనాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోపార్టీ ఇంచార్జి యం రాధాకృష్ణ, పార్టీ నాయకులు జాస్తి నాగాంజనేయులు, యం ప్రసన్నకుమార్, శ్రీరాంరెడ్డి, రామకోటేశ్వరరావు, అమర్‌నాద్, మురళి, నసిరుద్దిన్, సుబ్బా రావు, అంజిరెడ్డి, కృష్ణ, కళ్యాణ్, సుందరబాబు, స్వప న్నకుమార్, కరిముల్లా, రాజా, శంకరరావు, రమేష్, రవి,ఐజయ్య, బాజి, ఆదినారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎస్సీ,ఎస్టీ మోనిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

**చిలకలూరిపేట,నవంబర్14,ప్రభాతవార్త:** ఎస్‌సి,ఎస్‌టి మోనిటరింగ్ కమిటీని త్వరగా ఎర్పాటు చేయాలని యంఆర్‌పియస్ నాయకులు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు వినతిపత్రంఅందించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా యంఆర్‌పియస్ అధ్యక్షుడు అడపా మోహన్ మాదిగ, ఎపి యంఆర్‌పియస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కోట సుబ్బుమాదిగ, యంఆర్‌పియస్ సీనియర్ నాయకులు మల్లె చిన్నప్ప, ఎపి యంఆర్‌పియస్ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి జమ్మలముడి విజయ్, వివిధ దళిత సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలిసి పల్నాడు జిల్లాలో ఎస్స్,ఎస్టీలపై జరుగుచున్న దాడులను అరికట్టాలని, అనేక సమస్యలు పరిష్కరించాలి అంటే మోనిటరింగ్ కమిటి ఎర్పాటు అవసరం ఉన్నదని కలెక్టర్‌కు వివరించి ఆమేరకు వినతిపత్రం అందించారు.



ఐసిసి టీమ్ ఆఫ్‌ది టి20 టోర్నీ

# టీమిండియానుంచి ముగ్గురు



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో సత్తాచాటిన ఆటగాళ్లతో ఐసిసి టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్‌ను వెల్లడించింది. టోర్నీలో టాప్‌స్కోరరుగా నిలిచిన టీమిండియా స్టార్‌ప్లేయర్ విరాట్ కోహ్లీతో పాటు మూడోస్థానంలో నిలిచిన సూర్య కుమార్ యాదవ్‌కు ఈజట్టులో స్థానం లభించింది. కప్ గలిచిన ఇంగ్లండ్ నుంచి అత్యధికంగా నలుగురు ఆటగాళ్లను ఎంపికచేసిన ఐసిసి పాకిస్థాన్‌నుంచి ఇద్దరు ఆటగాళ్లను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నెదర్లాండ్స్‌కు ఈజట్టులో ప్రాతి నిధ్యం లభించింది. ఓపెనర్లుగా ఇంగ్లండ్ పెనర్ జోడీ అలెక్స్ హేల్స్, జోస్‌బట్లర్‌లను ఐసిసి ఎంపిక చేసింది. సెమీస్‌లో భారత్‌పై 47 బంతుల్లో 86 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన హేల్స్ టి20 కప్‌లో ఇంగ్లండ్‌తరపున ఎక్కువ స్కోరుచేసిన రెండో ఆటగాడిగానిలిచాడు. హేల్స్ 212 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ న్యూజిలాండ్‌పై తప్పక గెలిచే మ్యాచ్‌లో 47 బంతుల్లో 73 పరుగులుచేసాడు. సెమీస్‌లో టీమిండియాపై 49 బంతుల్లో 80 పరుగులు చేసాడు. మొత్తం 225 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ తరపున టాప్‌స్కోరరుగా నిలిచాడు.

ఇక విరాట్‌కోహ్లీ మూడు, నాలుగోస్థానాలకోసం భారత క్రికెటర్లు విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లను ఐసిసి ఎంపికచేసింది. 98.66 సగటుతో 296 పరుగులుచేసిన కోహ్లీ ఈ టి20 ప్రపంచకప్‌లో టాప్ స్కోరరుగా నిలిచాడు. పాకిస్థాన్‌తో జరిగిన తొలిలీగ్‌మ్యాచ్‌లో 53 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన విరాట్ ఒంటిచేత్తో ఆమ్యాచ్‌లో భారత్‌ను గెలిపించాడు. నాలుగోప్లేస్‌లో సూర్య కుమార్ యాదవ్ తన దూకుడు తీరుతో అందరినీ ఆకర్షించాడు. 189.68స్ట్రైక్‌రేట్‌తో 239 పరుగులు చేసిన సూర్య ఈ టోర్నీలో అత్యధిక స్కోరుచేసిన జాబితాలో మూడోప్లేస్‌లో నిలిచాడు.

భారత్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను టోర్నీలో 12వ ఆటగాడిగా ఐసిసి ఎంపికచేసింది. ఆరు మ్యాచ్‌ల్లో 8 వికెట్లుతీసిన పాండ్య, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసినా టీమిం డియా తరపున మూడో ఎక్కువ స్కోరరుగా నిలిచాడు. సెమీస్‌లో 33 బంతుల్లో 63 పరుగులుచేసిన హార్దిక్ భారత్‌కు పోరాడే స్కోరు ఇచ్చాడు. పాక్‌తో జరిగిన తొలిమ్యాచ్‌లో చివరి ఓవర్‌వరకూ క్రీజులో నిలిచి కోహ్లీకి మంచి సహకారం అందించాడు. అలాగే పాకిస్థాన్ బౌలర్ షాహిద్ అఫ్రిదీని కూడా ఐసిసి ఎంపికచేసింది. కొత్తబంతితో వికెట్లు తీయడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు.

ఏడు మ్యాచ్‌ల్లో 11 వికెట్లుతీసాడు. టోర్నీలో ఫాస్ట్ బైలర్‌గా నిలిచిన మార్క్‌వుడ్ గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ల లాంటి బంతులు సంధించిన వుడ్ సూపర్ 12 దశలో నాలుగు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసాడు. అన్రిచ్‌నోకియా ఐదు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీస్తే ఇంగ్లండ్ బౌలర్ శాంకర్రన్ తొలిమ్యాచ్‌లోనే ఐదు వికెట్లు తీసాడు. ఫైనల్‌లో 12పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లుతీసి టోర్నీలో మొత్తం 13 వికెట్లు తీసాడు. పాక్ బౌలర్ స్పిన్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో 11 వికెట్లు తీసినట్లు నమోదయింది. ఇక జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్ రజా ఈ టోర్నీలో బ్యాట్‌తోపాటు బంతితోను మెరిసాడు. 219 పరుగులుచేసి పది వికెట్లు కూడా తీసాడు. టి20 కప్‌టోర్నీలో సెంచరీనమోదుచేసిన ఇద్దరిలో గ్లేన్ ఫిలిప్స్ ఒకడు. కివీస్ సెమీస్‌కు చేరడంలో కీలకంగా పనిచేసాడు. 15 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన కివీస్‌కు ఫిలిప్స్ సెంచరీతో ఆదుకున్నాడు.



## ధోనీ ట్రాక్‌లోనే బట్లర్

### వికెట్ కీపర్లే ట్రోఫీ విన్నర్లు

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్ టీమ్ టి20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తోజరిగిన ఫైనల్‌లో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో సామ్‌కర్రన్, ఆదిల్‌రషీద్‌లురాణించగా బ్యాటింగ్‌లో బెన్‌స్టోక్స్ చివరివరకూ క్రీజులో నిలిచి ఇంగ్లీష్ జట్టుకు విజయం అందించాడు. టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇంగ్లండ్ విజయంసాధించగానే భారత్‌లో అనూహ్యంగా ఎంఎస్‌ధోనీపేరు ట్విట్టర్‌లోట్రెండ్ అవుతోంది. టీమిండియా దిగ్గజ క్రికెటర్‌కు ప్రస్తుత ఇంగ్లండ్‌జట్టు కెప్టెన్‌కు మధ్య సామీప్యతలు ఉండటమే దీనికి కారణం. ధోనీ, బట్లర్ ఇద్దరూ వికెట్‌కీపర్ బ్యాటర్లు, ఒకరు టీమిండియా కెప్టెన్‌గా కొనసాగితే మరొకరు ఇపుడు ఇంగ్లండ్‌జట్టు కెప్టెన్‌గా ఉన్నారు. ధోనీ నాయకత్వంలో భారత్ టి20 ప్రపంచకప్‌తోపాటు వన్డే వరల్డ్‌కప్‌నుగెలిచింది. 2007 టి20 ప్రపంచకప్ కెప్టెన్‌గా ధోనీకి తొలిమెగా టోర్నీ కాగా ఇపుడు బట్లర్‌కుకూడా కెప్టెన్‌గా ఇదే తొలి టి20 ప్రపంచకప్. ఈ ఏడాది జూన్ లోనే బట్లర్‌కు ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. టి20 ప్రపంచకప్ వన్డే వరల్డ్‌కప్ గెలిచిన వికెట్ కీపర్లు ధోనీ బట్లర్లుమాత్రమే. ఇంగ్లండ్ వరల్డ్‌కప్ గెలిచాక ఆదేశ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ మాట్లాడుతూ 32 ఏళ్లవయసులో కెప్టెన్‌గా బట్లర్ తొలి వరల్డ్‌కప్ గెలిచాడు. ఆతడికి సొంత లెగసీని ఏర్పాటుచేసుకునే వీలుంది. ధోనీ చాలా ఏళ్లపాటు భారతకెప్టెన్‌గా ఉన్నాడు. బట్లర్‌కూడా చాలా కాలం ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఉండగలడని అన్నాడు. బట్లర్ ఇపుడు ఒక ఫార్మాట్‌మీదే ఉన్నాడు. బట్లర్ కళ్లలో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. జట్టులో లెఫ్టార్మ్‌మ సీమర్, పేస్, స్వింగ్; స్పిన్, ముగ్గురు స్పిన్నర్లు ఉన్నపుడు కెప్టెన్ అన్నింటినీ కవర్‌చేసినట్టే. ప్రపంచకప్‌లు ఆడేకొద్దీ బట్లర్ మెరుగవుతాడని వాన్ అన్నాడు.

## కామెంట్రీనుంచి మళ్లీ టి20 ప్రపంచకప్‌లోకి

### ఇంగ్లండ్ బ్యాటర్, బౌలర్ శామ్‌కర్రన్



**లండన్:** టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో పాక్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్‌జట్టులో సామ్‌కర్రన్ తీరేవేరు. నాలుగు ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసిన సామ్ కర్రన్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టోర్నీలో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆతడు ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా కూడా నిలిచాడు. గాయంతో గత ఏడాది టి20 కప్‌లో ఆడే ఛాన్స్ మిస్ అయిన శామ్ కామెంటేటర్‌గా అవతరించాడు. గాయంనుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన ఆతడు ఈ ఏడాది అద్భుతప్రనదర్శనతో ఇంగ్లండ్‌కప్ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. ఏడాది వ్యవధిలోనే తనేమిటో నిరూపించు కున్నాడు. గాయం ఎంతో అసహనానికి గురిచేసిందని, ప్రపంచకప్ ఆసాంతం స్కైస్పోర్ట్స్ క్రికెట్‌తో పనిచేయడాన్ని ఎంజాయ్‌చేసానని, అదో గొప్ప అనుభవం అని కర్రన్ అన్నాడు. ఈ ఏడాది టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచిన తర్వాత తన సంతోషాన్ని ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా వ్యక్తంచేసాడు. ఇది కలకాదు అంటూ వ్యాఖ్యలు జోడించాడు. ఈ ఏడాది వరల్డ్‌కప్‌లో సగటు 11.38తో 13 వికెట్లు తీసిన కర్రన్ టోర్నీ మొత్తంలో 6.52 ఎకానమితోనే పరుగులు ఇచ్చాడు. శామ్‌కర్రన్‌పై ప్రత్యర్థి జట్లకు చెందిన ఆటగాళ్లసైతంప్రశంసలు కురిపిస్తున్నారు. ఫైనల్‌లోకర్రన్ బౌలింగ్‌లో ఔట్ అయిన షాన్‌మసూద్ ఇంగ్లీష్ బౌలర్లను ప్రశంసించాడు. చివరిక్షణం వరకూ బ్యాటర్‌ను గమనిస్తాడని, బ్యాటర్ తేలిగ్గా అంచనావేసేలా బంతిని విసరడన్నాడు.



## టి20 టోర్నీ ఓడినా అగ్రస్థానంలో భారత్

**దుబాయ్:** ఐసిసి టి20 ప్రపంచకప్‌లో భారత్ గెలవకపోయినా సెమీఫైనల్‌కే పరిమితం అయినా ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో మాత్రం అగ్రస్థానం నిలబెట్టుకుంది. ఆదివారం పాక్‌తోజరిగిన ఫైనల్‌లో ఇంగ్లండ్ ఐదు వికెట్లతేడాతో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది. మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఐసిసి తాజా ర్యాంకింగ్స్‌ను విడుదలచేసింది. టి20 టీమ్ ర్యాంకింగ్స్‌లో 268 రేటింగ్ పాయింట్స్‌తో ఇండియా అగ్రస్థానంలో కొనసాగు తుంటే ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ 265 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానం దక్కించుకుంది. రన్నరప్ స్థానంలో పాకిస్థాన్ 258 పాయింట్లతోమూడోస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా, సెమీఫైనలిస్టు న్యూజిలాండ్‌లు నాలుగు ఐదుస్థానాల్లో ఉన్నాయి. అగ్రస్థానంలో ఉన్న టీమిండియా 61 మ్యాచ్‌లు ఆడగా రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ 48 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది.

### టివి టాక్‌షో ప్రమోషన్ కోసమే

## సానియా విడాకుల నాటకం!



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా, పాకిస్థాన్ వెటరన్ క్రికెటర్ షోయబ్‌మాలిక్ విడాకులు తీసుకోబోతు న్నట్లు జరిగినప్రచారం అంతా వట్టిదేనని తేలింది. ఒక టివి టాక్‌షో ప్రమోషన్స్ కోసం ఈ విడాకుల నాటకం ఆడినట్లు తేలింది. ఇక షోయబ్‌మాలిక్ పాకిస్థాన్ మోడల్ ఆయేషా ఒమర్‌తో ఎఫైర్‌పెట్టుకున్నాడని, ఇదితెలిసి సానియా విడాకులకు సిద్ధమైం దని సోషల్ మీడియా కోడైకూసింది. వీటిని ఖండించని ఈ జంట వాటికి బలం చేకూర్చేలా ట్వీట్లుచేసారు. ఇవన్నీ వట్టిదేనని తేలింది. తాజాగా ఉర్దూ ఫ్లిక్స్ ఒటిటి ప్లాట్‌పామ్ సానియా మీర్జా, సక్షయబ్‌మాలిక్‌కలిసి నిర్వహించ బోతున్న టివిటాక్‌షోకు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంది. ఈ ప్రోగ్రామ్‌కు ది మీర్జా మాలిక్‌షో అని పేరుపెట్టినట్లు వెల్లడించింది. ఈ పోస్టర్‌చూసిన ఫాన్స్‌కు సానియా మాలిక్‌ల నాటకం అర్థం అయింది. టాక్‌షోకు పాపులారిటీ క్రేజ్ తెచ్చేందుకు మీరామజ మాలిక్‌లు విడాకులు తీసుకుంటున్నట్లు పుకార్లు పుట్టించారన్న విషయం అర్థం అయింది. ఇదంతా మార్కెటింగ్ ఎత్తుగడ అని తేలింది. తీవ్ర ఆగ్రహంతో నెటిజన్లు సానియాజోడీపై మండిపడుతున్నారు. టివిషోకోసం ఇంత దిగజారాలా అని విమర్శలుచేసారు. వీళ్ల స్వార్థానికి అయేషా ఒమర్ తీవ్రవిమర్శలు ఎదుర్కొందని ఆమె క్యారెక్టర్‌ను బ్యాడ్‌చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు.

వాణిజ్యం

## వెక్టార్ గ్రీన్‌ను కొనుగోలుచేసిన సెంబ్‌కార్బ్

**సింగపూర్, నవంబరు 14:** భారత్‌లో మరింతగా పునరుత్పత్తి విద్యుత్ సామర్థ్యం పెంచుకునే లక్ష్యంగా సింగపూర్ కేంద్రంగా ఉన్న సెంబ్‌కార్ప్ హరిత విద్యుత్ సంస్థ వెక్టార్‌గ్రీన్‌ను కొనుగోలు చేసింది. ఈ కొనుగోలుతో గ్రూప్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 583 మెగావాట్లు పెరుగుతుందని కంపెనీ ప్రకటించింది. 2025 నాటికి 10 గిగావాట్ల స్థూల ఉత్పత్తి సామర్థ్యం చేరుకోగలమని సెంబ్‌కార్ప్ ప్రకటించింది. 474 మిలియన్ సింగపూర్ డాలర్లకు ఈక్విటీ వాటాలను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. వెక్టార్‌గ్రీన్ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉంది. పునరు త్పత్తి విద్యుత్ ఉత్పత్తిపరంగా 13 భారతీయ రాష్ట్రాల్లో ఆస్తులున్నాయి. 495 మెగావాట్ల సోలార్ సామర్థ్యం, 24 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యంతో ఉంది. మరో 64 మెగావాట్ల సోలార్‌ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వెక్టార్‌గ్రీన్‌తో కలుపుకుంటే సెంబ్‌కార్ప్ స్థూల పునరు త్పత్తి విద్యుత్ పోర్టుఫోలియో మూడు గిగావాట్లకు పెరుగుతుందని, ఇందులో సోలార్ ఒక గిగావాట్ కాగా రెండు గిగావాట్ల పవన్ విద్యుత్ సామర్థ్యం ఉంటుందని సెంబ్‌కార్ప్ గ్రూప్ అధ్యక్షుడు సిఇఒ వాంగ్‌కిమ్ యిన్ ప్రకటించారు. ఈ కొనుగోలు వల్ల భారత్‌లో తమ సోలార్, పవన విద్యుత్ సామర్థ్యం 8.5 గిగావాట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. గ్రూప్ దక్షిణాసియా సిఇఒ విపుల్ తులి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు.



## రతన్ టాటా నయా ప్లాన్

**ముంబై, నవంబరు 14:** దేశీయ విమానయాన రంగంలో పెద్ద పందెం వేసేందుకు టాటా సన్స్ సిద్ధ మైంది. కేంద్ర ప్రభుత్వం నుంచి తన మహా రాజాను తిరిగి వెనక్కి తీసు కొన్న టాటాలు, తమ మిగిలిన విమానయాన కంపెనీలను కూడా ఎయిర్ ఇండియా కిందకు తీసుకొస్తున్నారు. ప్లాన్‌లో భాగంగా విస్తారా, ఎయిర్‌ఏసియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లను ఎయిర్ ఇండియాలో విలీనం చేయబోతోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ విస్తారాలో టాటాగ్రూప్ భాగస్వామి, దీనిపై సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో టాటా మాట్లాడినట్లు విశ్వసనీయ సమాచారం. టాటాలు తీసుకున్న నిర్ణయం అమల్లోకి వస్తే, ఫ్లీట్, మార్కెట్ వాటాపరంగా ఎయిర్ ఇండియా దేశంలో రెండవ అతి పెద్ద విమానయాన సంస్థగా అవతరిస్తుంది. దీనిపై వారం రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే ఒకే సంస్థగా పని చేయడం ప్రారంభించడానికి యేడాది కంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియా 20 నుంచి 25శాతం వాటాను కలిగి ఉంటుంది. విలీనంలో భాగంగా విస్తారాకు చెందిన కొంత మంది బోర్డు సభ్యులను ఎయిర్ ఇండియా బోర్డులో చేర్చవచ్చు. ప్రస్తుతం సింగ పూర్ ఎయిర్‌లైన్స్ విస్తారా మాతృ సంస్థ టాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో 49శాతం వాటాను కలిగి ఉంది. విస్తారాలో టాటాసన్స్‌కు 51 శాతం వాటా ఉంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాల మెర్జర్ ప్రక్రియను టాటా గ్రూప్ ఇటీవలే పూర్తిచేసింది. ఎయిర్ ఏసియా ఇండియాలో, మలేషియా ఎయిర్‌లైన్స్‌కు ఉన్న మిగిలిన 16శాతం వాటాను కూడా టాటాలు కొనుగోలు చేశారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు, కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 170.89 పాయింట్లు క్షీణించి 61,624.15 పాయింట్ల వద్ద స్థిరపడగా, నిఫ్టీ 20.55 పాయింట్లు నష్టపోయి 18,329.15 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, మారుతి సుజుకీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాక్టర్ రెడ్డీస్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భారత్ ఫోర్జ్ షేర్లు సోమవారం 3.83శాతం క్షీణించి రూ.853 వద్ద స్థిరపడింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.21 వద్ద స్థిరపడింది.

## క్షీణిస్తున్న ప్రపంచ ఆర్థిక వృద్ధి : ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, నవంబరు 14:** అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థల్లో పరిస్థితులు చాలా వేగంగా మారుతున్నాయని, అవి చాలా ఆందోళనకరంగా మారాయని ఐఎంఎఫ్ పేర్కొంది. నిరంతరం ద్రవ్యోల్బణం పెరగడం, కరోనా లాక్‌డౌన్ వల్ల చైనాలో బలహీనమైన వృద్ధి, కొనసాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్ల సరఫరాల అంతరాయం, పెరుగుతున్న ఆహార ధరలు ఆందోళనకరంగా మారిన పరిస్థితులకు కారణమని ఐఎంఎఫ్ నిందించింది. 2023కి ప్రపంచ వృద్ధి గత నెలలో ఇచ్చిన 2.9శాతం నుంచి 2.7శాతానికి తగ్గించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్ల అపారమైనవని, ఇవి రానున్న కాలంలో సవాళ్లను మరింతగా పెంచుతా యని ఐఎంఎఫ్ పేర్కొంది. ఐరోపాలో తీవ్రమవుతు న్న ఇంధన సంక్షోభం వృద్ధికి తీవ్ర హాని కలిగిస్తూ ద్రవ్యోల్బణాన్ని పెంచుతోందని అభిప్రాయపడింది. ఐరోపాపై ద్రవ్యోల్బణం భారం సుదీర్ఘకాలం కొనసాగుతుందని అంచనా వేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల ప్రకారం అది ఊహించినదాని కంటే ఎక్కు వ కాలం కొనసాగవచ్చని తెలుస్తోంది. ఇది వడ్డీరేట్లపెంపుకు కూడా కారణంగా మారి రుణ సంక్షోభం ప్రమాదాన్ని పెంచుతుంద ని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14